తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ | మంచిర్యాల
ప్రొ. జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
9 సెప్టెంబర్ 2026
పేజీలు - 12

# కమిటీ మారింది.. ఫోర్జరీ సంగతేంటి?

- మేడిపల్లిలో రూ.37 లక్షల పనులకు బ్రేక్.. - కొత్త విడిసి కమిటీ ఎన్నిక..
- 'జనంసాక్షి 'ఘరానా మోసం' కథనంతో గ్రామంలో దుమారం..
- ఫోర్జరీ సంతకాలపై ఫిర్యాదులు.. అయినా అధికారుల మౌనం..
- భార్య సర్పంచ్.. భర్త పెత్తనంపై స్థానికుల ప్రశ్నలు..
- ఐటీడీఏ పీఓకు ఫిర్యాదు చేసినా పట్టించుకోరా?
- కమిటీ మార్పుతో ఆరోపణలకు పరిష్కారం దొరికినట్టేనా?






**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం మేడిపల్లి గ్రామపంచాయతీలో రూ.37 లక్షల విలువైన ఐటీడీఏ అభివృద్ధి పనుల వ్యవహారం మరో మలుపు తిరిగింది.. నిధులు మంజూరై పనులు కొనసాగుతున్న సమయంలో.. పనుల తీరుపై, పత్రాలపై ఉన్న సంతకాలపై, విడిసి వ్యవహారంపై అనేక ఆరోపణలు వెల్లువెత్తాయి.. ఈ మొత్తం వ్యవహారంపై ఈ నెల 7న 'మేడిపల్లిలో ఘరానా మోసం' పేరుతో 'జనంసాక్షి'లో ప్రత్యేక కథనం ప్రచురితం కావడంతో గ్రామంలో ఒక్కసారిగా దుమారం రేగింది.. కథనంపై గ్రామంలో విస్తృత చర్చ జరగడంతో పాటు.. అధికారులు, ప్రజాప్రతినిధుల తీరుపై స్థానికులు ప్రశ్నలు సంధించారు..

ఈ నేపథ్యంలో రూ.37 లక్షల పనులను ప్రస్తుతం నిలిపివేశారు.. మరోవైపు మంగళవారం గ్రామసభ నిర్వహించి కొత్త విడిసి కమిటీని ఎన్నుకున్నారు. అయితే.. కమిటీ మారింది సరే.. గతంలో జరిగినట్లు ఆరోపిస్తున్న ఫోర్జరీ సంతకాల సంగతేంటి? పనుల వ్యవహారంపై వచ్చిన ఫిర్యాదుల మాటేంటి? భార్య సర్పంచ్‌గా ఉంటే పంచాయతీ వ్యవహారాల్లో భర్త పెత్తనం ఎందుకు? అధికారులకు, ఐటీడీఏ పీఓకు ఫిర్యాదు చేసినా ఎందుకు పట్టించుకోవడం లేదు? అన్న ప్రశ్నలు ఇప్పుడు మేడిపల్లి గ్రామంలో హాట్‌టాపిక్‌గా మారాయి..

### 'ఘరానా మోసం' కథనంతో కదిలిన గ్రామం..

మేడిపల్లి పంచాయతీలో రూ.37 లక్షల విలువైన గిరిజన పాఠశాల పనుల వ్యవహారంపై అనేక అనుమానాలు వ్యక్తమవుతున్న నేపథ్యంలో 'జనంసాక్షి' ఈ నెల 7న 'మేడిపల్లిలో ఘరానా మోసం' పేరుతో ప్రత్యేక కథనాన్ని ప్రచురించింది. ఫోర్జరీ సంతకాలు, విడిసి పేరుతో జరిగిన వ్యవహారం, నిబంధనల ఉల్లంఘన, పనుల నిర్వహణపై వచ్చిన ఆరోపణలను కథనం వెలుగులోకి తీసుకొచ్చింది. ఈ కథనం గ్రామంలో చర్చకు దారితీసింది. ఇప్పటివరకు అంతర్గతంగా సాగిన ఆరోపణలు బహిరంగ చర్చకు రావడంతో.. అసలు నిజానిజాలు ఏమిటనే అంశంపై స్థానికులు ఆరా తీయడం మొదలుపెట్టారు.

### పనులు ఆపేశారు.. మరి బాధ్యుల సంగతేంటి?

కథనం వెలువడిన తర్వాత రూ.37 లక్షల విలువైన పనులు నిలిచిపోయాయి. అక్రమాల ఆరోపణలు వచ్చిన నేపథ్యంలో పనులు నిలిపివేయడం ఒక పరిణామమే అయినా.. అసలు ఆరోపణలపై విచారణ ఎప్పుడు? అన్నది ఇప్పుడు కీలక ప్రశ్న. పనులు ఆపేస్తే సరిపోతుందా? ఇప్పటివరకు జరిగిన పనుల పరిస్థితి ఏమిటి? ఎంత మేరకు పనులు పూర్తయ్యాయి? ఎంత మొత్తానికి బిల్లులు తయారయ్యాయి? ఏ మేరకు నిధులు ఖర్చయ్యాయి? అనే వివరాలు కూడా వెలుగులోకి రావాల్సి ఉంది.

### కొత్త విడిసి కమిటీ.. పాత ఆరోపణలకు పరిష్కారమా?

పనులు నిలిచిన నేపథ్యంలో మంగళవారం గ్రామసభ నిర్వహించి కొత్త వీడీసీ కమిటీని ఎన్నుకున్నారు. గ్రామసభలో కమిటీని మార్చడం ద్వారా ఇకపై సమస్యలు ఉండవచ్చేమో కానీ.. గతంలో జరిగినట్లు ఆరోపిస్తున్న అక్రమాలపై మాత్రం సమాధానం రావాల్సిందేనని స్థానికులు అంటున్నారు. కొత్త కమిటీ వచ్చింది.. మరి పాత కమిటీకి సంబంధించిన పత్రాల సంగతేంటి? వివాదాస్పద తీర్మానాల సంగతేంటి? అందులోని సంతకాలు నిజమా.. ఫోర్జరీనా? ఈ ప్రశ్నలకు సమాధానం చెప్పకుండా కేవలం కమిటీని మార్చడంతో వ్యవహారం ముగిసిపోదనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.

### ఫోర్జరీ సంతకాల సంగతేంటి?

ఈ మొత్తం వివాదంలో అత్యంత తీవ్రమైన ఆరోపణ ఫోర్జరీ సంతకాలదే. పంచాయతీకి సంబంధించిన పత్రాల్లో సంతకాలు ఎలా వచ్చాయి? అవి సంబంధిత వ్యక్తుల సంతకాలేనా? కాదా? అన్నది తేల్చాల్సిన బాధ్యత అధికారులపై ఉంది. సంతకాలపై అనుమానాలు ఉన్నప్పుడు సంబంధిత రికార్డులను పరిశీలించి, అవసరమైతే నిపుణులతో సంతకాల పరీక్ష చేయిస్తే అసలు విషయం తేలిపోతుంది. మిగతా 19లో..

# విద్యార్థుల భవిష్యత్తుకు హీరో సంజోష్ భరోసా

- పరీక్ష ఫీజు చెల్లించలేని విద్యార్థులకు 'సంజోష్ ఫౌండేషన్' తోడ్పాటు
- డిగ్రీ విద్యార్థులకు ఉచితంగా 'ఏఐ' కోర్సుల్లో శిక్షణ
- యూపీఎస్సీకి సిద్ధమయ్యే విద్యార్థినికి ఆర్థిక సహకార హామీ
- 53 మందికి కంటి అద్దాల పంపిణీ
- మహిళలకు మగ్గం స్టాండ్ల అందజేత





**ఏటూరునాగారం, సెప్టెంబర్ 08(జనంసాక్షి) :** ఆర్థిక ఇబ్బందుల వల్ల ఏ ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదని, ఉన్నత లక్ష్యాలను సాధించడమే యువత ధ్యేయం కావాలని సినీ నటుడు, సంజోష్ ఫౌండేషన్ అధినేత (హీరో) సంజోష్ పిలుపునిచ్చారు. సోమవారం ఏటూరునాగారంలోని పలు విద్యాసంస్థలు, సేవా కేంద్రాలను సందర్శించిన ఆయన విద్యార్థులు, మహిళలతో ముఖాముఖి నిర్వహించి కీలక ప్రకటనలు చేశారు. ఏటూరునాగారం ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో పరీక్ష ఫీజులు చెల్లించలేక ఇబ్బంది పడుతున్న పేద విద్యార్థుల వివరాలను గుర్తించాలని ప్రిన్సిపాల్ రేణుక ను కోరారు. అర్హులైన విద్యార్థులందరి పరీక్ష ఫీజును సంజోష్ ఫౌండేషన్ ద్వారా తానే భరిస్తానని హామీ ఇచ్చారు. సాంకేతిక రంగానికి సరికొత్త దిశగా మారుతున్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్(ఏఐ)లో విద్యార్థులందరికీ ఉచితంగా కోచింగ్ ఇప్పిస్తామని వెల్లడించారు.

### ముందు ఉద్యోగం సాధించాకే పెళ్లి

డిగ్రీ విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడిన ఆయన, అమ్మాయిలు చిన్న వయసులోనే పెళ్లిళ్లకు సిద్ధపడకుండా ముందుగా చదువు పూర్తి చేసి ఉద్యోగం సంపాదించాలని సూచించారు. స్వశక్తితో తమ కాళ్లపై తాము నిలబడి మొదటి సంపాదన ప్రారంభించిన తర్వాతే వివాహం చేసుకోవాలని, ఈ విషయంలో తల్లిదండ్రులకు ధైర్యంగా తమ నిర్ణయాలు చెప్పాలని కోరారు.

### ఐఏఎస్ కల నెరవేరుస్తా...

అనంతరం ఆశ్రమ డిగ్రీ కళాశాలను సందర్శించగా ప్రిన్సిపాల్ ప్రమీల, విద్యార్థులు సంజోష్‌కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఐఏఎస్ కావాలనేది తన లక్ష్యమని, యూపీఎస్సీ చదువుకు సహాయం కావాలని ఓ విద్యార్థిని కోరగా, ఆమె పట్టుదలను మెచ్చుకున్న ఆయన చదువుకయ్యే ఖర్చులను తానే భరిస్తానని మాటిచ్చారు. అలాగే యువత, మహిళల మిగతా 19లో..

# మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరో వైద్యుడిని వెంటనే యమించాలి

- రోజుకు 150 మందికి పైగా రోగులు ఒక్క డాక్టర్‌తో వైద్యం ఎలా సాధ్యం
- గంటల తరబడి నిరీక్షణతో రోగుల అవస్థలు వైద్య సేవలపై తీవ్ర ప్రభావం
- కుల ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ పీక కిరణ్



**మహా ముత్తారం సెప్టెంబర్ 8 (జనం సాక్షి) :** రోగుల కోసం మరో వైద్యుడిని నియమించాలని కుల ప్రజాసంఘాల జేఏసీ జిల్లా చైర్మన్ పీక కిరణ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహాముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ)కు ప్రతిరోజూ మండలంలోని అనేక గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో రోగులు వైద్యం కోసం వస్తున్నారని అన్నారు.రోజుకు సుమారు 150 మంది వరకు రోగులు చికిత్స కోసం వస్తున్నప్పటికీ, వారికి వైద్య సేవలు అందించేందుకు ప్రస్తుతం ఒక్క వైద్యురాలు మాత్రమే ఉండటంతో రోగులు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని తెలిపారు. ఒక్క వైద్యురాలుపై అధిక సంఖ్యలో రోగులను పరీక్షించాల్సిన భారం పడటంతో ఆసుపత్రికి వచ్చిన రోగులు గంటల తరబడి క్యూలో నిలబడాల్సిన పరిస్థితి నెలకొంటోంది,ఉదయం ఆసుపత్రికి వచ్చిన వారు తమ వంతు కోసం చాలాసేపు వేచి చూడాల్సి మిగతా 19లో..

# పంట సర్వే వాలంటీర్ల సమస్యలు పరిష్కరించాలి

### గుర్తింపు కార్డులు, యూనిఫాం, పారితోషికం కల్పించాలని వినతి



**జైనూర్, సెప్టెంబర్8(జనం సాక్షి)** జైనూర్ మండలంలోని డీసీఎస్ పరిధిలో పంట సర్వే వాలంటీర్లుగా విధులు నిర్వహిస్తున్న తమ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వాలంటీర్లు వ్యవసాయ శాఖ అధికారులకు వినతిపత్రం సమర్పించారు. ప్రభుత్వం సూచించిన విధంగా గ్రామాల్లో పంటల వివరాల సేకరణ, రైతులకు సంబంధించిన సమాచారాన్ని నమోదు చేయడం వంటి బాధ్యతలను తాము నిర్వహిస్తున్నామని వాలంటీర్లు తెలిపారు. అయితే విధులు నిర్వహిస్తున్న తమకు ఇప్పటివరకు గుర్తింపు కార్డులు, యూనిఫాం/డ్రెస్, సరైన పారితోషికం వంటి సౌకర్యాలు కల్పించలేదని పేర్కొన్నారు. పంట సర్వే సమయంలో గ్రామాల్లో రైతులు, ప్రజలు వాలంటీర్లను గుర్తించేందుకు గుర్తింపు కార్డులు ఎంతో అవసరమని తెలిపారు. గుర్తింపు కార్డులు లేకపోవడంతో పలు ఇబ్బందులు ఎదురవుతున్నాయని, అలాగే విధులకు అనుగుణంగా పారితోషికం చెల్లించాలని కోరారు. ఈ సందర్భంగా అధికారులు తమ సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని కోరుతూ ఐదు ప్రధాన డిమాండ్లతో వినతిపత్రం అందజేశారు. వాలంటీర్లకు అధికారిక గుర్తింపు కార్డులు ఇవ్వాలని, పంట సర్వేలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించాలని, పారితోషికం సక్రమంగా చెల్లించాలని, విధుల నిర్వహణకు అవసరమైన పత్రాలు, పరికరాలు అందించాలని వారు కోరారు. కార్యక్రమంలో పంట సర్వే వాలంటీర్లు పాల్గొని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. అధికారులు సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని వాలంటీర్లు విజ్ఞప్తి చేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం అధికార దుర్వినియోగం

### పోలీసులతో కలిసి గొంతు నొక్కే యత్నం:సయ్యద్ రిజ్వాన్




**కెరమెరి, సెప్టెంబర్ 8(జనంసాక్షి)** తెలంగాణ ఉప సర్పంచ్ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బొట్ల కార్తీక్ గారి పిలుపు మేరకు తమ న్యాయమైన హక్కుల కొరకు హలో ఉప సర్పంచ్ చలో అసెంబ్లీ వెళుతున్న సమయంలో మంగళవారం నాడు కెరమెరి మండల ఉపసర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు సయ్యద్ రిజ్వాన్, సుర్దాపూర్ ఉపసర్పంచ్ బామ్నే సాగర్, కొఠారి ఉప సర్పంచ్ ఆనందరావు లను పోలీసులు తెల్లవారుజామునే ముందస్తు అరెస్టు చేశారు. ఉపసర్పంచ్ ఫోరం మండలం అధ్యక్షులు సయ్యద్ రిజ్వాన్ మాట్లాడుతూ ప్రభుత్వం పోలీసులతో కలిసి అక్రమ అరెస్టులతో తమ ఉద్యమాన్ని ఆపలేరని తమ యొక్క న్యాయపరమైన డిమాండ్లను ఉపసర్పంచ్ లకు గౌరవ వేతనం 5000 ఇవ్వాలని గ్రామ వార్డు సభ్యులకు 3000 గౌరవ వేతనం ఇవ్వాలని,అదేవిధంగా తీర్మానం కాపీలో ఉపసర్పంచ్ యొక్క సంతకం కూడా ఉండాలని, అదేవిధంగా ఉప సర్పంచ్ యొక్క అవిశ్వాస తీర్మానం నాలుగు సంవత్సరాలకు పొడిగించాలని అన్నారు. ప్రభుత్వం తమ యొక్క న్యాయపరమైన డిమాండ్లను నెరవేర్చని పక్షంలో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని అన్నారు.

# ఆర్థిక అక్షరాస్యతపై అవగాహన కలిగి ఉండాలి

### ఎఫ్ఎల్ సి కో ఆర్డినేటర్ భాస్కర చారి




**చెన్నారావుపేట, సెప్టెంబర్ 8 ( జనం సాక్షి ):** ఆర్థిక అక్షరాస్యత పై అవగాహన కలిగి ఉండాలని ఎఫ్ఎల్ సి కో ఆర్డినేటర్ భాస్కర చారి అన్నారు. మండలంలోని 16 చింతల తండ గ్రామ పంచాయతీ ఆవరణలో మంగళవారం ధరణి స్వచ్ఛంద సేవా సంస్థ చైర్మన్ కల్లెపు శోభారాణి ఆధ్వర్యంలో రిజర్వ్ బ్యాంక్ అఫ్ ఇండియా సహకారంతో స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలకు, వ్యాపారులకు, యువకులకు, విద్యార్థులకు ఆర్థిక అక్షరాస్యతపై, సైబర్ నేరాల పైన అవగాహన కార్యక్రమంను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. అన్ని వర్గాల ప్రజలు సైబర్ నేరగాళ్ల వలలో పడి బారి మొత్తంలో డబ్బులు నష్టపోతున్నారన్నారు.సైబర్ నేరగాళ్లు మోసపూరితమైన యాప్‌లు ఏర్పాటు చేసి ప్రజలను ఆకర్షించి తమ బ్యాంక్ ఖాతాల నుండి డబ్బులను కాజేస్తున్నారన్నారు. ఈ మధ్య కాలంలో డిజిటల్ అరెస్టులు లాంటివి కూడా ఎక్కువయ్యాయని తమ కుటుంబ సభ్యులలో ఒకరు ఆపదలో ఉన్నారని లేదా నేరం చేసి మాకు దొరికిపోయారు కాబట్టి వెంటనే ఎక్కువ మొత్తంలో మాకు డబ్బులు పంపిస్తే వదిలేస్తామని బయభ్రాంతులకు గురిచేస్తున్నారన్నారు. అలాంటి సమయంలో బాధితులు కంగారు పడకుండా వెంటనే దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసి తమని తాము కాపాడుకోవాలన్నారు. సైబర్ మోసాల పట్ల బ్యాంక్ ఖాతాదారులందరు అప్రమత్తంగా ఉండాలని, సైబర్ శాఖ ఏర్పాటు చేసిన టోల్ ఫ్రీ నెంబర్ 1930 గోల్డెన్ అవర్‌ని గుర్తుపెట్టుకోవాలన్నారు. అలాగే ఆర్థిక అక్షరాస్యత పైన పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, సామాజిక భద్రత పథకాలైన ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవనజ్యోతి, బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన, సిబిల్ స్కోర్, సుకన్య సమృద్ధి యోజన తదితర పథకాల పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బానోతు విక్రమ్, సిసి మాణిక్యం, పంచాయతీ కార్యదర్శి స్వరాజ్యం, సైబర్ క్రైమ్ రిసోర్స్ పర్సన్ రమేష్, ఉప సర్పంచ్ రమేష్, వార్డు సభ్యులు రాంజీ, రవి, కేష్య, నరసింహ, నంద, వెంకటేష్, అంగన్వాడీ టీచర్లు శ్రీదేవి, మంజుల, సంస్థ ఫీల్డ్ ఆఫీసర్ కీర్తన, కళాకారులు రాజేందర్, కుమారస్వామి, స్థానిక స్వయం సహాయక సంఘాల మహిళలు, యువకులు, రైతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గ్రామంలో చెత్త బుట్టల పంపిణీ



**సారంగాపూర్,సెప్టెంబర్8(జనం సాక్షి)** సారంగాపూర్ మండలంలో ప్యారమూర్ గ్రామంలో మంగళవారం ఎంపీడీవో లక్ష్మీ కాంతారావు ఆధ్వర్యంలో మహిళలకు తడి చెత్త, పొడి చెత్త బుట్టలను పంపిణీ చేశారు. తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి గ్రామపంచాయతీ ట్రాక్టర్‌లోనే వేయాలని, గ్రామంలో పరిశుభ్రతను పాటిస్తూ చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని అధికారులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ అజీజ్ ఖాన్ గ్రామ సర్పంచ్ మాకునూర్ వరలక్ష్మి, ఉప సర్పంచ్ బీమయ్య, రాంరెడ్డి, గ్రామ పంచాయతీ కార్యదర్శి మహేందర్ సింగ్, వార్డు సభ్యులు చిలుక నాగభూషణ్, కారోబార్ భూషణ్ రెడ్డి, ఫీల్డ్ అసిస్టెంట్ లక్ష్మారెడ్డి, మహిళలు మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో సర్వేయర్ల అసెంబ్లీ ముట్టడి



**సారంగాపూర్,సెప్టెంబర్8(జనం సాక్షి)** సారంగాపూర్ మండలానికి చెందిన లైసెన్సుడు సర్వేయర్లను సారంగాపూర్ పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ లో నిర్బంధించారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం రాష్ట్ర లైసెన్సుడు సర్వేయర్ల జేఏసీ పిలుపునిచ్చిన చలో అసెంబ్లీ కార్యక్రమంలో పాల్గొనేందుకు నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలం నుండి బయలుదేరిన సర్వేయర్లను పోలీసులు ముందస్తుగానే అదుపులోకి తీసుకున్నారు. శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కాలరాస్తూ పోలీసులు అక్రమ అరెస్టులు చేయడం దుర్మార్గమని సర్వేయర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం పనికి తగిన గౌరవ వేతనం, ఉద్యోగ భద్రత, ప్రమాద భీమా , వెంటనే అమలు చేయాలని, లైసెన్సుడు సర్వేయర్ల సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. అరెస్టులతో ఉద్యమాన్ని ఆపలేరని, తమ పోరాటం కొనసాగుతుందని స్పష్టం చేశారు. మాకు తగిన న్యాయం జరగాలని కోరారు. న్యాయం జరిగే వరకు మా పోరాటం ఆగదని 6500 లైసెన్స్ సర్వేయర్‌ల కుటుంబాలు రోడ్డు మీద వచ్చింది. సంవత్సరం ఆరు నెలల నుండి ఒక రూపాయి జీతం లేకుండా అప్పుల పాలు అవుతున్నారు. తమకు తగిన గౌరవ వేతనం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండలానికి చెందిన లైసెన్సుడు సర్వేయర్లు పాల్గొన్నారు. నిర్మల్ జిల్లా లైసెన్స్ సర్వేయర్ అసోసియేషన్ అధ్యక్షుడు, క్యాషియర్, ఆర్గనైజింగ్ సెక్రటరీ,మండల సభ్యులు పాల్గొన్నారు.

# ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు




**బోథ్ సెప్టెంబర్ 08(జనంసాక్షి)** సొనాల మండల కేంద్రానికి చెందిన మంద చందన అనే ప్రైవేటు ఉపాధ్యాయురాలు బోథ్ మండలంలోని సెయింట్ థామస్ పాఠశాలలో ఉపాధ్యాయురాలిగా పనిచేస్తుంది. అదిలాబాద్ లోని ఎస్టీయూ భవన్ లో ట్రస్మా ఆధ్వర్యంలో నిర్వహించిన గురుపూజోత్సవం కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఎస్పీ అఖిల్ మహాజన్, మున్సిపల్ చైర్ పర్సన్ అనూషలు ఉత్తమ ఉపాధ్యాయ అవార్డును అందజేశారు. పాఠశాల కరస్పాండెంట్ దీపక్, ప్రిన్సిపల్ స్మిత, ఉపాధ్యాయులు, కుటుంబసభ్యులు ఆమెను అభినందించారు.

# శాసనసభాపతిని దూషించడం సిగ్గుచేటు

- తాత మధు ను ఎమ్మెల్సీ పదవి నుండి తొలగించాలి
- దళిత వ్యతిరేక పార్టీ బిఆర్ఎస్
- డిసిసి జనరల్ సెక్రెటరీ మాట్ల రమేష్



**కమలాపూర్, సెప్టెంబర్ 08(జనం సాక్షి ):**-బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు ను ఎమ్మెల్సీ పదవి నుండి తొలగించాలని డిసిసి జనరల్ సెక్రెటరీ మాట్ల రమేష్ డిమాండ్ చేశారు. మంగళవారం కాంగ్రెస్ పార్టీ అధ్వర్యంలో స్థానిక బస్టాండ్ కూడలిలో తాత మధు దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాట్ల రమేష్ మాట్లాడుతూ స్పీకర్ పదవి అనేది అత్యున్నతమైన రాజ్యాంగబద్ధమైన పదవి అని అలాంటి పదవి ఉన్న గడ్డం ప్రసాద్ కుమార్ పై బాధ్యతారహిత్యంగా దిగజారుడు వ్యాఖ్యలు చేయడం రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమేనని అన్నారు. గౌరవ ప్రదమైన హోదాలో ఉండి తాత మధు అలాంటి వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని వెంటనే తాత మధు ను ఎమ్మెల్సీ పదవిని నుండి తొలగించాలని డిమాండ్ చేశారు. శాసనసభాపతి పై నీచమైన వ్యాఖ్యలు చేసిన కూడా బిఆర్ఎస్ పార్టీ తాత మధు పై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పై అభ్యంతరం వ్యక్తం చేశారు. బిఆర్ఎస్ పార్టీ మరొకసారి దళిత వ్యతిరేక పార్టీ అని యావత్ తెలంగాణ ప్రజానికానికి అర్థం అవుతుందన్నారు. బిఆర్ఎస్ పార్టీ డిఎన్ఏ లోనే దళిత వ్యతిరేకత ఉన్న విషయాన్ని గ్రహించి కూడా అదే పార్టీలో కొనసాగుతున్న ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దాసోజు శ్రావణ్ లాంటి వారు ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. తాత మధు పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తౌటం రవీందర్, బాలసాని రమేష్, డాక్టర్ మౌటం కుమారస్వామి, విష్ణు దాసు వంశీధర్ రావు, బొల్లం రాజిరెడ్డి, పుల్ల శ్రీనివాస్, పోదేటి బిక్షపతి, మాట్ల కళ్యాణ్, పుల్ల శోభన్ బాబు, మొందెద్దుల నాగరాజు, నాంపల్లి ప్రభాకర్, మాట్ల రవీందర్, గంధసిరి అనిల్, జన్ను బిక్షపతి, గాలిబ్ నవీన్, చేరాల రోహిత్, మనీష్, తాటిపాముల రాములు, పాక చంద్రమౌళి, నల్లని సురేష్, శనిగరపు రమేష్, పుల్ల సుభాష్, పుల్ల ఐలయ్య, సురేష్, అనిల్, పాక అనిల్, పల్లె సమ్మిరెడ్డి, గంధసిరి బిక్షపతి, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ గృహ నిర్మాణం పనులు వేగవంతం చేయాలి

- నాణ్యత లోపిస్తే చర్యలు ఉంటాయి
- మండల అభివృద్ధి అధికారి నిశాంత్



**మహా ముత్తారం సెప్టెంబర్ 8 (జనం సాక్షి)** ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులు వేగవంతం చేస్తూ పూర్తిచేయాలని మండల అభివృద్ధి అధికారి నిశాంత్ తెలిపారు. మంగళవారం మండలంలోని మాదారం గ్రామపంచాయతీలో పరిధిలో జరుగుతున్నటువంటి ఇందిరమ్మ గృహ నిర్మాణ పనులను ఆయన స్వయంగా పరిశీలించారు. ఇందిరమ్మ గృహ నిర్మాణం లబ్ధిదారులను కలిసి వివరాలు అడిగి తెలుసుకున్నారు. 87 ఇండ్లకు గాను ఒక ఆరు ఇక మొదలు పెట్టకపోవడంతో త్వరగా మొదలుపెట్టి పనులు వేగవంతం చేయాలని సంబంధిత హౌసింగ్ ఏఈ చందనను ఆదేశించారు. ఏమైనా సమస్య ఉంటే పరిష్కరించి త్వరగా నిర్ణయం తీసుకోవాలని సూచించారు. ఒక పది రోజుల్లో పనులన్నీ చివర స్థాయికి చేరాలనిసూచిస్తూ, నాణ్యత పరిమాణాలతో పనులు వేగవంతం చేసి చూపాలని నాణ్యత లోపిస్తే తగిన చర్యలు ఉంటాయని తెలియజేశారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో ఉంటూ పనులు పూర్తి కావాలని గ్రామంలో లబ్ధిదారులందరూ సహాయ సహకారాలతో పూర్తి చేసుకోవాలని తెలియజేశారు. ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో ఉంటూ వేగవంతం చేయాలని చేపించాలని హౌసింగ్ ఏఈ చందన కు సూచించారు. పనుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖపరమైన చర్యలు ఉంటాయని సూచించారు.ఈ కార్యక్రమంలో మాదారం గ్రామ సర్పంచ్ బెల్లంకొండ లక్ష్మి,కిష్టయ్య, పంచాయతీ కార్యదర్శి రజనీష్, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# తాతా మధు పై వెంటనే చర్యలు తీసుకోవాలి

- వరంగల్ జిల్లా డిసిసి అధ్యక్షులు అయూబ్
- గొర్రెకుంట క్రాస్ రోడ్డులో కాంగ్రెస్ పార్టీ రాస్తారోకో



**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 08 (జనం సాక్షి):** తెలంగాణ శాసనసభ స్పీకర్ శ్రీ గడ్డం ప్రసాద్ పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ గ్రేటర్ వరంగల్ మున్సిపల్ 15, 17 డివిజన్ల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గొర్రెకుంట క్రాస్‌రోడ్డులో సోమవారం ధర్నా, రాస్తారోకో కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శ్రీ మహమ్మద్ అయూబ్ పాల్గొని నిరసన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తాతా మధు వ్యాఖ్యలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు..ఈ సందర్భంగా డీసీసీ అధ్యక్షుడు మహమ్మద్ అయూబ్ మాట్లాడుతూ, తెలంగాణ శాసనసభ స్పీకర్ పదవి అత్యున్నత రాజ్యాంగబద్ధమైన పదవి అని, అలాంటి పదవిలో ఉన్న గడ్డం ప్రసాద్ పై తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలు ప్రజాస్వామ్య విలువలను అవమానించే విధంగా ఉన్నాయని అన్నారు.రాజకీయంగా విమర్శలు చేయడంలో తప్పులేదని, అయితే రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తిపై వ్యక్తిగతంగా అనుచిత వ్యాఖ్యలు చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదన్నారు. తాతా మధు వెంటనే తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని స్పీకర్ గడ్డం ప్రసాద్ కి, తెలంగాణ ప్రజలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో 15, 17 డివిజన్ల అధ్యక్షులు కందుల అశోక్, పసునూరి శ్రవణ్, జిల్లా ఉపాధ్యక్షుడు కొమురారెడ్డి, ప్రధాన కార్యదర్శి సంపత్, 15, 17 డివిజన్ల కాంగ్రెస్ పార్టీ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, మహిళా కాంగ్రెస్ నాయకులు, పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియ పూర్తి చేయాలి



**నెరడిగొండ సెప్టెంబర్8(జనంసాక్షి):**ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (హేయరింగ్) ప్రక్రియను పారదర్శకమైన, తప్పులులేని ఓటర్ల జాబితా తయారీకి ప్రతి ఒక్కరూ సహకరించాలని మండల ఎంపీడీఓ గంగాసాగర్ రెడ్డి కోరారు.మంగళవారం రోజున మండలంలోని వడూర్ గ్రామంలో నిర్వహించిన ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ కార్యక్రమం (సర్)పై ఎంపీడీఓపరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఐఆర్ ప్రక్రియ లో భాగంగా మ్యాపింగ్ కాని, అనమలిస్ జాబితాలో ఉన్న ఓటర్లకు వంద శాతం నోటీసులు అందించి,నిర్ణిత గడువులోగా హియరింగ్ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారుఈ కార్యక్రమంలోఎన్నికల విభాగం పర్యవేక్షకులు ఎంపీడీఓ గంగాసాగర్ రెడ్డి అధికారులు డిటి విశ్వనాద్ గ్రామ సర్పంచ్ అడెపు శ్రీకాంత్ బిఎల్ఓ జిపిఓ అనూష ఆర్ఐ మమత జీపీ సెక్రెటరీ సద్దాం రెవెన్యూ సిబ్బంది పెద్దులు సఖిర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి పరామర్శ

### నివాళులర్పించిన చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ భూక్య గోపాల్ నాయక్



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 8 ( జనం సాక్షి):** మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ వీరాభిమాని రెడ్డబోయిన రాములు అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న చెన్నారావుపేట సొసైటీ చైర్మన్ భూక్య గోపాల్ నాయక్, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కంది కృష్ణ చైతన్య రెడ్డిలు మంగళవారం మృతదేహంపై పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. వారి వెంట ఉప్పరపల్లి గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు వట్టె తిరుపతి రెడ్డి, సీనియర్ నాయకులు వట్టె శ్రీనివాస్, ఎస్సీ డిపార్ట్మెంట్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెర నరేందర్, కొమ్మాలు, నవీండ్ల అనిల్, చిలపాక రాజు,సమ్మెట బిక్షపతి, కాసాని రాజు, తదితరులు పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ 41వ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలి

### రజక రిజర్వేషన్ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సంగెం రమేష్



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 8 ( జనం సాక్షి):** సెప్టెంబర్ 10 గురువారం తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు, వీరనారి చాకలి ఐలమ్మ 41వ వర్ధంతి కార్యక్రమాన్ని జిల్లాలోని అన్ని రజక సంఘాల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించాలని రజక రిజర్వేషన్ సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు సంగెం రమేష్ కోరారు.చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా జిల్లాలోని అన్ని రజక సంఘాల నాయకులు, యువజన సంఘాల నాయకులు, మహిళా ప్రతినిధులు, విద్యార్థులు, మేధావులు, వివిధ సామాజిక వర్గాల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. ఐలమ్మను కేవలం ఒక వర్గానికి చెందిన నాయకురాలిగా కాకుండా అణచివేతకు వ్యతిరేకంగా నిలిచిన ధైర్యానికి ప్రతీకగా గుర్తించి ఆమె ఆశయాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు.రజక సమాజం అభివృద్ధి, ఆత్మగౌరవం, సామాజిక న్యాయం హక్కుల సాధన కోసం ఐక్యంగా ముందుకు సాగడమే చాకలి ఐలమ్మకు అందించే నిజమైన నివాళి అని ఆయన స్పష్టం చేశారు.

## మృతుడి కుటుంబానికి క్వింటాల్ బియ్యం పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 8 ( జనం సాక్షి ):** మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకులు ఆర్థిక సహాయంగా క్వింటాల్ బియ్యాన్ని పంపిణీ చేశారు. చెన్నారావుపేట గ్రామానికి చెందిన నల్లాల ప్రతాప్ రెడ్డి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశాల మేరకు క్వింటాల్ బియ్యాన్ని మృతుడి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ నాయకులు మంగళవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కంది కృష్ణ చైతన్య రెడ్డి, ఉప సర్పంచ్ దొంతి శ్రీనివాస్, మార్కెట్ డైరెక్టర్ కోరె కుమారస్వామి, సొసైటీ డైరెక్టర్ జున్నుతుల మహేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ హంస విజయరామరాజు, జోరు వీరయ్య, పింగిలి రామ్ రెడ్డి, రుద్రమ చారి, బిక్షపతి, సాయి రెడ్డి, ఉప్పునూతుల రాజు, తడక రాజు, రఫీ, తదితరులు పాల్గొన్నారు.

## తాండ్ర గ్రామంలో తడి పొడి చెత్త బుట్టల పంపిణీ



**సారంగాపూర్,సెప్టెంబర్8(జనం సాక్షి)** సారంగాపూర్ మండలంలోని తాండ్ర గ్రామంలో మంగళవారం గ్రామ సర్పంచ్ వెన్నెల నరసయ్య తడి పొడి చెత్త బుట్టల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ లక్ష్మీ గంగన్న, జిపిఓ రాజు, పంచాయతీ కార్యదర్శి రఘు కిరణ్, వార్డ్ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు

# తాతా మధుపై కఠిన చర్యలు తీసుకోవాలి

- సీఎం రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ దండే విఠల్‌పై అనుచిత వ్యాఖ్యలు సరికాదు
- మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప తన మాటతీరు మార్చుకోవాలి
- పెంచికల్‌పేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల హెచ్చరిక



**పెంచికల్ పేట్ సెప్టెంబర్ 8,(జనంసాక్షి )** అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై ఎమ్మెల్సీ తాతా మధు చేసిన వ్యాఖ్యలు సరికావని, ఆయనపై ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని పెంచికల్‌పేట్ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు డిమాండ్ చేశారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎమ్మెల్సీ దండే విఠల్‌తో పాటు కాంగ్రెస్ పార్టీ నాయకులపై అనుచిత వ్యాఖ్యలు చేయడం మానుకోవాలని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్పకు హితవు పలికారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నిర్వహించిన విలేకరుల సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సముద్రాల రాజన్న మాట్లాడుతూ.. ప్రజా ప్రతినిధులు హుందాతనంతో వ్యవహరించాలని, వ్యక్తిగత విమర్శలకు దూరంగా ఉండాలని సూచించారు. ఇకనైనా భాష మార్చుకోకపోతే ప్రజలే తగిన సమాధానం చెబుతారని హెచ్చరించారు. గత పాలనలో మండల అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలే ప్రధాన కారణమని నాయకులు పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప రాజకీయ ప్రస్థానం ప్రజా ప్రయోజనాల కంటే రాజకీయ, స్వప్రయోజనాల చుట్టూనే సాగిందని విమర్శించారు. అధికారంలో ఉన్న సమయంలో ప్రజల సమస్యలను పట్టించుకోకుండా, అధికారం కోల్పోయిన తర్వాత ప్రజలపై ప్రేమ ఉన్నట్లు మాట్లాడటం హాస్యాస్పదంగా ఉందని ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీ దండే విఠల్ నిరంతరం ప్రజల్లోకి వెళ్తూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్నారని, దీనిని ఓర్వలేకనే ఆయనపై వ్యక్తిగత విమర్శలకు దిగుతున్నారని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. ప్రజా సమస్యలపై దృష్టి సారించకుండా వ్యక్తిగత విమర్శలకు దిగడం తగదని హితవు పలికారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ సర్పంచులు షేక్ ఉస్మాన్, చౌదరి శ్రీనివాస్, మాజీ సర్పంచులు చంద్రమౌళి, భుజంగరావు, సుధాకర్, కాంగ్రెస్ నాయకులు రాచకొండ కృష్ణ, సిరిపురం సదాశివ్, శంకర్‌గౌడ్, భాస్కర్‌గౌడ్, రాజన్న, ఇలియాస్, చంద్రకాంత్, శేఖర్, సంతోష్, రాజయ్య, శ్రీనివాస్, చందు పాటు పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# గణిత శాస్త్ర ఉపాధ్యాయుడిని నియమించాలి



**నల్లబెల్లి, సెప్టెంబర్ 09 (జనంసాక్షి):** మండలంలోని రంగాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గణిత శాస్త్ర ఉపాధ్యాయుడిని వెంటనే నియమించాలని తెలంగాణ దళిత విద్యావంతుల వేదిక జిల్లా కార్యదర్శి బట్టు సాంబయ్య పేర్కొన్నారు. ఈ మేరకే నల్లబెల్లి సబ్ పోస్ట్ కార్యాలయం నుండి రిజిస్టర్ పోస్టు ద్వారా వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదకు విజ్ఞాపన పత్రం మంగళవారం పంపించారు. ఈ సందర్భంగా బట్టు సాంబయ్య మాట్లాడుతూ.. పాఠశాలలో గణిత ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న రామకృష్ణ సూరి ఆగస్టు 31న ఉద్యోగ విరమణ పొందారని తెలిపారు. ఆయన స్థానంలో ఇతర పాఠశాల నుంచి డిప్యూటేషన్‌పై గణిత ఉపాధ్యాయుడిని వెంటనే నియమించాలని కోరారు. ప్రస్తుతం పాఠశాలలో పదో తరగతి చదువుతున్న 14 మంది విద్యార్థులు ఉన్నారని, త్వరలో బోర్డు పరీక్షలు జరగనున్న నేపథ్యంలో గణిత ఉపాధ్యాయుడు లేకపోవడం వల్ల విద్యార్థుల చదువుకు తీవ్ర నష్టం కలిగే అవకాశం ఉందన్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని జిల్లా కలెక్టర్ స్పందించి వెంటనే గణిత ఉపాధ్యాయుడిని నియమించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్పీఎం అనిల్ పాల్గొన్నారు.

# మేడిపల్లి గ్రామసర్పంచ్ అధ్యక్షతన గ్రామసభ




**కాటారం సెప్టెంబర్ 8 (జనం సాక్షి ) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలం పరిధిలోని మేడిపల్లి గ్రామపంచాయతీలో గత కొన్ని రోజుల నుండి మేడిపల్లి ఆశ్రమ పాఠశాల కాంపౌండ్ వాల్ మరియు మరుగుదొడ్ల నిర్మాణ పనుల విషయంలో గ్రామపంచాయతీ ఆదివాసులే పనులు చేయాలని, ఇతర గ్రామపంచాయతీ వారు చేయవద్దు, అనే ప్రతిపాదనతో నేడు గ్రామసభ నిర్వహించి, నాన్ లోకల్ వాళ్ల తీర్మానాన్ని రద్దు చేస్తూ మేడిపల్లి గ్రామ పంచాయతీ వాసి అయినా గాదే రామకృష్ణ ఈ యొక్క పనులు చేయుటకు సర్పంచ్ ,ఉపసర్పంచ్ 7 వార్డు సభ్యుల ఆమోదం తో సభ ఏకగ్రీవంగా తీర్మానించనైనది సర్పంచ్ తెలిపారు. నూతన చైర్మన్ రేపటినుండి కాంపౌండ్ వాల్ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని సర్పంచ్ కోరారు. రామకృష్ణ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నాకు ఈ పనులు అప్పజెప్పిన సర్పంచ్ ఉప సర్పంచ్, మరియు వార్డు సభ్యులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. అతి త్వరలో పనులు పూర్తిచేస్తానని హామీ ఇచ్చారు.

# మక్కజొన్న రైతుల బకాయిలు వెంటనే చెల్లించాలి

- రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి
- జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్‌కు వినతి



**చిట్యాల, సెప్టెంబర్08(జనం సాక్షి ):** మొక్కజొన్నపంటను ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన రైతులకు ఇప్పటివరకు డబ్బులు చెల్లించకపోవడంపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తూ మండలంలోని రైతులు, నాలుగవ వార్డు నెంబర్ తవటం నవీన్ కలసి మంగళవారం జిల్లా కలెక్టర్ కు, అదనపు కలెక్టర్ కు వినతి పత్రం సమర్పించారు.రైతులు తమ పంటను విక్రయించి రోజుల తరబడి ఎదురుచూస్తున్నప్పటికీ, వారికి రావాల్సిన డబ్బులు ఖాతాల్లో జమ కాకపోవడం తీవ్ర నిర్లక్ష్యానికి నిదర్శనమని పేర్కొన్నారు. ఇప్పటికే పెట్టుబడుల కోసం అప్పులు చేసి పంట సాగు చేసిన రైతులు, పంట అమ్మిన డబ్బుల కోసం ఎదురుచూస్తున్న సమయంలో చెల్లింపుల్లో జాప్యం చేయడం వల్ల మరింత ఆర్థిక ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. రైతు పండించిన పంటను కొనుగోలు చేసిన తర్వాత డబ్బులు చెల్లించడంలో జాప్యం చేయడం ఏమాత్రం సమర్థనీయం కాదని, రైతుల సమస్యల పట్ల అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు.కావున జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ గార్లు తక్షణమే స్పందించి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించి, మక్కజొన్న విక్రయించిన రైతులందరికీ పెండింగ్‌లో ఉన్న బకాయిలను ఎలాంటి జాప్యం లేకుండా వెంటనే వారి బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని కోరారు.అదేవిధంగా రైతులకు చెల్లించాల్సిన డబ్బుల విషయంలో నిర్లక్ష్యం వహించిన, ఉద్దేశపూర్వకంగా జాప్యం చేసిన లేదా విధుల్లో అలసత్వం ప్రదర్శించిన సంబంధిత అధికారులపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై నిబంధనల ప్రకారం కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.రైతుల సహనాన్ని పరీక్షించకుండా ప్రభుత్వం, అధికారులు వెంటనే స్పందించాలి. రైతులకు రావాల్సిన ప్రతి రూపాయి సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలి. లేకపోతే రైతుల హక్కుల కోసం మరింత పెద్ద ఎత్తున పోరాటం చేపట్టాల్సి వస్తుందని హెచ్చరించారు.

# ఘనంగా మొదలైన శీతల భవాని
# తీజ్ పండుగ ప్రారంభం వేడుకలు



**చిట్యాల,సెప్టెంబర్ 08( జనం సాక్షి):** మండల కేంద్రంలోని అందుకు తండా గ్రామంలో బంజారా గిరిజనుల ఆరాధ్య దైవమైన సేవాలాల్ మహారాజ్ తో పాటు ఏడుగురు పకృతి దేవతలను పూజించే శీతల భవాని తీజ్ పండుగ వేడుకలు బుధవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. తీజ్ పండుగలో భాగంగా 9 రోజులపాటు దేవతలను నియమనిష్టలతో పూజిస్తారు. ముఖ్యంగా పెళ్లికాని యువతలు తొమ్మిది రోజులపాటు ఉపవాసం ఉంటూ ఆవు ఎరువు, గుల్లల గోధుమలను పోస్తూ ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. ఇది బంజారా సమాజంలో ఎంతో భక్తి శ్రద్ధలతో జరుపుకునే సంప్రదాయ పండుగ. ఈ పండుగలో మహిళలు తీజ్ మొక్కలను పెంచి, పాటలు పాడుతూ పూజలు నిర్వహిస్తూ కుటుంబ సుఖ సంతోషాలు ఆరోగ్యం పంటల సమృద్ధి కోసం ప్రార్థిస్తారు. సంప్రదాయ బంజారా వస్త్రధారణలో మహిళలు నృత్యాలు పాటలతో పండుగకు మరింత శోభను తీసుకువస్తారు. కుటుంబం, గ్రామ శ్రేయస్సు కోసం అందరూ కలిసి పూజలు చేస్తారు. ఈ కార్యక్రమంలో కుల పెద్దమనిషి అజ్మీర నందు నాయక్,కరోబార్ బానోతు సీతారాం నాయక్, పూజారి రాజు నాయక్, అజ్మీర పెద్దరాజు, బురోరాజు, కళ్యాణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు

# బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ చెక్కుల పంపిణీ

## అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మొగిలి వెంకట్ రెడ్డి



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 8 ( జనం సాక్షి ):** బాధిత కుటుంబాలకు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అమీనాబాద్ సొసైటీ చైర్మన్ మొగిలి వెంకట్ రెడ్డి పంపిణీ చేశారు. మండలంలోని పాపయ్యపేట గ్రామానికి చెందిన కంచ మల్లయ్యకు రూ. 14 వేలు, మమ్మద్ నసీమ బేగంకు రూ. 11 వేల 500, బిల్లా సుధాకర్ రెడ్డికి రూ.13 వేలు సీఎం రిలీఫ్ ఫండ్ కింద నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి సహకారంతో మంజూరయ్యాయి. ఆ చెక్కులను బాధిత కుటుంబాలకు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాపయ్యపేట కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు ఉప్పరి కొమురయ్య, మాజీ సర్పంచ్ మజ్జిగ రాంబాబు, తాళ్ల సమ్మయ్య, మాజీ ఉపసర్పంచ్ మేడి వెంకటేశ్వర్లు, మండల రవి, వార్డు సభ్యులు కన్నం వెంకన్న, టేకుల స్వామి, మండల మైనార్టీ ఉపాధ్యక్షులు ఖాజా పాషా, మండల యూత్ నాయకులు అన్నబోయిన సునీల్, ఇందిరమ్మ కమిటీ మెంబర్ కన్నం కుమార్, మహేందర్, ఇస్లావత్ బాలు, బుడిగె వెంకటేశ్వర్లు, ఉప్పలయ్య, బుడిగె నాగులు, తదితరులు పాల్గొన్నారు.

# తాతా మధు వ్యాఖ్యలకు నిరసనగా దిష్టిబొమ్మ దగ్ధం

- దళిత స్పీకర్‌ను అవమానిస్తే సహించేది లేదు
- తాత మధు వ్యాఖ్యలను ఖండిస్తూ దిష్టిబొమ్మ దహనం
- పాలడుగు వెంకటకృష్ణ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు



**సెప్టెంబర్08:( జనం సాక్షి ) గోవిందరావుపేట::**శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత, అవమానకర వ్యాఖ్యలను ఖండిస్తూ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో 163 వ జాతీయ రహదారిపై తాత మధు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు.ఈ సందర్భంగా పాలడుగు వెంకటకృష్ణ మాట్లాడుతూ.. దళిత సామాజిక వర్గానికి చెందిన శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను అవమానించేలా అనుచిత వ్యాఖ్యలు చేయడం సిగ్గుచేటని అన్నారు. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న స్పీకర్‌ను కించపరిచే విధంగా మాట్లాడటం ప్రజాస్వామ్య వ్యవస్థను అవమానించడమేనని మండిపడ్డారు.పదేళ్ల పాలనలో ఏం చేశారు? కాంగ్రెస్ ప్రభుత్వం ఏం చేస్తోంది? ప్రజల ముందే అసెంబ్లీలో చర్చిద్దాం. మీ దగ్గర ఆధారాలు ఉంటే అసెంబ్లీలో మాట్లాడి నిరూపించండి. దమ్ముంటే అసెంబ్లీకి రండి.. చర్చకు సిద్ధం కండి అని పాలడుగు వెంకటకృష్ణ సవాల్ విసిరారు.బీఆర్ఎస్ పాలనలో ప్రతిపక్ష సభ్యులకు అసెంబ్లీలో మాట్లాడే అవకాశం లేకుండా చేసిన వారు ఇప్పుడు ప్రజాస్వామ్యం గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ప్రతిపక్షాలకు ప్రజా సమస్యలను లేవనెత్తే అవకాశం కల్పిస్తూ, ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ ముందుకు సాగుతోందని తెలిపారు.అసెంబ్లీలో చర్చించి తమ ఆరోపణలను నిరూపించుకునే ధైర్యం లేకనే బీఆర్ఎస్ నాయకులు రోడ్లపై ర్యాలీలు, నిరసనలు, రాజకీయ హంగామా చేస్తున్నారని విమర్శించారు. వారి వ్యవహార శైలిని తెలంగాణ ప్రజలు గమనిస్తున్నారని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత రైతులు, మహిళలు, పేదలు, యువత సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ అనేక కార్యక్రమాలను అమలు చేస్తోందని తెలిపారు. రైతు భరోసా, రైతు రుణమాఫీ, ఇందిరమ్మ ఇళ్లు, కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం వంటి పథకాలతో ప్రజలకు అండగా నిలుస్తోందన్నారు.వ్యక్తిగత దూషణలు, రాజ్యాంగ పదవుల అవమానాలు మానుకుని ప్రజా సమస్యలపై చర్చకు రావాలి. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి చర్చకు సిద్ధంగా ఉన్నారు. దమ్ముంటే బీఆర్ఎస్ నాయకులు అసెంబ్లీకి వచ్చి చర్చించాలి స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, సీనియర్ నాయకులు కనతల నాగేందర్ రావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారామ్ నాయక్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు చింత క్రాంతి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భైరి అభిలాష్, మాజీ ఎంపీటీసీలు చాపల ఉమాదేవి, గుండెబోయిన నాగమణి – అనిల్ యాదవ్, కాడబోయిన రవి, జిల్లా కార్యదర్శి సూదిరెడ్డి జనార్ధన్ రెడ్డి, జంపాల చంద్రశేఖర్, భూక్య రాజు తో పాటుగా మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# లక్నవరం నీటిని విడుదల సందర్భంగా మంత్రులకు క్షీరాభిషేకం



**సెప్టెంబర్08:( జనం సాక్షి )గోవిందరావుపేట::**మండలంలోని నాట్లు వేసిన పంట పొలాలకు లక్నవరం నీటిని విడుదల చేసిన సందర్భంగా మంత్రులకు రైతులు. కాంగ్రెస్ పార్టీ నాయకులు క్షీరాభిషేకం కార్యక్రమాన్ని మంగళవారం మండల కేంద్రంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ మాట్లాడుతూకాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో సంక్షేమ పథకాలు ప్రజలకు చేరుతున్నాయి అన్నారు. రైతుల సమస్యలను తన సమస్యలుగా భావించి తక్షణమే స్పందించే మంత్రి దనసరి అనసూయ సీతక్క.చొరవ తీసుకొని మండలంలోని రైతుల పంటలను కాపాడేందుకు లక్నవరం సరస్సు నుంచి సాగునీటిని విడుదల చేయించినట్లు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ తెలిపారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ సహకారంతో రైతుల సమస్యలను మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారం చూపించామని అన్నారు.గత పది రోజులుగా రంగాపురం, శ్రీరాంపతి, నరసింహుల కాలువ, కోట కాలువ పరిధిలోని రైతులు పంటలకు నీరు అందించాలని కోరుతూ కాంగ్రెస్ నాయకుల ద్వారా మంత్రి సీతక్క గారికి విజ్ఞప్తి చేశారని తెలిపారు. దీనిపై స్పందించిన సీతక్క. నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి , సంబంధిత అధికారులతో మాట్లాడి వెంటనే నీటిని విడుదల చేయించారని చెప్పారు.సాగునీటి విడుదలతో పంటలు ఎండిపోకుండా ఉపశమనం లభించడంతో రైతులు, కాంగ్రెస్ నాయకులు మంత్రి సీతక్క కి, ఉత్తమ్ కుమార్ రెడ్డి కి, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ కి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. రైతుల కష్టాలను అర్థం చేసుకుని స్పందించిన నాయకత్వానికి ఇది రైతుల కృతజ్ఞతకు నిదర్శనమని అన్నారు.ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా కార్మిక శాఖ అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, సీనియర్ నాయకులు కనతల నాగేందర్ రావు, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారామ్ నాయక్, జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు చింత క్రాంతి, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు భైరి అభిలాష్, మాజీ ఎంపీటీసీలు చాపల ఉమాదేవి, గుండెబోయిన నాగమణి – అనిల్ యాదవ్, కాడబోయిన రవి, జిల్లా కార్యదర్శి సూదిరెడ్డి జనార్ధన్ రెడ్డి, జంపాల చంద్రశేఖర్, భూక్య రాజు గార్లతో పాటుగా మండల కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల, గ్రామ నాయకులు, ప్రజా ప్రతినిధులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు అందరూ పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుడిగా మారిన మండల విద్యాధికారి

### విద్యార్థులకు స్వయంగా పాఠాలు బోధించిన విద్యాధికారి



**దస్తూరాబాద్ , సెప్టెంబర్ 08 (జనంసాక్షి):** మండల కేంద్రంలోని పాఠశాలల తనిఖీల్లో భాగంగా మండల విద్యాధికారి వినూత్నంగా వ్యవహరించారు. పాఠశాలను సందర్శించిన ఆయన కేవలం తరగతి గదులను పరిశీలించడమే కాకుండా, ఉపాధ్యాయుడిగా మారి 6 వ తరగతి విద్యార్థులకు స్వయంగా పాఠాలు బోధించారు. తరగతి గదిలో విద్యార్థుల మధ్య కూర్చొని వారి అభ్యసన స్థాయిని తెలుసుకున్న అనంతరం బోర్డుపై పాఠ్యాంశాన్ని వివరిస్తూ విద్యార్థులతో ప్రశ్నలు అడిగిస్తూ బోధన కొనసాగించారు. దీంతో విద్యార్థులు ఆసక్తిగా పాఠాన్ని విన్నారు. పాఠశాలల్లో బోధన ఎలా జరుగుతోంది? విద్యార్థులకు పాఠాలు అర్థమవుతున్నాయా? అనే అంశాలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు విద్యాధికారి స్వయంగా బోధన చేయడం ప్రాధాన్యత సంతరించుకుంది. పాఠశాలల పర్యవేక్షణలో భాగంగా తరగతి గదిలోకి వెళ్లి బోధనను పరిశీలించడం విద్యాశాఖ అధికారుల బాధ్యతల్లో ముఖ్యమైన అంశంగా ఉంది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతకు సన్మానం



**పెంబి, సెప్టెంబర్ 08(జనంసాక్షి):** ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్మల్ జిల్లా ఉత్తమ ఉపాధ్యాయుడిగా ఎంపికైన వివేకానంద ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరెస్పాండెంట్ పుప్పాల మల్లేష్‌ను మంగళవారం పాఠశాల సిబ్బంది ఘనంగా సన్మానించారు. జిల్లా కలెక్టర్, డీఈవో చేతుల మీదుగా ప్రశంసాపత్రం అందుకున్న సందర్భంగా మల్లేష్‌కు శాలువా కప్పి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పుప్పాల సుజాతతో పాటు ఉపాధ్యాయులు వినోద్, సౌజన్య, శ్రీలత, సుప్రియ, జయశ్రీ, నందిని, సుశీల, దినేష్ పాల్గొన్నారు.

# ఆత్మ పథకం ద్వారా రైతులకు శిక్షణ కార్యక్రమము

### మండల వ్యవసాయ అధికారి శ్రీజ




**మల్హర్, సెప్టెంబర్ 08(జనం సాక్షి):**మండల కేంద్రంలోని రైతువేదిక యందు కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో అమలవుతున్న 'వ్యవసాయ విస్తరణ సబ్–మిషన్ 'రాష్ట్ర విస్తరణ కార్యక్రమాలకు మద్దతు వ్యవసాయ సాంకేతిక యాజమాన్య సంస్థ పథకంలో భాగంగా 'పూర్వ జ్ఞాన గుర్తింపు' మరియు నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమము నిర్వహించడం జరిగింది. 'పూర్వ జ్ఞాన గుర్తింపు' అనేది రైతులు తమ అనుభవం ద్వారా సంపాదించిన సంప్రదాయ మరియు ఆచరణాత్మక నైపుణ్యాలను అధికారికంగా గుర్తించి, వాటిని మరింత మెరుగుపరిచే ఒక ప్రత్యేక శిక్షణా విధానం. ఇందులో నేల తయారీ, విత్తన శుద్ధి, విత్తడం, ఎరువుల యాజమాన్యం, పురుగుల నివారణ, యంత్రాల వినియోగం, నీటిపారుదల, కోతలు మరియు మార్కెటింగ్ వంటి ప్రతి వ్యవసాయ పనికి నైపుణ్యం మరియు సాంకేతిక పరిజ్ఞానం చాలా అవసరం, రైతులు తమ సాంప్రదాయ పరిజ్ఞానంతో వీటిని నిర్వహిస్తున్నప్పటికీ, ఆధునిక సాంకేతికతలతో వారి నైపుణ్యాలను మెరుగుపరచడానికి 'పూర్వ జ్ఞాన గుర్తింపు' తోడ్పడుతుంది. అలాగే ఇట్టి శిక్షణ కార్యక్రమాల ద్వారా రైతులకు, గ్రామీణ యువతకు సామర్థ్య పెంపు నైపుణ్యాభివృద్ధి మరియు మద్దతు సేవల గూర్చి సమగ్రంగా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి జాడి బాపు రావు, వ్యవసాయ సహాయ సంచాలకులు కంటె శ్రీపాల్, మండల వ్యవసాయ అధికారిణి బొల్లపెల్లి శ్రీజ, ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ వ్యవసాయ విస్తరణ అధికారులు అనూష, సంధ్య, అభ్యుదయ రైతులు పాల్గొనడం జరిగింది.

# ఆరు గ్యారెంటీల అమలు ఏదీ?

## అంబేద్కర్ సాక్షిగా బీఆర్ఎస్ ఆగ్రహం




**దేవరుప్పుల, సెప్టెంబర్ 8 (జనం సాక్షి):** ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిలదీస్తూ దేవరుప్పులలో బీఆర్ఎస్ నాయకులు వినూత్న రీతిలో నిరసన చేపట్టారు. దేవరుప్పుల చౌరస్తాలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేసి ప్రభుత్వానికి తమ డిమాండ్లను తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ కొల్లూరి సోమన్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఎలా సుందర్ తోటకూరీ కిష్టయ్య లోడంగి వెంకటేశ్వర్లు జోగు సోమనర్సయ్య చింత యాదగిరి కారుపోతుల బిక్షపతి నర్రా సోమసుందర్ చిలుపురి సోమయ్య కుతాటి నర్సింలు గొడిశాల మల్లేష్ రెడ్డిరాజుల అబ్బాయిలు పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు

# స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను కించపరిచే వ్యాఖ్యలు సహించం

- తాండూరులో కాంగ్రెస్ శ్రేణుల భారీ రాస్తారోకో
- తాతా మధును ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించాలని ఆగ్రహం
- తాండూరు ఐబి చౌరస్తాలో నిలిచిన రవాణా.. భారీగా పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు



**తాండూర్, సెప్టెంబర్ 08(జనం సాక్షి)** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై ఎమ్మెల్సీ తాతా మధు అహంకారపూరితంగా, అనుచిత వ్యాఖ్యలు చేసి కించపరిచారని ఆరోపిస్తూ తాండూరు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం తాండూరు ఐబి చౌరస్తాలో భారీ రాస్తారోకో నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పెద్దబోయిన శంకర్ నేతృత్వంలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని తాతా మధుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ముఖ్య నాయకులు మాట్లాడుతూ, తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ పదవికి ఉన్న అత్యున్నత గౌరవాన్ని కించపరిచేలా మాట్లాడటం ప్రజాస్వామ్య విలువలనే అవమానించడమేనని మండిపడ్డారు. రాజకీయ విభేదాలు ఉంటే ప్రజాస్వామ్య పద్ధతిలో విమర్శించాలి తప్ప, వ్యక్తిగత దూషణలకు దిగడం మరియు అవమానకరమైన పదజాలం ఉపయోగించడం సరైన పద్ధతి కాదని పేర్కొన్నారు.ప్రధాన డిమాండ్లు:బహిరంగ క్షమాపణ: ఎమ్మెల్సీ తాతా మధు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని, బహిరంగంగా క్షమాపణ చెప్పాలి.పదవి నుంచి తొలగింపు: ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలకమైన పదవికి కనీస గౌరవం ఇవ్వని తాతా మధును తక్షణమే ఎమ్మెల్సీ పదవి నుండి తొలగించాలి.హుందాతనం: ప్రజాప్రతినిధులు సమాజంలో హుందాతనంతో వ్యవహరించాలని, భవిష్యత్తులో ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు పునరావృతం కాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.పాల్గొన్న నాయకులు:ఈ రాస్తారోకో నిరసన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, జిల్లా ఉపాధ్యక్షులు సూరం రవీందర్ రెడ్డి, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గట్టు మురళీధర్ రావు, మాజీ జెడ్పీటీసీ సభ్యులు సాలిగామ బానయ్యలతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, వార్డు సభ్యులు, జిల్లా, మండల స్థాయి ముఖ్య నాయకులు మరియు వందలాది మంది కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాత మధును వెంటనే బర్త్ రఫ్ చేయాలి

- గూడూరులో నేషనల్ హైవేపై కాంగ్రెస్ శ్రేణుల రాస్తారోకో
- భారీగా తరలి వచ్చిన నాయకులు, కార్యకర్తలు
- ట్రాఫిక్‌కు అంతరాయం, భారీగా స్తంభించిన వాహనాలు



**గూడూరు,సెప్టెంబర్08(జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ సమావేశాల సందర్బంగా ఎమ్మెల్సీ తతా మధు సోమవారం స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వాక్యాలు చేసినందుకు నిరసనగా మంగళవారం గూడూరు మండల కేంద్రంలో నేషనల్ హైవే పై కాంగ్రెస్ శ్రేణులు జిల్లా కార్యదర్శి వాంకుడోత్ కొమ్మాలు, మండల యూత్ అధ్యక్షులు బొల్లికొండ మధు, మండల అధ్యక్షులు బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులు, కార్యకర్తలు తరలి వచ్చి ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. అనంతరం కొద్దిసేపు ట్రాఫిక్ కు అంతరాయం కలిగి వాహనాలు భారీగా స్తంభించాయి. ఈసందర్బంగా పోలీసులు హుటాహుటిన అక్కడకు చేరుకొని కాంగ్రెస్ నాయకులు చేస్తున్న ధర్నాను విరమింపజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ దళితుడైన స్పీకర్ పై ఇష్టానుసారంగా టిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్సీ తాత మధు నోరు పారెసుకోవడం చాలా బాధాకరని అన్నారు.వెంటనే స్పీకర్ కు క్షమాపణ చెప్పాలని, లేనియెడల ఆయనపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు దారవత్ బాలాజీ నాయక్, గూడూరు ఉప సర్పంచ్ చంటి స్వామి,మండల వర్కింగ్ ప్రసిడెంట్ బీరం శ్రీపాల్ రెడ్డి,ఎండీ రసూల్, సర్పంచ్ లు,వార్డు సభ్యులు, జిల్లా, మండల, నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# తాతా మధు వ్యాఖ్యలను ఖండిస్తూ కాంగ్రెస్ నిరసన



**నిర్మల్ టౌన్, సెప్టెంబరు 8:( జనంసాక్షి )** శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం నిర్మల్ ఆర్డీఓ కార్యాలయం ఎదుట నిరసన చేపట్టారు. టీపీసీసీ అధ్యక్షుడు మహేష్‌కుమార్‌గౌడ్, డీసీసీ అధ్యక్షుడు వెడ్మ బొజ్జుపటేల్ ఆదేశాల మేరకు నియోజకవర్గ ఇన్‌చార్జి కుచాడి శ్రీహరిరావు, మాజీ మంత్రి అల్లోల ఇంద్రకరణ్‌రెడ్డి సూచనలతో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కేసీఆర్, కేటీఆర్‌లకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ వైస్‌చైర్మన్ అప్పాల గణేష్‌చక్రవర్తి మాట్లాడుతూ.. ప్రజాస్వామ్యంలో కీలకమైన స్పీకర్ పదవిని కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం తగదన్నారు. తాతా మధు తన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకుని క్షమాపణ చెప్పాలని, లేనిపక్షంలో ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ చైర్మన్ అర్జుమంద్ అలీ, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు ఆకుల హరీష్, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్‌యూఐ నాయకులు, కౌన్సిలర్లు, కో-ఆప్షన్ సభ్యులు, పార్టీ కార్యకర్తలు, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వీర తెలంగాణ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలి

## సెప్టెంబర్ 16న బైక్ జాత విజయవంతం చేయాలి: సింగారపు రమేష్



**దేవరుప్పుల, సెప్టెంబర్ 8 (జనం సాక్షి):** సెప్టెంబర్ 10 నుంచి 17 వరకు నిర్వహించే వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను జయప్రదం చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సింగారపు రమేష్ పిలుపునిచ్చారు. కామారెడ్డిగూడెంలో జరిగిన సీపీఎం మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ నెల 16న నిర్మల గ్రామంలోని కాసం కృష్ణమూర్తి స్తూపం వద్ద నుంచి బైక్ జాత ప్రారంభమై మండలంలోని పలు గ్రామాల మీదుగా కామారెడ్డిగూడెం వరకు కొనసాగుతుందని తెలిపారు. ప్రజలు, రైతులు, కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఇంటి వెంకట్‌రెడ్డి, కొప్పుల ఉప్పలయ్య, చింత మైసయ్య, జాటోత్ శ్రీనునాయక్ తదితరులు పాల్గొన్నారు.

# పోలాల అమావాస్యకు రెండు రోజుల సెలవు ప్రకటించాలి

## ఎంఈఓకు నేతకాని సంక్షేమ సంఘం డిమాండ్



**తాండూర్, సెప్టెంబర్ 08(జనం సాక్షి)** పోలాల అమావాస్య పండుగను పురస్కరించుకుని తాండూర్ మండలంలోని అన్ని పాఠశాలలకు రెండు రోజుల పాటు సెలవులు ప్రకటించాలని నేతకాని సంక్షేమ సంఘం డిమాండ్ చేసింది. ఈ మేరకు మంగళవారం నాడు తాండూర్ మండల విద్యాశాఖ అధికారి దుర్గం శ్రీనివాస్‌ను సంఘం ప్రతినిధులు కలిసి ఒక వినతిపత్రాన్ని అందజేశారు. డిమాండ్ ముఖ్య ఉద్దేశాలు:రెండు రోజుల పండుగ: ఈ ఏడాది అమావాస్య తిథి రెండు రోజుల పాటు కొనసాగుతున్నందున, గురువారం నాడు పోలాల పండుగను, తదుపరి రోజైన శుక్రవారం నాడు బడగను నిర్వహించుకోవాల్సి ఉంటుంది.సంస్కృతి, సంప్రదాయం: నేతకాని సామాజిక వర్గ ప్రజలకు పోలాల పండుగ అత్యంత ప్రాధాన్యత కలిగినది.కుటుంబాలతో పండుగ వేడుకలు: విద్యార్థులు ఎలాంటి ఇబ్బంది లేకుండా తమ తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో కలిసి ఈ పండుగను సాంప్రదాయబద్ధంగా జరుపుకోవడానికి సెలవులు ఎంతో అవసరం.ఆచారాల నిర్వహణ: రెండు రోజుల పాటు సాగే ప్రత్యేక పూజలు, సాంప్రదాయక ఆచారాలలో విద్యార్థులు కూడా చురుగ్గా పాల్గొనే అవకాశం లభిస్తుంది. ఈ కార్యక్రమంలో నేతకాని సంక్షేమ సంఘ ప్రతినిధులు గొల్లపల్లి విజయ్, దుర్గం రామకృష్ణ, దుర్గం శ్రీనివాస్, దుర్గం లక్ష్మీనారాయణ, దుర్గం గంగారాం, జాడి పోషం తదితరులు పాల్గొన్నారు.

# 420 వాగ్దానాలతో కాంగ్రెస్ ప్రజలను మోసం చేసింది

## మాజి జెడ్పీ చైర్ పర్సన్ బిందు



**బయ్యారం సెప్టెంబర్ 8(జనంసాక్షి)** కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 1000 రోజులు అయినప్పటికీ ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని బి ఆర్ ఎస్ జిల్లా నాయకులు మాజి జెడ్పీ చైర్ పర్సన్ కుమారి ఆంగోత్ బిందు విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల పాలన వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెల్లడంలో భాగంగా బి.ఆర్.ఎస్ పార్టి ఆధ్వర్యంలో చేపట్టిన సమర భేరి కార్య క్రమంలో భాగంగా మంగళ వారం బస్ స్టాండ్ సెంటర్లో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ, ప్రజల పక్షాన న్యాయం చేయాలని కోరుతూ రాజ్యంగా నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు గంగుల సత్యనారాయణ, ఏనుగులఐలయ్య, సర్పంచ్ దారావత్ శివాజీ ,అజ్మీరా కల్పనా సునీల్ నాయక్,కీర్తి ఉదయ్,వన్నం బాబురావు, నరేష్, శ్రీకాంత్ నాయక్, చిరంజీవి, రవి,తదితరులు పాల్గొన్నారు.

# గణపతి మండపాలకు అనుమతులు తప్పనిసరి

**: ఎస్సై పోచంపల్లి సతీష్**

**చిట్యాల,సెప్టెంబర్ 08(జనం సాక్షి ):**మండల పరిధిలోని గ్రామాలు, పట్టణంలో వినాయక చవితి సందర్భంగా గణేష్ మండపాలు ఏర్పాటు చేసే ఉత్సవ కమిటీ నిర్వాహకులు ప్రతి ఒక్కరూ ప్రభుత్వం, పోలీస్ శాఖ నిర్దేశించిన నియమ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని చిట్యాల సబ్ ఇన్‌స్పెక్టర్ పోచంపల్లి సతీష్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ మండపం ఏర్పాటు చేయదలచిన నిర్వాహకులు ముందుగా తెలంగాణ పోలీస్ అధికారిక పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలి.పోర్టల్‌లో నిర్వాహకుల పూర్తి వివరాలు, కమిటీ సభ్యుల ఫోన్ నంబర్లు, విగ్రహ ప్రతిష్ఠాపన స్థలం, నిమజ్జన తేదీ తదితర వివరాలను నమోదు చేసి అనుమతి పత్రం పొందాలి. అదేవిధంగామండపాలకు విద్యుత్ సరఫరా కోసం విద్యుత్ శాఖ నుండి ముందస్తు అనుమతి తప్పనిసరిగా తీసుకోవాలి.అనధికారికంగా విద్యుత్ తీగలను లాగడం, కొక్కేలు వేయడం చట్టరీత్యా నేరం.మండపంలో నాణ్యమైన వైరింగ్ ఉపయోగించి షార్ట్ సర్క్యూట్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. అగ్నిప్రమాద నివారణకు సరిపడా నీరు, ఇసుక బకెట్లు లేదా ఫైర్ ఎక్స్‌టింగిషర్లను సిద్ధంగా ఉంచాలి.ప్రతి మండపం వద్ద భద్రతా చర్యల్లో భాగంగా నిర్వాహకులు తప్పనిసరిగా సీసీ కెమెరాలను అమర్చాలి.మండపం వద్ద రాత్రింబవళ్లు కనీసం 2 నుండి 3 గురు వాలంటీర్లు/నిర్వాహకులు నిరంతరం కాపలాగా ఉండాలి. అనుమానాస్పద వ్యక్తులు లేదా వస్తువులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలి.బాక్స్ టైప్ స్పీకర్లను మాత్రమే తక్కువ శబ్దంతో ఉపయోగించాలి.సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం రాత్రి 10:00 గంటల నుండి ఉదయం 06:00 గంటల వరకు మైకులు, సౌండ్ బాక్సులు పూర్తిగా నిషేధం.వృద్ధులు, విద్యార్థులు, రోగులకు ఇబ్బంది కలగకుండా శబ్ద పరిమితులను ఖచ్చితంగా పాటించాలి. డీజే సౌండ్ సిస్టమ్‌లకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదు.రోడ్లపై ట్రాఫిక్‌కు, ప్రజల రాకపోకలకు ఆటంకం కలగకుండా మండపాలు నిర్మించాలి.మండపాల వద్ద మద్యం సేవించడం, పేకాట ఆడటం, అసభ్యకర నృత్యాలు వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటాం.కుల, మత విద్వేషాలు రెచ్చగొట్టే పాటలు, బ్యానర్లు, ప్రసంగాలను పూర్తిగా నిషేధించడమైనది.నిమజ్జనం రోజున పోలీసు శాఖ సూచించిన నిర్దేశిత మార్గాలు, సమయపాలన పాటించాలి.గణేష్ ఉత్సవాలను భక్తిశ్రద్ధలతో, ప్రశాంత వాతావరణంలో, శాంతియుతంగా జరుపుకొని పోలీసు శాఖకు సహకరించాలని తెలిపారు .




# తాతా మధు వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ రాస్తారోకో

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 8, (జనంసాక్షి):**బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై చేసిన వ్యాఖ్యలకు నిరసనగా మంగళవారం టీపీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్, డీసీసీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ్ రెడ్డి ఆదేశాల మేరకు బెల్లంపల్లి కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు బండి ప్రభాకర్ ఆధ్వర్యంలో భారీ నిరసన చేపట్టి, రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ అణగారినవర్గాలు ఉన్నత పదవుల్లో కూర్చుంటే దొరలు చూస్తూ ఊరుకోలేరా? స్పీకర్ గడ్డం ప్రసాద్ ను కనడమే ఆ తల్లి చేసిన నేరమా? అని ప్రశ్నించారు. స్పీకర్ ను దూషించిన బిఆర్ఎస్ పార్టీ దొరల అహంకారాన్ని అణచేస్తాం అని ఆగ్రహం వ్యక్తం చేశారు. దళిత స్పీకర్ ను అవమానించిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు సభ్యత్వం రద్దు చేయాలని డిమాండ్ చేశారు. కేసీఆర్ కు ఏమాత్రం బాధ్యత ఉన్నా స్పీకర్ గడ్డం ప్రసాద్ తల్లిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన తాతా మధును వెంటనే బిఆర్ఎస్ పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని, కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా కాంగ్రెస్ లేదా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నుండి సమాధానాలు కోరుకున్నట్లయితే, కెసిఆర్ ను అసెంబ్లీకి తీసుకువచ్చి చర్చ జరపాలి కానీ అసెంబ్లీ ప్రారంభం చేసిన సమయంలో నిజాలు మాట్లాడే గతిలేక బిఆర్ఎస్ నాయకులు చీకటి పాలన చేసిన మూర్ఖపు రాక్షస బుద్ధులతోనే నేడు ఇష్టానుసారంగా ప్రవర్తిస్తూ దౌర్జన్యాలకు పాల్పడుతూ ప్రజా ప్రభుత్వ ప్రజాప్రతినిధులపై, పోలీసులపై, ఇష్టానుసారంగా ప్రవర్తిస్తూ దొరల నైజం




ప్రదర్శించారన్నారు. ఈకార్యక్రమంలో ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు పిన్నింటి రఘునాథ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ పట్టణాధ్యక్షుడు బండి ప్రభాకర్, పీసీసీ మెంబెర్ చిలుముల శంకర్, నాయకులు దేవసాని ఆనంద్, జమ్మికుంట విజయ్, పొరండ్ల సత్యవతి, కౌన్సిలర్ చింతల వసంత, మాజీ కౌన్సిలర్ గెల్లి రాజలింగు, దామర శ్రీనివాస్, ఆదర్శ వర్ధన్, దుబాసి వెంకటస్వామి, ఎండీ వాజిద్, ఖలీల్, అరకొండ మొండి, దాసరి రాజలింగు, పెరంపెల్లి పరమేష్, సాయి కిరణ్, గుజ్జ రవి,.సూరం బానేష్, రాసబత్తుల వెంకటి, నక్కా కృష్ణ, పంగా భరత్, మీర్జా ఖదీర్ బేగ్, చుంచుల వెంకటలక్ష్మి, యల్లా తులసి, మీసాల పద్మ, ఎలుక ఆకాష్, అలీ, గద్దల కుమార్, శేఖర్, శంకర్, శ్రీనివాస్ రాఘవరెడ్డి, సాయి సాగర్, చందర్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

# తాత మధు ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలి

**రెబ్బెన,సెప్టెంబర్08(జనం సాక్షి):** శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు చేసిన అనుచిత, అవమానకర వ్యాఖ్యలను ఖండిస్తూ ఆయన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. డీసీసీ ఆదేశాల మేరకు రెబ్బెన మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాజ్యాంగబద్ధమైన స్పీకర్ పదవికి ప్రతి ప్రజాప్రతినిధి గౌరవం ఇవ్వాల్సిన బాధ్యత ఉందన్నారు. రాజకీయ విభేదాల పేరుతో వ్యక్తిగత దూషణలకు పాల్పడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని పేర్కొన్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన స్పీకర్‌ను కించపరిచేలా వ్యాఖ్యలు చేయడం జరిగితే, అది దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే చర్యగా భావించాల్సి ఉంటుందన్నారు. తాత మధు వెంటనే వ్యాఖ్యలను ఉపసంహరించుకుని స్పీకర్‌కు, ప్రజలకు బహిరంగ క్షమాపణ చెప్పాలని



డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ నాయకులు లింగంపల్లి ప్రభాకర్, దుర్గం రాజేష్, బొంగు నర్సింగరావు, అజ్మీరా గోపి, అజ్మీర ఈశ్వర్, గోగర్ల రాజేష్, గోగర్ల శ్రీనివాస్, శనిగరపు క్రాంతికుమార్, జాడి కిషోర్, తైదల కృష్ణ, వడ్లూరి వెంకటేష్ పాల్గొన్నారు.

# స్పీకర్ పై అనుచిత వాక్యాలు చేసిన బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ తాత మధును తరిమికొడతాం

**సర్పంచ్ల ఫోరం మండల ఉపాధ్యక్షులు పరికి రమేష్ బాబు**

**ఆత్మకూర్, సెప్టెంబర్ 8 (జనం సాక్షి):** రాష్ట్ర శాసనసభ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వాక్యాలు చేసిన బి ఆర్ ఎస్ ఎమ్మెల్సీ తాత మధు అతని అనుచరులను తెలంగాణ రాష్ట్రంలో తిరగనియ్యవమని వారిని రాష్ట్రం నుండి తరిమికొడతామని అందులో వెనుకడవోమని ఆత్మకూరు మండలం సర్పంచ్ల ఫోరం ఉపాధ్యక్షులు గుడెప్పాడ్ సర్పంచ్ పరికి రమేష్ బాబు హెచ్చరించారు. ఆత్మకూరు మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని 10 సంవత్సరాలు పరిపాలించిన బీ ఆర్ ఎస్ నాయకులు తెలంగాణ ప్రజాధనాన్ని దోచుకుని తిన్న దొంగలని ఈ దొంగలను తెలంగాణ రాష్ట్ర నుండి తరివేస్తామని రాజ్యాంగబద్ధ పోస్టులో ఉన్న దళిత స్పీకర్ గడ్డం ప్రసాద్ ను తిట్టడం ఎంతవరకు సమంజసం అని వారు తెలిపారు. రాష్ట్రాన్ని దోచుకున్న దొంగలు బి ఆర్ఎస్ నాయకులని దోచుకొని దాచుకొని ఉన్న నాయకులను తెలంగాణ రాష్ట్ర ప్రజలు తరిమి కొట్టిన వారికి ఇంకా బుద్ధి రాలేదని వారు పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని పరిపాలించేది ప్రజా ప్రభుత్వమేనని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోనే తెలంగాణ రాష్ట్ర బాగుపడుతుందని ఆయన తెలిపారు.



# స్ట్రాంగ్‌రూమ్‌ల భద్రత, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించిన కలెక్టర్



**హనుమకొండ ప్రతినిధి సెప్టెంబర్ 8 (జనం సాక్షి) :**హనుమకొండ జిల్లాకు సంబంధించి సుబేదారి రెడ్ క్రాస్ సమీపంలో ఉన్న ఈవీఎం గోదాంను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి మంగళవారం అదనపు కలెక్టర్ ఎన్. రవి, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో తనిఖీ చేశారు. భారత ఎన్నికల సంఘం మార్గదర్శకాల మేరకు చేపట్టే త్రైమాసిక తనిఖీలో భాగంగా గోదాంలో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత, స్ట్రాంగ్‌రూమ్‌ల పరిస్థితి, స్ట్రాంగ్ రూముకు వేసి ఉన్న సీళ్లను క్షుణ్ణంగా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా నిరంతర నిఘా వ్యవస్థలో భాగంగా గోదాంలో ఏర్పాటు చేసిన సీసీ కెమెరాల పనితీరు, భద్రతా ఏర్పాట్లను కలెక్టర్ పరిశీలించి సంబంధిత అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హనుమకొండ తహసిల్దార్ రవీందర్ రెడ్డి, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ జగత్ సింగ్, గుర్తింపు పొందిన రాజకీయ పార్టీలలో కాంగ్రెస్ పార్టీ నుండి ఈ.వి. శ్రీనివాసరావు, బీఆర్ఎస్ నుండి బి. ప్రవీణ్ కుమార్, బిజెపి నుండి నర్మెట శ్రీనివాస్, టిడిపి నుండి కుసుమ శ్యాంసుందర్, వైఎస్ఆర్సిపి నుండి నాగబెల్లి రజినీకాంత్, బీఎస్పీ నుండి అంబాల ప్రశాంత్, ఏఐఎంఐఎం నుండి సయ్యద్ ఫైజుల్లా, సిపిఎం నుండి జి. వెంకట్, తదితరులు పాల్గొన్నారు.

# కుట్రదారులపై కేసు నమోదు చేయాలి



**నెరడిగొండసెప్టెంబర్8(జనంసాక్షి):**తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి ,తెలంగాణ జాతిపిత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు మరణాన్ని బహిరంగంగా కోరుతూ ఆయనకు హాని చేయడానికి ప్రేరేపించేలా వ్యాఖ్యలు చేసిన షాద్ నగర్ ఎమ్మెల్యే కే శంకరయ్య ను ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని అలాగే ఇతర కుట్రదారులపై కేసు నమోదు చేయాలని మంగళవారం రోజున బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ పిలుపు మేరకు మండల కన్వీనర్ అల్లూరి శివరెడ్డి ఆధ్వర్యంలో నేరడిగొండ పోలీస్ స్టేషన్ యందు పిటిషన్ వేశారు.ఈ కార్యక్రమంలో మండల భారత రాష్ట్ర సమితి సర్పంచులు,మాజీ ప్రజాప్రతినిధులు మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్ విడిసి చైర్మన్ ఏలేటి రవీందర్ రెడ్డి నాయకులు,కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

# ప్రభుత్వ పీజీ కళాశాలలో సీటు కోసం వెబ్ ఆప్షన్స్ పెట్టుకోండి

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 8, (జనంసాక్షి)** :బెల్లంపల్లి ప్రభుత్వ పీజీ కళాశాలలో ఎంఏ ఇంగ్లీష్, ఎంఏ పొలిటికల్ సైన్స్, ఎంకాం కోర్సులలో ప్రవేశానికి రిజిస్ట్రేషన్ చేసుకున్న విద్యార్థులు ఈనెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు వెబ్ ఆప్షన్స్ పెట్టుకోవాలని ప్రిన్సిపాల్ డాక్టర్ కాంపల్లి శంకర్ కోరారు. ఎంఏ పొలిటికల్ సైన్స్ , ఎం ఏ ఇంగ్లీష్, ఎంకాం కోర్సులను సీట్లు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరంలో పీజీలో ప్రవేశానికి గాను టీజీసిపి గెట్-2026 రాసి ఉత్తీర్ణులైన విద్యార్థులతో పాటు ఉత్తీర్ణులు కాని ఎస్సీ, ఎస్టీ విద్యార్థుల సైతం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈనెల 8వ తేదీ నుంచి 10వ తేదీ వరకు బెల్లంపల్లి ప్రభుత్వ పీజీ కళాశాలలో సీటు కోసం మొదటి ప్రాధాన్యతగా ఆప్షన్ పెట్టుకోవాలని వివరించారు. 14వ తేదీన సీట్ల కేటాయింపు ఉంటుందన్నారు. రెండేళ్ల క్రితం ప్రారంభమైన పిజి సెంటర్ విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. బెల్లంపల్లిలో స్థానికంగా లభిస్తున్న ఈ అవకాశాన్ని విద్యార్థులు వినియోగించుకోవాలని సూచించారు. వివరాలకు ఈ ఫోన్ నెంబర్ 9959269975 లో సంప్రదించాలని సూచించారు.



# అక్రమ రవాణాపై తిరుగుబాటు..

- ఇసుక, మట్టి మాఫియాను అడ్డుకున్న గ్రామీణులు
- స్వచ్ఛందంగా రోడ్డెక్కిన మహిళలు, దళితులు
- భూపాలపల్లి జిల్లాలో వరుస ఘటనలు
- అధికారులు నిద్ర పోయారు - జనం నిఘా వేశారు





**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ఇసుక, ఎర్రమట్టి అక్రమ రవాణా హద్దులు దాటింది. రెవెన్యూ, మైనింగ్ అధికారులు చూసీచూడనట్లు వ్యవహరిస్తుండటంతో విసిగిపోయిన గ్రామీణులే స్వయంగా రోడ్డెక్కి మాఫియాను అడ్డుకుంటున్నారు. జిల్లా చరిత్రలో ఇలాంటి వరుస ఘటనలు జరగడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. సోమవారం రాత్రి చిట్యాల మండలం తిరుమలాపూర్ లో ఎర్రమట్టి అక్రమ తవ్వకాలను దళిత మహిళలు అడ్డుకుంటే, మంగళవారం మొగుళ్లపల్లి మండలం పోతుగల్లులో ఇసుక అక్రమ రవాణాపై మహిళలు రోడ్డుపై బైఠాయించి జనగర్జన చేశారు.

**తిరుమలాపూర్‌లో బోడగుట్టను మింగేస్తున్న మాఫియా**

చిట్యాల మండలం తిరుమలాపూర్ గ్రామ శివారులోని బోడగుట్టను గత కొన్ని నెలలుగా యంత్రాలతో, జేసీబీలతో పగలగొట్టి ఎర్రమట్టిని టిప్పర్ల ద్వారా తరలిస్తున్నారు. గత నెలలో బీఆర్ఎస్ నాయకులు అడ్డుకుని అధికారులకు ఫిర్యాదు చేయడంతో కొన్ని రోజులు ఆగిన తవ్వకాలు, మళ్లీ రెండు రోజుల నుంచి రేగొండ మండలం కోటంచ దేవస్థానం పేరు చెప్పి యథేచ్ఛగా సాగుతున్నాయి. గుట్టను తవ్వడం వల్ల భూగర్భ జలాలు అడుగంటుతాయని, పర్యావరణానికి తీవ్ర నష్టం జరుగుతుందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. దీంతో ఆగ్రహించిన దళితులు, మహిళలు సోమవారం రాత్రి ఏకమై రోడ్డుకు అడ్డంగా రాళ్లు, విరిగిన తాటిచెట్లను, కట్టెలను వేసి టిప్పర్లను నిలిపివేశారు. టిప్పర్ల రాకపోకలతో దుమ్ము, ధూళి లేచి అనారోగ్యానికి గురవుతున్నామని, రోడ్లు ధ్వంసమవుతున్నాయని, అక్రమ మట్టి రవాణా నిలిపివేయాలి అంటూ నినాదాలు చేశారు. సమాచారం అందుకున్న చిట్యాల ఎస్సై పోచంపల్లి సతీష్ హుటాహుటిన గ్రామానికి చేరుకుని గ్రామస్తులతో మాట్లాడారు. సర్వే నెంబర్ 59 లో మట్టి తరలింపునకు తహసిల్దార్ అనుమతి ఉందని, అది దేవస్థానం అవసరాల కోసమేనని చెప్పినా గ్రామస్తులు నమ్మలేదు. "అనుమతి ఉంటే రాత్రిపూట ఎందుకు తరలిస్తున్నారు? దేవస్థానానికి ఇన్ని వందల టిప్పర్ల మట్టి ఎందుకు?" అంటూ ప్రశ్నించారు. చివరకు మట్టి టిప్పర్లను సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించడంతో పరిస్థితి సద్దుమణిగింది.

**పోతుగల్లు వాగును తోడేస్తున్నారు**

మొగుళ్లపల్లి మండలం పోతుగల్లు గ్రామ శివారులోని వాగు ఆ గ్రామ ప్రజల జీవనాడి. అలాంటి వాగు నుంచి నెల రోజులుగా పగలు, రాత్రి తేడా లేకుండా ఇసుకను యథేచ్ఛగా తరలిస్తున్నారని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. అనుమతులు లేకుండా, ఎలాంటి పర్మిట్ లు లేకుండా ట్రాక్టర్లు, టిప్పర్లతో ఇసుకను తోడేస్తుండటంతో వాగులో గుంతలు పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భారీ వాహనాలతో రోడ్లు పూర్తిగా దెబ్బతిన్నాయని, దుమ్ము, ధూళితో పిల్లలు, వృద్ధులు రోగాల బారిన పడుతున్నారని మహిళలు ఆరోపించారు. అధికారులకు ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. దీంతో మంగళవారం ఉదయం మహిళలంతా ఏకమై రోడ్డుపై బైఠాయించి ధర్నా చేపట్టారు. "ఇసుక లారీలు ఆపే వరకు లేవం" అంటూ భీష్మించుకుని కూర్చోవడంతో వాహనాల రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.

**ప్రశ్నిస్తే బెదిరింపులా?**

అక్రమ రవాణాను ప్రశ్నించిన వారిని కొందరు బెదిరిస్తున్నారని గ్రామస్తులు చెబుతున్నారు. తమకు రాజకీయ అండ ఉందని, ఎవరూ ఏమీ చేయలేరని మాఫియా బరితెగిస్తోందని ఆరోపిస్తున్నారు. జిల్లాలో మొత్తం ఇసుక, మట్టి వ్యాపారం కొందరి చేతుల్లోకి వెళ్లిపోయిందని, దీని వెనుక పెద్ద ఎత్తున అధికారుల హస్తం ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. వరుసగా రెండు రోజుల్లో రెండు మండలాల్లో ప్రజలే స్వచ్ఛందంగా అక్రమ రవాణాను అడ్డుకోవడం జిల్లా వ్యాప్తంగా సంచలనంగా మారింది. ఇకనైనా జిల్లా కలెక్టర్, మైనింగ్, రెవెన్యూ అధికారులు స్పందించి, అక్రమ తవ్వకాలపై సమగ్ర విచారణ జరిపి, అడ్డుకట్ట వేయాలని, లేకుంటే ప్రజా ఉద్యమం ఉధృతం చేస్తామని గ్రామస్తులు హెచ్చరిస్తున్నారు.

# ఎస్ఐఆర్-2026 గడువు పొడిగింపు

- అక్టోబర్ 7 వరకు క్లెయిమ్స్, అభ్యంతరాలు స్వీకరణ
- రివైజ్డ్ షెడ్యూల్‌ను పకడ్బందీగా అమలు చేయాలి
- జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు




**ములుగు ప్రతినిధి,సెప్టెంబర్ 08(జనంసాక్షి).** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్రంలో చేపడుతున్న ప్రత్యేక ఓటరు జాబితా సవరణ (స్పెషల్ ఇంటెన్సివ్ రెవిషన్ --2026) కార్యక్రమానికి సంబంధించిన షెడ్యూల్‌ను సవరించినట్లు జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజలకు మరింత అవకాశం కల్పించేందుకు క్లెయిమ్స్, అభ్యంతరాల దాఖలు గడువును సెప్టెంబర్ 16 నుంచి అక్టోబర్ 7 వరకు పొడిగించినట్లు వెల్లడించారు. అర్హత కలిగిన ప్రతి ఓటరు ఓటరు జాబితాలో పేరు నమోదు, మార్పులు, తొలగింపులు, సవరణలు, చిరునామా మార్పు వంటి దరఖాస్తులను నిర్ణీత గడువులోగా సమర్పించాలని సూచించారు. ఇప్పటికే నోటీసులు అందుకున్న అనామలీస్, నో మ్యాపింగ్ ఓటర్లు తప్పనిసరిగా విచారణకు హాజరై తమ వివరాలను సరిచేసుకోవాలని కోరారు.

**సవరించిన షెడ్యూల్**

క్లెయిమ్స్, అభ్యంతరాల స్వీకరణ: 17 ఆగస్టు -- 7 అక్టోబర్

నోటీసుల దశ, విచారణలు, క్లెయిమ్స్ - అభ్యంతరాల పరిష్కారం: 17 ఆగస్టు -- 5 నవంబర్

తుది ఓటరు జాబితా ప్రచురణ: 9 నవంబర్

జిల్లాలోని ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఈఆర్ఓ లు), అసిస్టెంట్ ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు (ఏఈఆర్ఓ లు), సూపర్వైజర్లు, బూత్ లెవల్ అధికారులు (బిఎల్ఓలు) సవరించిన షెడ్యూల్‌ను పకడ్బందీగా అమలు చేయాలన్నారు.

ప్రతి పోలింగ్ కేంద్ర పరిధిలో సవరించిన షెడ్యూల్‌పై విస్తృత ప్రచారం నిర్వహించి, ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎస్ఐఆర్-2026 కార్యక్రమ పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువు లోగా అన్ని ప్రక్రియలను పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.

## అంగన్‌వాడీల ఇందిరాపార్కు ధర్నాను జయప్రదం చేయాలి

**నిర్మల్ టౌన్, సెప్టెంబరు 8: (జనంసాక్షి )** అంగన్‌వాడీ ఉద్యోగులకు నెలకు రూ.26 వేల వేతనం నిర్ణయించడంతోపాటు, పదవీ విరమణ ప్రయోజనాలు చెల్లించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమ్మెన సురేష్ డిమాండ్ చేశారు. ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో సెప్టెంబరు 9న హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు మంగళవారం నిర్మల్ జిల్లా ఐసీడీఎస్ డీడబ్ల్యూవోకు యూనియన్ నాయకులు వినతిపత్రం అందజేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా అంగన్‌వాడీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకే ధర్నా నిర్వహిస్తున్నట్లు సురేష్ తెలిపారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షురాలు బి.సుజాత, తెలంగాణ అంగన్‌వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి వి.శైలేజా పాల్గొన్నారు.

# అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ వినతి



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 8, (జనంసాక్షి)** బెల్లంపల్లి పట్టణంలో మంగళవారం బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఆరు గ్యారంటీల అమలు కోసం చేపట్టిన పోరుబాట భాగంగా అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ వెయ్యి రోజుల దగా పాలన, 6 గ్యారెంటీలు, 420 హామీల మోసాలపై బెల్లంపలి మాజీ ఎమ్మెల్యే దుర్గం చిన్నయ్య ఆదేశానుసారం, బెల్లంపల్లి కాంటా అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు. ఈసందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ మహిళలకు 2500, పెన్షన్లు, తులం బంగారం, 500కే గ్యాస్, విద్యార్థినులకు స్కూటీలు వంటి హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిందని బిఆర్ఎస్ నాయకులు విమర్శించారు. ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకునే వరకు ప్రజల తరఫున బీఆర్ఎస్ పోరాటం మరింత ఉధృతం చేస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల
# ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం
### మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 8, (జనంసాక్షి)** బెల్లంపల్లి పట్టణంలో బిఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను వారి ఇళ్ల వద్దకే వెళ్లి ముందస్తు అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది, కానీ ఎలాంటి నోటీసులు లేకుండా, ఎలాంటి కారణాలు స్పష్టంగా చెప్పకుండా బిఆర్ఎస్ నాయకులను వారి ఇళ్ల వద్దే పోలీసులు అదుపులోకి తీసుకోవడం పూర్తిగా అప్రజాస్వామిక చర్య అన్నారు. ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా? ప్రజల తరఫున గొంతెత్తితే అక్రమ కేసులు పెడతారా? అని ప్రశ్నించారు. అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరని, పోలీసులను అడ్డుపెట్టుకుని బిఆర్ఎస్ గొంతును నొక్కే ప్రయత్నం చేస్తే ప్రజాక్షేత్రంలో మరింత బలంగా సమాధానం చెబుతాం అన్నారు. బెల్లంపల్లి ప్రజల హక్కుల కోసం, ప్రజాసమస్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందన్నారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా మా పోరాటం ఆగదన్నారు. ఇది పోలీసు రాజ్యం కాదు, ప్రజాస్వామ్య పాలన కావాలన్నారు. అక్రమ అరెస్టులు వెంటనే ఆపాలన్నారు. ఈ అప్రజాస్వామిక చర్యలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పద్ధతిలో మా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అరెస్టు అయిన వారిలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, పట్టణ అధ్యక్షులు నూనెటి సత్యనారాయణ, జనరల్ సెక్రటరీ విజయ్, సుందర్ రావు, ఆసది మధు, ఈట రాకేష్ సబ్బని అరుణ్, గోలి శివ, చరణ్, రాజులల్ యాదవ్, గోపి ఎలిగేటి శ్రీనివాస్, కేంశెట్టి శ్రీనివాస్, దర్మేందర్, అరుణ్ తదితరులు ఉన్నారు.

## రాయిగూడలో శివ పురాణ పారాయణం, పల్లకి ఊరేగింపు



సిరికొండ సెప్టెంబర్ 08 (జనంసాక్షి) : శ్రావణ మాసం సందర్భంగా రాయిగూడ గ్రామంలో ఆగస్టు 19 నుంచి సెప్టెంబర్ 8 వరకు శ్రీ శ్రీ శ్రీ కుస్రం భీంరావు మహారాజ్ ఆధ్వర్యంలో శివ పురాణ పారాయణం నిర్వహించారు. ముగింపు సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ కోడప వినాయక మహారాజ్, శ్రీ ఆత్రం పురుషోత్తం మహారాజ్‌లచే కీర్తన కార్యక్రమం జరిగింది. అనంతరం గ్రామస్తులు పల్లకిని సంప్రదాయ భజనలతో ఊరేగించారు. శివ పురాణం వినడం వల్ల పుణ్యం కలుగుతుందని వినాయక మహారాజ్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచ్ పెందూర్ లక్ష్మణ్, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు పాల్గొన్నారు.

## భూపాలపల్లిలో ఈ నెల 11న ఉద్యోగ మేళా

జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని నిరుద్యోగ యువతకు జిల్లా ఉపాధి కల్పన కార్యాలయం శుభవార్త తెలిపింది. ఈ నెల 11న ఉదయం 11 గంటలకు సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కలెక్టరేట్ ఎఫ్ 3 బ్లాక్ లో ఉన్న జిల్లా ఉపాధి కల్పన కార్యాలయంలో ఉద్యోగ మేళా నిర్వహించనున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి మానుపాటి మల్లయ్య తెలిపారు. ఈ మేళా ద్వారా రెండు సంస్థలలో 20 ఉద్యోగాలను భర్తీ చేయనున్నారు. ఆదర్శ ఆటోమొబైల్స్ భూపాలపల్లి సంస్థలో సంబంధాల నిర్వాహకులుగా 10 మందికి అవకాశం ఉండగా ఏదైనా పట్టా చదివిన వారు అర్హులు, నెల జీతం 12 వేల నుండి 15 వేల రూపాయలు చెల్లిస్తారు. గ్రీన్ హోండా కపిల్ మోటార్స్ సంస్థలో విక్రయ ప్రతినిధులుగా 10 మందికి అవకాశం ఉండగా ఇంటర్, ఏదైనా పట్టా చదివిన వారు అర్హులు, నెల జీతం 15 వేల రూపాయలు ఉంటుంది. ఉద్యోగ ప్రదేశం జయశంకర్ భూపాలపల్లి జిల్లా. 18 నుండి 35 ఏళ్ల లోపు యువత అర్హులని ఆసక్తి గలవారు చదువు ధ్రువపత్రాల నకళ్లతో హాజరు కావాలని వివరాలకు 9502468800 అనే నెంబర్‌లో సంప్రదించాలని ఆయన కోరారు.

## లక్ష్మారెడ్డిపల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం లక్ష్మారెడ్డిపల్లి గ్రామంలో మంగళవారం స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. సర్పంచ్ వీరమల్ల సంపత్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ఎంపీడీవో బి. శ్రీకాంత్ లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందించిన స్మార్ట్ కార్డులను రేషన్ కార్డుదారులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సరిత, రేషన్ డీలర్ తులసి, వార్డు మెంబర్లు గోపి, శరత్ బాబు, ప్రియాంక తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఎమ్మెల్యే వ్యాఖ్యలపై సీఐకి ఫిర్యాదు



చిట్యాల, సెప్టెంబర్ 08( జనం సాక్షి ): తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి, ప్రతిపక్ష నేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావుని బహిరంగంగా మరణించాలి అంటూ షాద్‌నగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే శంకరయ్య చేసిన వ్యాఖ్యల నేపథ్యంలో, ఆయనపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతూ మంగళవారం బీఆర్ఎస్ నాయకులు చిట్యాల సీఐ సతీష్ కి ఫిర్యాదు పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సంబంధిత వ్యాఖ్యలపై విచారణ చేపట్టి, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చిట్యాల మండల పార్టీ అధ్యక్షులు అల్లం రవీందర్, మాజీ ఏఎంసీ చైర్మన్ కొడారి రమేష్, వర్షపల్లి సర్పంచ్ జోరుక సదయ్య, చిట్యాల మండల యూత్ అధ్యక్షుడు తొటం నవీన్, సీనియర్ నాయకులు చిలుముల రమణాచారి, పాండ్రాల వీరస్వామి పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చిన గండ్ర జ్యోతి



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): కాంగ్రెస్ ప్రభుత్వ 1000 రోజుల పాలనలో 6 గ్యారెంటీలు, 420 హామీలు ఏమయ్యాయని బీఆర్ఎస్ నేత గండ్ర జ్యోతి ప్రశ్నించారు. సోమవారం భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్‌లో అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం ఇచ్చి జయశంకర్ విగ్రహం వరకు ర్యాలీ చేశారు. అసెంబ్లీ వద్ద బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అడ్డుకోవడం దుర్మార్గమని, మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసుల తీరు దారుణమని మండిపడ్డారు. ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.

## విబిజి రాంజీ సమీక్ష సమావేశం



ఆత్మకూరు, సెప్టెంబర్ 8 (జనం సాక్షి): ఆత్మకూరు మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో వి బి జి రాంజీ పథకము నందు అమలు కాబడుతున్న జలసిరి ప్రోగ్రామ్ నందు గ్రామ స్థాయిలో జరుగుతున్న కాంపౌండ్ మ్యాజిక్ సోక్పిట్లపై జిల్లా పంచాయతీ అధికారి శ్రీ లక్ష్మీ రమాకాంత్ గ్రామపంచాయతీ వారిగా రివ్యూ చేయడం జరిగినది. ఇట్టి సమావేశంలో గ్రామపంచాయతీ వారిగా వారం లోపల చేయవలసిన పనుల టార్గెట్ ను పూర్తి చేయుటకు ఆదేశించి ఉన్నారు .అలాగే ప్రతి గ్రామపంచాయతీలో విధిగా రెండు ఫామ్ పాండులను పూర్తి చేయుటకు తగు చర్యలు చేపట్టవలసినదిగా ఆదేశించినారు. ఇట్టి కార్యక్రమంలో ఎం శ్రీనివాసరెడ్డి ఎంపీడీవో రవిబాబు డిఎల్పిఒ, రాము ఈసీ , టెక్నికల్ అసిస్టెంట్లు పంచాయతీ కార్యదర్శిలు పాల్గొన్నారు.

## లక్ష్మీదేవి పేట కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షుడు రమేష్‌కు ఘన సన్మానం



వెంకటాపూర్(రామప్ప),సెప్టెంబర్08 (జనం సాక్షి):- వెంకటాపూర్ మండలం లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన గాజవేని రమేష్ కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీగా ఎన్నికైన సందర్భంగా గ్రామంలోని ప్రముఖులు,యువకులు, సన్మానించి స్వీట్లు తినిపించారు.కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి గురిచేస్తూ ప్రజాసేవకు అంకితం అవుతూ ప్రజల మన్ననలను పొందుతున్న గాజవేని రమేష్ ను గుర్తించి అధికార కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీకి ఎన్నుకోవడం అందరికీ అభినందనీయంగా భావించారు.లక్ష్మీదేవి పేట గ్రామానికి చెందిన పలువురు రమేష్ ను శాలువతో శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లక్ష్మీదేవి పేట మాజీ ఎంపిటిసి బానోత్ భాస్కర్, సీనియర్ జర్నలిస్టు నల్లబెల్లి సాంబయ్య పటేల్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోస్కుల తిరుపతి,గాజువేని ధనంజయ, నల్లవెల్లి శ్రీనివాస్,నల్లబెల్లి సదానందం, పెంచాల తిరుపతి,గాజువెల్లి రఘు, గజావేణి నడిపి రమేష్, నీలారపు శ్రీనాథ్, చేను సాంబయ్య, జోడు రమేష్, పెరుమాండ్ల ప్రదీప్,గంప రాకేష్, పెద్దపెల్లి రమేష్, మినుగు సంపత్,గోస్కులా బన్ని, గజావేణి అనీల్,బాలజా తిరుపతి,పెరుమాండ్ల ప్రవీణ్, దిగిని దేవేందర్,తదితరులు పాల్గొన్నారు.

## నర్సాపూర్-జీ పాఠశాలకు రూ.12.50 కోట్ల నిధులు



నిర్మల్ బ్యూరో, సెప్టెంబర్ 08,(జనంసాక్షి) నిర్మల్ నియోజకవర్గంలోని నర్సాపూర్-జీ జెడ్పీహెచ్ఎస్ (తెలంగాణ పబ్లిక్ స్కూల్) అభివృద్ధికి సమగ్ర శిక్ష పథకం కింద రూ.12.50 కోట్ల నిధులు మంజూరయ్యాయి. పాఠశాలలో మెరుగైన విద్యా సౌకర్యాలు, ఆధునిక మౌలిక వసతుల కల్పనకు ఈ నిధులను వినియోగించనున్నారు. ఈ సందర్భంగా బీజేపీ శాసనసభాపక్ష నేత, నిర్మల్ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలోని విద్యార్థులకు నాణ్యమైన విద్యతోపాటు మెరుగైన సౌకర్యాలు కల్పించడమే లక్ష్యమన్నారు. రూ.12.50 కోట్ల నిధులతో తెలంగాణ పబ్లిక్ స్కూల్‌లో విద్యార్థులకు మరింత మెరుగైన విద్యా వాతావరణం, ఆధునిక సదుపాయాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

## డంపింగ్ యార్డులో యంత్రాల అపహరణ

- రూ.లక్షయాభై వేల విలువైన యంత్రాలు మాయం
- పోలీసులకు మున్సిపల్ కమిషనర్ ఫిర్యాదు



రామకృష్ణాపూర్, సెప్టెంబర్ 08(జనంసాక్షి): క్యాతనపల్లి మున్సిపాలిటీ పరిధి ఆర్కే 1 సమీపంలో ఉన్న డంపింగ్ యార్డులో యంత్రాలను గుర్తు తెలియని వ్యక్తులు అపహరించారు. డంపింగ్ యార్డులో యంత్రాలు కనిపించకపోవడాన్ని గమనించిన మున్సిపల్ సిబ్బంది వెంటనే ఉన్నతాధికారులకు సమాచారం అందించారు. దీంతో మున్సిపల్ కమిషనర్ స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. అపహరణకు గురైన యంత్రాల విలువ సుమారు రూ.లక్షయాభై వేలు ఉంటుందని అధికారులు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ ఫిర్యాదు మేరకు రామకృష్ణాపూర్ పట్టణ ఎస్ఐ జాడి శ్రీధర్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. డంపింగ్ యార్డులోకి ఎవరు ప్రవేశించారు, యంత్రాలను ఎప్పుడు, ఎలా తరలించారు అనే కోణాల్లో పోలీసులు విచారణ కొనసాగిస్తున్నారు. ప్రభుత్వ ఆస్తులను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని అధికారులు పేర్కొన్నారు. అపహరణకు పాల్పడిన వ్యక్తులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు తెలిపారు.

## భర్త ఫోన్ ఎత్తలేదని క్షణికావేశంలో వివాహిత ఆత్మహత్య !



నెక్కొండ సెప్టెంబర్ 8 (జనం సాక్షి): నెక్కొండ మండలం కేంద్రంలోని బొల్లికొండ గ్రామానికి చెందిన అఖిల (20)కు వీరికి రెండేళ్ల క్రితం మహబూబాబాద్‌లోని హౌసింగ్ ఫైనాన్స్ మేనేజర్ బాణోత్ హుస్సేన్‌తో పెళ్లైంది. పెళ్లయిన రెండేళ్ల ఒక పాప ఉంది, పుట్టింటికి వెళ్లిన అఖిల, పాప ఏడుస్తుండటంతో భర్తకు చూపించి మాట్లాడించేందుకు ఈ నెల 2న వీడియో కాల్ చేసింది. హుస్సేన్ కాల్ లిఫ్ట్ చేయకపోవడంతో తీవ్ర మనస్తాపం చెందిన అఖిల, వెంటనే మహబూబాబాద్‌లోని అత్తగారింటికి వచ్చి ఎలుకల మందు పేస్ట్ తిన్నది. ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం తెల్లవారుజామున మృతిచెందింది. పోలీసులు కేసు నమోదు చేశారు.

# బిఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్టులు అప్రజాస్వామికం

## మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్

**బెల్లంపల్లి, సెప్టెంబర్ 8, (జనంసాక్షి)** బెల్లంపల్లి పట్టణంలో బిఆర్ఎస్ నాయకులను, కార్యకర్తలను వారి ఇళ్ల వద్దకే వెళ్లి ముందస్తు అరెస్టులు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్. ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కు ప్రతి ఒక్కరికీ ఉంది, కానీ ఎలాంటి నోటీసులు లేకుండా, ఎలాంటి కారణాలు స్పష్టంగా చెప్పకుండా బిఆర్ఎస్ నాయకులను వారి ఇళ్ల వద్దే పోలీసులు అదుపులోకి తీసుకోవడం పూర్తిగా అప్రజాస్వామిక చర్య అన్నారు. ప్రజల సమస్యలపై ప్రశ్నిస్తే అరెస్టులు చేస్తారా? ప్రజల తరఫున గొంతెత్తితే అక్రమ కేసులు పెడతారా? అని ప్రశ్నించారు. అరెస్టులతో పోరాటాన్ని ఆపలేరని, పోలీసులను అడ్డుపెట్టుకుని బిఆర్ఎస్ గొంతును నొక్కే ప్రయత్నం చేస్తే ప్రజాక్షేత్రంలో మరింత బలంగా సమాధానం చెబుతాం అన్నారు. బెల్లంపల్లి ప్రజల హక్కుల కోసం, ప్రజాసమస్యల పరిష్కారం కోసం బిఆర్ఎస్ పార్టీ నిరంతరం పోరాడుతుందన్నారు. ప్రభుత్వం ఎన్ని అడ్డంకులు సృష్టించినా మా పోరాటం ఆగదన్నారు. ఇది పోలీసు రాజ్యం కాదు, ప్రజాస్వామ్య పాలన కావాలన్నారు. అక్రమ అరెస్టులు వెంటనే ఆపాలన్నారు. ఈ అప్రజాస్వామిక చర్యలకు వ్యతిరేకంగా ప్రజాస్వామ్య పద్ధతిలో మా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అరెస్టు అయిన



వారిలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల సుదర్శన్, పట్టణ అధ్యక్షులు నూనెటి సత్యనారాయణ, జనరల్ సెక్రటరీ విజయ్, సుందర్ రావు, ఆసది మధు, ఈట రాకేష్ సబ్బని అరుణ్, గోలి శివ, చరణ్, రాజులల్ యాదవ్, గోపి ఎలిగేటి శ్రీనివాస్, కేంశెట్టి శ్రీనివాస్, దర్మేందర్, అరుణ్ తదితరులు ఉన్నారు.

# మాదారం అందాలు.. ఆకుపచ్చని సోయగం

- కనుచూపు మేరలో పరుచుకున్న పచ్చదనం
- పక్షుల కిలకిలరావాలు హటరీయలోలికే ప్రకృతి సోయగం



**తాండూర్, సెప్టెంబర్ 08(జనం సాక్షి )** మంచిర్యాల జిల్లా : తాండూర్ మండలం ప్రకృతి అందాలకు పేరుగాంచిన జిల్లా తొలకరి చినుకులు కురుస్తుండటంతో.. చెట్లు ఆకుపచ్చని సోయగాల్ని పులుముకుంటూ.. అందాలతో కనువిందు చేస్తున్నాయి పుడమి తల్లి పచ్చని కోక ధరించినట్లుగా చూపురులను పర వశింపజేస్తున్నది. అంతేకాదు మబ్బు తో కూడిన ముసురు పడుతుండటంతో అటవీ ప్రాంతాలు ఆహ్లాదాన్ని పంచుతున్నా యి. ఆకుపచ్చని అందుకు తోడు మాదారం రహదారి వద్ద అందాలను తలపిస్తూ సరికొత్త అనుభూతుల్ని పంచుతున్నది. ఈ రహదారి వెళ్తున్న ప్రయాణికులు ప్రకృతి అందాలకు పరవశించిపోయి.. తమ వాహనాలను ఆపి మరి ముగ్ధమనోహరమైన ఈ దృశ్యాలు చూసి మంత్ర ముగ్ధుల్లా అవుతున్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలను అందించాలి

## హసన్ పర్తి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**హనుమకొండ ప్రతినిధి సెప్టెంబర్ 8 (జనం సాక్షి)** :ప్రజలకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 24 గంటల పాటు మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్‌పాయి వైద్యులు, సిబ్బందిని ఆదేశించారు.మంగళవారం హనుమకొండ జిల్లా హసన్‌పర్తిలోని ఉన్నతశ్రేణి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వ్యాక్సిన్ గది, ఆపరేషన్ థియేటర్, ఇన్‌పేషెంట్ గది, సిబ్బంది గది, నర్సుల గది, ఇంజక్షన్ రూమ్, ల్యాబొరేటరీ, ఫార్మసీ, టాయిలెట్స్, తదితర విభాగాలను కలెక్టర్ పరిశీలించారు. ఆరోగ్య కేంద్రానికి వచ్చిన రోగులను కలిసి వారు ఏ సమస్యతో వైద్య సేవల కోసం వచ్చారో కలెక్టర్ ఆరా తీశారు. అక్కడ అందుతున్న వైద్య సేవలు, మందుల లభ్యత, సిబ్బంది స్పందన, తదితర వివరాలను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. సిబ్బంది హాజరు రిజిస్టర్‌ను పరిశీలించి, వైద్యులు, నర్సులు, ఇతర సిబ్బంది వివరాలను మెడికల్ ఆఫీసర్ డాక్టర్ భార్గవ్ ను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ఆరోగ్య కేంద్రంలో మెరుగైన వైద్య సేవలతో పాటు నిర్వహణ పటిష్టంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ కిరణ్ కుమార్, వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

# దామెర పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ



**హనుమకొండ ప్రతినిధి /దామెర సెప్టెంబర్ 8 (జనం సాక్షి) :** దామెర పోలీస్ స్టేషన్‌ను వరంగల్ ఈస్ట్ జోన్ డీసీపీ అంకిత్ కుమార్ శంక్వర్ మంగళవారం దామెర పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన డిసిపి ని ఎస్ఐ వీరభద్రం పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలు, రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసులు, స్టేషన్ నిర్వహణ తదితర అంశాలను డిసిపిపరిశీలించారు. అనంతరం సిబ్బందితో మాట్లాడి ప్రజలకు అందుబాటులో ఉంటూ, ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని, నేరాల నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టాలని సూచించారు. శాంతిభద్రతల పరిరక్షణలో అధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. డీసీపీ తో పరకాల ఏసీపీ సతీష్ బాబు, పరకాల రూరల్ సీఐ సుధాకర్ రెడ్డి దామెర ఎస్సై వీరభద్రం ఉన్నారు.

# స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధు సభ్యత్వం రద్దు చేయాలి

- రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్‌ను అవమానించడం ప్రజాస్వామ్యాన్ని అవమానించడమే
- స్పీకర్‌పై తాతా మధు వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తు.. వెంటనే సస్పెండ్ చేయాలి
- తాతా మధు వ్యాఖ్యలకు కేసీఆర్ సమాధానం చెప్పాలి



**పర్వతగిరి సెప్టెంబర్ 8 (జనం సాక్షి)** పర్వతగిరి మండల కేంద్రంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇస్లావత్ సావిత్రి.తెలంగాణ శాసనసభ స్పీకర్‌పై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను నేను తీవ్రంగా ఖండిస్తు పర్వతగిరి మండలం కేంద్రంలో మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రి గారి అధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించి బి ఆర్ ఎస్ ఎంఎల్‌సి తాతా మధు ధిష్టిబొమ్మ దహనం చేసారు.

**ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షురాలు ఇస్లావత్ సావిత్రి మాట్లాడుతు**

రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న శాసనసభ స్పీకర్‌ను కించపరిచేలా మాట్లాడటం ఏమాత్రం సమర్థనీయం కాదు స్పీకర్‌పై ఇలాంటి వ్యాఖ్యలు చేయడం కేవలం ఒక వ్యక్తిని అవమానించడం కాదు.. రాజ్యాంగ వ్యవస్థను, శాసనసభ గౌరవాన్ని అవమానించడమే. ప్రజాస్వామ్య వ్యవస్థలో స్పీకర్ పదవికి ఉన్న గౌరవాన్ని ప్రతి ఒక్కరూ కాపాడాల్సిన బాధ్యత ఉంది ఒక అట్టడుగు వర్గాల బిడ్డ, దళిత బిడ్డ శాసనసభ స్పీకర్‌గా ఉంటే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సభకు రాకుండా ఉంటారు. కానీ ఆయన పార్టీకి చెందిన నాయకులు మాత్రం బయటకు వచ్చి డ్రామాలు చేస్తున్నారు స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధుపై తక్షణమే క్రమశిక్షణా చర్యలు తీసుకోవాలి. ఆయనను వెంటనే సస్పెండ్ చేయడంతో పాటు సభ్యత్వాన్ని రద్దు చేసే దిశగా చర్యలు చేపట్టాలని నేను డిమాండ్ చేస్తున్నాను. తాతా మధు చేసిన వ్యాఖ్యలపై బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సమాధానం చెప్పాలి. తన పార్టీకి చెందిన ఎమ్మెల్సీ రాజ్యాంగ పదవిని అవమానించేలా మాట్లాడినా కేసీఆర్ ఎందుకు స్పందించడం లేదో ప్రజలకు సమాధానం చెప్పాలి శాసనసభ, స్పీకర్ పదవి పట్ల కనీస గౌరవం లేని విధంగా వ్యవహరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం. ఇకనైనా బీఆర్ఎస్ నాయకులు బాధ్యతాయుతంగా వ్యవహరించి రాజ్యాంగ వ్యవస్థల గౌరవాన్ని కాపాడాలి అని అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లా, మండల ముఖ్య నాయకులు, సర్పంచ్లు, గ్రామ పార్టీ అధ్యక్షులు, మాజీ ప్రజా ప్రతినిధులు , యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విభాగాల నాయకులు, వివిధ అనుబంధ సంఘాల అధ్యక్షులు, నాయకులు మరియు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# టిఆర్ఎస్ పార్టీలో చేరిన కాంగ్రెస్ పార్టీ సొసైటీ డైరెక్టర్



**పర్వతగిరి సెప్టెంబర్ 8 (జనం సాక్షి)** పర్వతగిరి మండలం చౌటపెల్లి గ్రామానికి చెందిన సొసైటీ డైరెక్టర్ దామెర ఆగయ్య మంగళవారం రోజున వర్ధన్నపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు అరూరి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుంచి బీ. ఆర్.ఎస్ పార్టీలోకి చేరారు ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ పర్వతగిరి మండల పార్టీ అధ్యక్షులు ఎర్రబెల్లి రాజేశ్వర్ రావు, చౌటపెల్లి గ్రామ అధ్యక్షులు మట్టపెల్లి వంశీరావు, చిన్నమాధవరావు,బొట్ల మధు,గుర్రం యాదగిరి తదితరులు ఉన్నారు..

## నాగారంలో పోషణ, సఖి సేవలపై అవగాహన



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి మండలం నాగారం గ్రామ అంగన్వాడీ కేంద్రంలో బేటీ బచావో బేటీ పడావో కార్యక్రమంలో భాగంగా పోషణపై అవగాహన సదస్సు నిర్వహించారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సూపర్ వైజర్ సునీత వీణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సునీత మాట్లాడుతూ పౌష్టికాహారం ప్రాముఖ్యత, కిశోర బాలికలకు అందిస్తున్న చిక్కీల గురించి వివరించారు. సఖి కేంద్ర కౌన్సిలర్ మాధవి సఖి సేవలు, 181 హెల్ప్ లైన్, గృహహింస బాధితులకు 5 రోజుల ఉచిత వసతి, వైద్య, న్యాయ సేవల గురించి తెలిపారు. జెండర్ స్పెషలిస్ట్ అనూష 1098, 14567 హెల్ప్ లైన్ నెంబర్లు, బాల్య వివాహాల నివారణపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కోఆర్డినేటర్ క్రిష్ణ, మమత, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు పాల్గొన్నారు.

## రామప్పను సందర్శించిన దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్

### రామలింగేశ్వర స్వామి పూజలు చేసిన సునీత



**వెంకటాపూర్(రామప్ప),సెప్టెంబర్08(జనం సాక్షి):-** వెంకటాపూర్ మండలంలోని పాలంపేట గ్రామంలో గల రామప్ప దేవాలయంను మంగళవారం ఉమ్మడి వరంగల్ జిల్లా దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ రామాల సునీత సందర్శించారు.ఈ సందర్భంగా ఆలయ అర్చకులు హరిశ్ శర్మ, ఉమాశంకర్‌లు వారికి స్వాగతం పలికగా,ఆమె రామలింగేశ్వర స్వామిని దర్శనం చేసుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.కాగా,ఆమెకు స్వామి వారి తీర్థప్రసాదాలు,ఆశీర్వచనాలను ఆలయ అర్చకులు అందజేశారు.అనంతరం ఆమె రెండు రోజుల కిందట రామప్ప లో పునరుద్ధరించినటువంటి సోమసూత్రాన్ని పరిశీలించారు. ఆమె వెంట ఆలయ ఈవో ఇమ్మడి భాస్కర్, టూరిజం గైడ్ వెంకటేష్, టూరిస్ట్ పోలిసులు, దేవాదాయ, పురావస్తు, టూరిజం శాఖల సిబ్బంది ఉన్నారు.

## మెటీరియల్ ను సద్వినియోగం చేసుకోవాలి

### జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి సి.హెచ్ మదర్ గౌడ్



**తొర్రూరు/ నెల్లికుదురు సెప్టెంబర్ 9 (జనం సాక్షి):** ఈరోజు ప్రభుత్వ జూనియర్ కళాశాల నెల్లికుదురులోని ఉచిత స్టడీ మెటీరియల్ ను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంటర్మీడియట్ విద్య అధికారి సి. హెచ్ మదర్ గౌడ్ పాల్గొని విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఈ మెటీరియల్ ను ఉపయోగించుకొని విద్యార్థులు 100% ఉత్తీర్ణత సాధించాలని తెలియజేయడం జరిగింది. మెటీరియల్ పంపిణీ చేసినటువంటి అర్థశాస్త్ర అధ్యాపకులు డా. ఎ .సుధాకర్ ని అదేవిధంగా తెలుగు లెక్చరర్ ధూపటి శ్రీనివాస్ ను అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వీరస్వామి , అధ్యాపక బృందం బి. శ్రీనివాస్, ప్రకాష్ బాబు, కవిరాజు, యాకన్న, బాబు, రాంమూర్తి, మహేందర్, రఘురాం , సుభాష్ , అధ్యాపకేతర బృందం శ్రావణ్, ప్రదీప్, లక్ష్మణ్, గౌరీ శంకర్, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజాపాలన కాదు అరాచక పాలన

- బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీ నరసింహారావు
- బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీకి రాకుండా అడ్డుకోవడం దారుణం
- మహిళా ఎమ్మెల్యేల పట్ల పోలీసుల అనుచిత ప్రవర్తనపై మండిపాటు
- ములుగు నియోజకవర్గ ఇంచార్జ్ బడే నాగజ్యోతి.

**ములుగు ప్రతినిధి ,సెప్టెంబర్08(జనం సాక్షి):-**
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజాపాలన కాదని, అరాచక పాలనను కొనసాగిస్తుందంటూ బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మి నరసింహారావు(లక్ష్మణ్ బాబు),ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ నాగజ్యోతి అన్నారు. ఈ నెల 8న హైదరాబాద్ లో అసెంబ్లీకి వెళ్తున్న బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను పోలీసులు అడ్డుకోవడంతో పాటు, మహిళా ఎమ్మెల్యేల పట్ల అనుచితంగా ప్రవర్తించిన తీరును నిరసిస్తూ మంగళవారం ములుగు జిల్లా కేంద్రంలోని పాత కలెక్టర్ కార్యాలయం వద్ద( పోస్ట్ ఆఫీస్ ఎదురుగా) బీఆర్ఎస్ నాయకులు,మహిళలు నిరసన కార్యక్రమాన్ని చేపట్టి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు.ఈ సందర్భంగా ములుగు జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షులు కాకాలమర్రి లక్ష్మీ నరసింహారావు (లక్ష్మణ్ బాబు),నియోజకవర్గ ఇన్చార్జ్ నాగజ్యోతి మాట్లాడారు.బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను అసెంబ్లీకి వెళ్లకుండా అడ్డుకోవడం సరికాదని,కాంగ్రెస్ ప్రభుత్వానిది ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసే చర్య అని వారు మండిపడ్డారు. ప్రశ్నించే గొంతుకలను అడ్డుకోవడం, మహిళా ఎమ్మెల్యేలను ఈడ్చుకెళ్లడం కాంగ్రెస్ ప్రభుత్వ నియంతృత్వానికి నిదర్శనమని అన్నారు.ప్రజాస్వామ్యంలో ప్రజల తరపున ప్రశ్నించే బాధ్యత ప్రతిపక్షాలకు ఉంటుందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ప్రశ్నలను ఎదుర్కొనే ధైర్యం లేక ప్రతిపక్ష ఎమ్మెల్యేలను అసెంబ్లీకి రాకుండా అడ్డుకోవడం సిగ్గుచేటని పేర్కొన్నారు. అసెంబ్లీ ఎదుట నిరసన తెలిపే ప్రజాప్రతినిధులపై పోలీసులతో దౌర్జన్యం చేయించడం, మహిళా ఎమ్మెల్యేలు, మాజీ మంత్రుల పట్ల అనుచితంగా వ్యవహరించడం దురదృష్టకరమని అన్నారు.

**నల్ల దుస్తులు వేసుకుంటే నేరమా..?**

రాజ్యాంగబద్ధంగా నిరసన తెలిపే హక్కు ప్రజాప్రతినిధులకు లేదా అంటూ వారు ప్రశ్నలు గుప్పించారు.నల్ల దుస్తులు ధరించి ప్రభుత్వ వైఫల్యాలను ప్రశ్నిస్తే అసెంబ్లీ గేట్ల వద్దే అడ్డుకోవడం దేనికి నిదర్శనమని వారు ప్రశ్నించారు.దేశ రాజకీయ చరిత్రలోనే నల్ల దుస్తులతో నిరసనలు కొత్తేమీ కాదని, రాహుల్ గాంధీ,ప్రియాంక గాంధీ కూడా నల్ల దుస్తులతో నిరసన తెలిపిన సందర్భాలున్నాయని వారు గుర్తు చేశారు. అలాంటిది తెలంగాణలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల టీషర్టులు ధరించి నిరసన తెలిపితే ప్రభుత్వం ఎందుకు ఉలిక్కిపడుతుందని అన్నారు.ప్రశ్నలకు సమాధానం చెప్పలేకనే ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను అణచివేయాలని చూస్తుందని ఆరోపించారు.ఇచ్చిన హామీలపై ప్రశ్నిస్తే ఎందుకు ఉలిక్కిపడుతున్నారో అర్థం కావటం లేదని అన్నారు.అధికారంలోకి వచ్చిన సమయంలో వంద రోజుల్లోనే ఇచ్చిన అమలు చేస్తామని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజులైనా వాటిని ఎందుకు అమలు చేయటం లేదని అన్నారు.రైతులు,మహిళలు,యువత, నిరుద్యోగులు,గిరిజనులు,ఉద్యోగులు ప్రతి వర్గానికి ఇచ్చిన హామీలపై బీఆర్ఎస్ ప్రశ్నిస్తుంటే సమాధానం చెప్పాల్సిన ప్రభుత్వం ఎదురుదాడికి దిగడం విడ్డూరంగా ఉందన్నారు.గుమ్మడికాయల దొంగ ఎవరంటే భుజాలు తడుముకున్నట్టు గా కాంగ్రెస్ ప్రభుత్వం వ్యవహరిస్తోందని అన్నారు.



**కేసీఆర్‌పై ధర్నాకు వెళ్లే నైతిక హక్కు కాంగ్రెస్‌కు లేదు**

మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌పై ధర్నా చేసేందుకు కాంగ్రెస్ నాయకులు వెళ్లడం హాస్యాస్పదంగా ఉందని వారు అన్నారు.ప్రతిపక్ష నాయకులు ప్రజా సమస్యలపై నిరసన చేస్తే పోలీసులు అడ్డుకోవడం, అదే సమయంలో అధికార పార్టీ కార్యకర్తలను భారీ పోలీసు బందోబస్తుతో తీసుకెళ్లడం చూస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వ ద్వంద్వ వైఖరి స్పష్టమవుతోందన్నారు.

మహిళలకు భరోసా ఇచ్చిన కేసీఆర్ పాలనను ప్రజలు మర్చిపోలేదని ఆరోపించారు.పోలీస్ శాఖతో పాటు వివిధ రంగాల్లో మహిళలకు అవకాశాలు కల్పించడం, మహిళల రక్షణ కోసం షీ టీమ్స్ వంటి వ్యవస్థలను బలోపేతం చేయడం వంటి చర్యలను వారు ప్రస్తావించారు.మహిళలపై దాడులు జరిగినప్పుడు రాజకీయాలకు అతీతంగా స్పందించాల్సిన ప్రభుత్వం, ఇప్పుడు సమస్యను పక్కదారి పట్టించేందుకు రాజకీయ ఆరోపణలు చేయడం సరికాదన్నారు.

**సీతక్కకు జిల్లా ప్రజల సంక్షేమంపై పట్టింపే లేదు**

గిరిజన సంక్షేమంపై గొప్పలు చెప్పుకునే కాంగ్రెస్ కు ప్రభుత్వం, గిరిజన విద్యార్థినుల వసతిగృహాల్లో కనీస సౌకర్యాలు లేక విద్యార్థినులు ఇబ్బందులు కనపడటం లేదా అని అన్నారు.ఐటీడీఏ కార్యాలయానికి పూతలు వేయడం కంటే, ఐటీడీఏ పరిధిలోని గిరిజన విద్యార్థినుల హాస్టళ్లలో కనీస సౌకర్యాలు కల్పించడం ముఖ్యమని ఆరోపించారు.విద్యార్థినుల సమస్యలు మీ కళ్లకు కనిపించడం లేదా అని వారు సీతక్కను నిలదీశారు.తమపై సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేయిస్తున్న విషయం తమకు తెలుసనని,ఎన్ని తప్పుడు ప్రచారాలు చేసినా తాము భయపడేది లేదని వారు స్పష్టం చేశారు.ఇది భయపడే నాయకత్వం కాదని,ప్రజల మధ్య నిలబడి ప్రజల సమస్యల కోసం పోరాడే నాయకత్వమని అన్నారు.ప్రజలే మా బలమని,అవసరమైతే క్యాంప్ ఆఫీస్ ముట్టడికైనా సిద్ధమని హెచ్చరిక జారీ చేశారు.అధికార బెదిరింపులకు, తప్పుడు ప్రచారాలకు బీఆర్ఎస్ వెనక తగ్గదని అన్నారు.అధికారం, పదవులు ఎప్పుడు శాశ్వతం కాదని అన్నారు.కానీ ప్రజల తీర్పు శాశ్వతమని అన్నారు .ఎనిమిది రోజుల కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి సహకరించిన బీఆర్ఎస్ శ్రేణులకు, ప్రజలకు నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఇకపై మరింత ఉత్సాహంతో ప్రజాక్షేత్రంలోకి వెళ్లి ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, కౌన్సిలర్లు, సర్పంచులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఓటర్ల జాబితాలో పేరుండేలా చూసుకోవాలి తహసిల్దార్ ముప్పు కృష్ణ



**నల్లబెల్లి, సెప్టెంబర్ 09 (జనంసాక్షి):** ఓటర్ల జాబితాలో పేరుండేలా చూసుకోవాలని తహసిల్దార్ ముప్పు కృష్ణ అన్నారు. మంగళవారం మండలంలోని కొండాపూర్ గ్రామంలో స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్) లో భాగంగా 2002 నాటి ఓటర్ల జాబితాను 2025 ఓటర్ల జాబితాతో మ్యాపింగ్ చేసే ప్రక్రియలో భాగంగా 147 మంది ఓటర్లకు నోటీసులు జారీ చేశారు. నోటీసులు అందుకున్న ఓటర్లు సంబంధిత పత్రాలతో విచారణకు హాజరయ్యారు. తహసీల్దార్ ముప్పు కృష్ణ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం నందు విచారణ చేపట్టి, హాజరైన ఓటర్లతో ఫొటోలు తీయించి బూత్ లెవెల్ అధికారి లాగిన్‌లో వివరాలను నమోదు చేశారు. ఈ సందర్భంగా తహసిల్దార్ మాట్లాడుతూ మండలంలోని ఓటర్లు తమకు అందిన సర్ నోటీసులకు సంబంధించి బిఎల్ వో ల సూచనల మేరకు అవసరమైన పత్రాలను సమర్పించి విచారణకు హాజరు కావాలని సూచించారు. ఓటర్ల జాబితాలో తమ ఓటు కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ ఈ ప్రక్రియను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ సంపత్, జిపిఓ గోవర్ధన్, బి ఎల్ ఓ సాంబయ్య పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో మల్టీ-పారామెట్రిక్ డయాగ్నస్టిక్ సిస్టమ్స్

## 75 రకాల వైద్య పరీక్షలు ప్రజలకు అందుబాటులోకి కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె హరిత



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 08(జనంసాక్షి )** జిల్లాలో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు హిందుస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్ (హెచ్ ఎ ఎల్ ), ఏవియానిక్స్ డివిజన్ హైదరాబాద్, ఓ మిని యాక్టివ్ ఫౌండేషన్ వారి సాకారంతో సీఎస్ఆర్ కార్యక్రమం ద్వారా సమకూర్చిన 22 మల్టీ–పారామెట్రిక్ డయాగ్నస్టిక్ సిస్టమ్ ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 75 రకాల వైద్య పరీక్షలు నిర్వహించడానికి చర్యలు తీసుకుట్టునట్టు కలెక్టర్ కె హరిత అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ భావన సముదయలోని సమావేశ మందిరంలో మల్టి పారమెట్రిక్ డయాగ్నస్టిక్ సిస్టమ్ ను అదనపు కలెక్టర్ యువరాజ్ మార్మాట్ ఓమిని యాక్టివ్ ఫౌండేషన్ మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ బటియా తో కలిసి కలెక్టర్ కె హరిత ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ అధునాతన వైద్య పరికరాల ద్వారా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లోనే రోగుల వైటల్స్ మానిటరింగ్, రక్త పరీక్షలు, ఆరోగ్య సమస్యలను ముందస్తుగా గుర్తించడం వంటి సేవలను మరింత సమర్థవంతంగా అందించే అవకాశం ఉంటుంది. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఆరోగ్య సేవలు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా ఈ పరికరాలను అందుబాటులోకి తీసుకువచ్చామన్నారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంలో సహకరిస్తున్న హెచ్ ఎ ఎల్ సంస్థకు జిల్లా యంత్రాంగం కృతజ్ఞతలు తెలిపింది. ఆధునిక వైద్య సాంకేతికతను ప్రాథమిక స్థాయిలో అందుబాటులోకి తీసుకురావడం ద్వారా ప్రజల ఆరోగ్య పరిరక్షణకు మరింత మేలు జరుగుతుందని ఆమె తెలిపారు తెలిపారు. జిల్లా ప్రజలకు ఆరోగ్య సేవలను మరింత బలోపేతం చేసేందుకు ఇటువంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని కలెక్టర్ తెలిపారు .ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి నాగేంద్ర అకాంక్షిత జిల్లా సమన్వయ కర్త బాలరాజు వైద్య అధికారులు ల్యాబ్ టెక్నీషియన్స్ నర్సులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సిరికొండ పీఏసీఎస్ చైర్మన్ పదవిపై మాజీ మండల అధ్యక్షుడికి పీసీసీ అధ్యక్షుడి హామీ




**సిరికొండ సెప్టెంబర్ 08 (జనంసాక్షి) :** సిరికొండ మండల ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమక్షంలో మాజీ పార్టీ అధ్యక్షుడు మాట్లాడుతూ.. పార్టీ అధికారంలో లేని సమయంలో కష్టపడి పనిచేసిన మండల అధ్యక్షులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని పీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్ నిర్ణయించారని తెలిపారు. ఇందులో భాగంగా ఇచ్చోడ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ పదవిని సిరికొండ మండలానికి ఇవ్వాలని కోరగా, నియోజకవర్గ బాధ్యులు సానుకూలంగా స్పందించారని, పీసీసీ అధ్యక్షులు కూడా చైర్మన్ పదవి ఇస్తామని భరోసా ఇచ్చారని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కంచం లక్ష్మణ్, కొండాపూర్ సర్పంచ్ పట్టేపు లక్ష్మణ్, సిరికొండ ఉప సర్పంచ్ తోకల రాజు సర్పంచ్, సిడం బాలాదేవి చంద్రకాంత్ కుంటగూడ సర్పంచ్ మీరాబాయి యాదవ్, మైనార్టీ చైర్మన్ మహమ్మద్ రంజాన్, సతీష్ కుమార్, సామాజిక కార్యకర్త షేక్ ఆలం, పేందూరు జంగు బాబు తదితరులు పాల్గొన్నారు.

# స్పీకర్‌ను కులం పేరిట దూషించిన టిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధును బర్తరఫ్ చెయ్యాలి

- నోరు తెరవని దళిత సంఘాలు పేరుకే అంబేడ్కర్ వాదులు
- బూర్జువా జెండాల కింద జీవనం సాగిస్తున్న దళిత వాదులు
- నిమ్మల మనోహర్ డిహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షులు

**ఎల్క్ తుర్తి సెప్టెంబర్ 8 జనం సాక్షి** ఎల్క్ తుర్తి మండల కేంద్రములో మాట్లాడుతూ అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై టిఆర్ఎస్ నాయకులు ఖమ్మం ఎమ్మెల్సీ తాత మధు అనుచిత వ్యాఖ్యలు చేసిన విషయం పై కొన్ని దళిత సంఘాలు ఎర్రవెల్లిలోని కేసిఆర్ ఫామ్ హౌజ్ ను ముట్టడించే కార్యక్రమాలు నిర్వహించాలని కోరగా ముందస్తు పోలీసులు ఫామ్ హౌజ్ వద్ద పోలీసులను మోహరించి నట్లు మీడియా ద్వారా తెలిపారు ఈ సందర్భంగా కొన్ని దళిత సంఘాలు మండల కేంద్రాల్లోని నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరించడం పై కొన్ని సంఘాల నాయకులు. యువత దళిత నాయకుల పై అనగా అంబేద్కర్ దళిత వాదులు . మేధావి వర్గం కవులు కళాకారుల పై ధ్వజమెత్తారు. తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై తాత మధు పై చే చర్యలు తీసుకోవాలని లేదా ధర్నాలాంటివి కార్యక్రమాలు చెయ్యకుండా కేవలం పార్టీ లకు బయపడి ఉద్యమాన్ని నీరు కార్చే నాయకుల పై ప్రజలు నమ్మకం కోల్పోతూ రాను రాను దళితులు దిగజారుడు తనం బూర్జువా పార్టీలకు కొమ్ము కాస్తూ రెడ్డి వెలమ దొరలకు బానిసలుగా ఉన్నారని అన్నారు . కత్తిపద్మరావు శివసాగర్ నేతల ప్రతాప్ వరహర్ర రావు కాళోజీ నారాయణ ప్రజా గీతాలు ఆలపించిన గద్దర్ ఎంతో మంది కవులు కళా నైపుణ్యంతో దళితుల ఐక్యతను చాటారు...ఆది నుండి నేటివరకు దళితులకు సామాజిక వివక్షత అవమానాలు.అంబేద్కర్ సందేశాలు మరిసిచి..బూర్జువా పార్టీల నాయకుల తో తిరుగుతూ పార్టీ జెండాల కింద బ్రతకడం జెండాలు మొయ్యడం పార్టీలకు అండగా నిలబడడం ప్రభుత్వాలు మారిన మనసులు మారిన మన సౌస్కృతి మారడం లేదు.ఒకప్పుడు ప్రశ్నించారు ఈ రోజు బానిసలు అవుచున్నారు. మాదిగల పేరుమీద మాదిగ రిజే ర్వేషన్ సమితి,మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్, తెలంగాణ మాదిగ పోరం.ఎన్నో మాదిగ సంఘాలకు మండలం నుండి రాష్ట్ర నాయకుల వరకు ఉండి ఉద్యమాలు చేస్తూ ఈరోజు ఒక దళిత స్పీకర్ పై ఒక ఎమ్మెల్సీ తాత మధు అనే చిల్లర టి అర్ ఎస్ పార్టీ నాయకుడు అనుచిత వ్యాఖ్యలు చేస్తే ఒక్క మాదిగ బిడ్డ ఎందుకు నోరు తెరవడం లేదు ఈరోజు బూర్జువా పార్టీలకు తొత్తులుగ మారి జెండాలు మోస్తూ రంగుల జెండాల కింద బానిసలుగా జీవిస్తూ కులాన్ని తాకట్టు పెట్టుచు అమ్ముడు పోచున్నారని కొందరి ఆవేదన.

# మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్పపై చేసిన వాక్యాలను వెనిక్కీ తీసుకోవాలి



**పెంచికల్ పేట్ సెప్టెంబర్ 8(,జనంసాక్షి )** మండలంలో ఎన్నో అభివృద్ధి పనులను మండలానికి చేసిన ఘనత కోనేరు. కోనప్ప అని, అలాంటి ప్రజా నాయకునిపైన కాంగ్రెస్ నాయకులు ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం సరికాదని, అయన చేస్తేనే కొంతమంది జడ్పీటీసీ, ఎంపీపీలు,సర్పంచ్‌లు అయ్యారని, దళిత బంధు, ఎస్సి కార్పొరేషన్‌లు అనేక లబ్ధి పోంది ఇవ్వాలా మాట్లాడడం సిగ్గుచేటు అని,అన్నారు.ఇంకోసారి తమ నాయకునిని కించపరిచే వ్యాఖ్యలు చేస్తే ఊరోకోమని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ ఎస్ మండలం అధ్యక్షులు, చౌదరి. తిరుపతి, సర్పంచ్‌లు, పోషన్న, వెంకటేష్, మాజీ సర్పంచ్‌లు, ఉపాసి. సంజీవ్, జాజిమోగ్గా. శ్రీనివాస్, పాలే. సుధాకర్, నాయకులు, ఎస్. కే. బాబా, బండి. వెంకట చలం, మహేష్, సజీద్, వెంకన్న, మారయ్య, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయుడికి సన్మానం



**స్టేషన్ ఘన్‌పూర్,సెప్టెంబర్ 08 (జనం సాక్షి) :** మునిసిపాలిటీ పరిధిలోని ప్రభుత్వ గిరిజన ఆశ్రమ బాలికల పాఠశాలలో విధులు నిర్వహి స్తున్న స్కూల్ అసిస్టెంట్ ఉపాధ్యాయుడు ధరావత్ రాజు రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ అవార్డుకు ఎంపికై, ప్రతిష్ఠాత్మక పుర స్కారాన్ని విద్యాశాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ చేతు ల మీదుగా అవార్డు అందుకున్నారు. అవార్డు అందుకున్న ధరావత్ రాజును బీఆర్ఎస్వీ నియోజకవర్గ ఇన్‌చార్జి లకావత్ చిరంజీవి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయనకు పాఠశాల ఆవరణంలో శాలువాతో సత్కరించి, పూలబోకే అంద జేసి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లకావత్ చిరంజీవి మాట్లాడుతూ ఉపాధ్యాయవృత్తిని కేవలం ఉద్యోగం కాకుండా బాధ్యతతో, సేవగా భావిస్తూ విద్యా ర్థుల భవిష్యత్తు కోసం నిరంతరం అంకితభా వంతో పనిచేస్తున్న హిందీ ఉపాధ్యాయుడు ధరావత్ రాజుకు రాష్ట్రస్థాయి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు దక్కడం స్టేషన్ ఘన్‌పూర్ ప్రాంతానికే గర్వకారణమని అన్నారు. విద్యా ర్థులకు విద్యతో పాటు క్రమశిక్షణ, నైతిక విలువలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు ఆయన చేస్తున్న కృషి అభినందనీయమన్నారు. వారు ఉన్నత అవార్డులు అందుకుని విద్యారంగానికి మరింత సేవ చేయాలని ఆయన సేవలు మరెందరో ఉపాధ్యాయులకు స్ఫూర్తిదాయకమని లకావత్ చిరంజీవి ఆకాం క్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బైరీ సురేందర్ రెడ్డి, ఉపాధ్యాయుడు బి వాసు, ముదిరాజ్ యూత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోరంటాల యాదగిరి, నాయకులు గుండె రంజిత్,బానోత్ తిరుపతి, రమేష్, విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా ఎమ్మెల్యేలపై దౌర్జన్యమా?



**నిర్మల్ బ్యూరో, సెప్టెంబరు 8 (జనంసాక్షి):** అసెంబ్లీ సమావేశాల నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు నల్ల టీషర్టులు ధరించి సమావేశాలకు వెళ్తుండగా పోలీసులు అడ్డుకోవడం, మహిళా ఎమ్మెల్యేల పట్ల అనుచితంగా వ్యవహరించడం, లాఠీఛార్జికి పాల్పడటాన్ని నిరసిస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో మహిళలు మంగళవారం స్థానిక ఆర్డీవో కార్యాలయం ఎదుట ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా నిర్మల్ నియోజకవర్గ ఇన్‌ఛార్జి కె. రామ్‌కిషన్‌రెడ్డి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ కొరిపెల్లి విజయలక్ష్మి మాట్లాడుతూ.. ప్రజా సమస్యలపై ప్రశ్నించే ప్రతిపక్ష ఎమ్మెల్యేల గొంతు నొక్కే ప్రయత్నం చేయడం సరికాదన్నారు. మహిళా ఎమ్మెల్యేలను కూడా చూడకుండా పోలీసులు అడ్డుకోవడం, లాఠీఛార్జి చేయడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని మండిపడ్డారు. మహిళలకు గౌరవం ఇస్తామని చెప్పే కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో అందుకు భిన్నంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. మహిళా ఎమ్మెల్యేలపై జరిగిన ఘటనకు ప్రభుత్వం బాధ్యత వహించి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. ప్రతిపక్షాల నిరసనలను అణచివేయడం ద్వారా ప్రజాస్వామ్య హక్కులను కాలరాయొద్దని హెచ్చరించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు, మారుగొండ రాము, భూషణ్ రెడ్డి, లోలం శ్యాం సుందర్. రమాదేవి,డా,కిరణ్ నయీం , తెలంగాణ ఉద్యమకారుడు శివాజీ పెద్ద ఎత్తున మహిళలు, పాల్గొని ప్రభుత్వ తీరుకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు.

# ఓటర్ల జాబితా సవరణ గడువు పొడిగింపు

**• తుది జాబితా నవంబర్ 9న ప్రచురణ • కలెక్టర్ రాహుల్ శర్మ**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు 2026 సంవత్సరం అక్టోబర్ ఒకటో తేదీ నాటికి అర్హత కలిగిన ప్రతి ఒక్కరినీ ఓటర్లుగా నమోదు చేసేందుకు చేపట్టిన ఓటర్ల జాబితా ప్రత్యేక సంక్షిప్త సవరణ ప్రక్రియ గడువును పొడిగించినట్లు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ రాహుల్ శర్మ తెలిపారు. సవరించిన పట్టిక ప్రకారం దరఖాస్తులు, అభ్యంతరాల స్వీకరణకు గడువును ఆగస్టు 17 నుండి అక్టోబర్ 7 వరకు పొడిగించినట్లు పేర్కొన్నారు. గతంలో ఈ గడువు సెప్టెంబర్ 16తో ముగియాల్సి ఉండేదని తెలిపారు. అదేవిధంగా నోటీసుల జారీ, దరఖాస్తులు, అభ్యంతరాల పరిశీలన, పరిష్కార ప్రక్రియ ఆగస్టు 17 నుండి నవంబర్ 5 వరకు కొనసాగుతుందని తెలిపారు. గతంలో ఈ ప్రక్రియకు అక్టోబర్ 15 వరకు గడువు ఉండేదని పేర్కొన్నారు. సవరించిన పట్టిక ప్రకారం తుది ఓటర్ల జాబితాను నవంబర్ 9న ప్రచురించనున్నట్లు తెలిపారు. గతంలో తుది జాబితా ప్రచురణకు అక్టోబర్ 19గా నిర్ణయించినప్పటికీ తాజాగా దానిని నవంబర్ 9కి మార్చినట్లు వెల్లడించారు. అక్టోబర్ ఒకటో తేదీ నాటికి ఓటరుగా నమోదు చేసుకునేందుకు అర్హత కలిగిన పౌరులందరూ ఈ పొడిగించిన గడువును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారు తమ పేరు ఓటర్ల జాబితాలో నమోదు చేసుకోవడం, ఇప్పటికే ఉన్న వివరాల్లో మార్పులు, చేర్పులు లేదా అవసరమైన సవరణలు చేసుకునేందుకు నిర్ణీత గడువులోగా దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. ఓటర్ల జాబితాలో తమ పేరు, వివరాలు సక్రమంగా ఉన్నాయో లేదో ప్రతి పౌరుడు పరిశీలించుకోవాలని, అభ్యంతరాలు ఉంటే తెలియచేయాలని తెలిపారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో అర్హులైన ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకునేలా ఓటర్ల జాబితాను సమగ్రంగా, పారదర్శకంగా రూపొందించేందుకు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి స్పష్టం చేశారు.

## రీ సర్వే పనులను త్వరగా పూర్తిచేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ అనిల్ కుమార్



**పెద్దవంగర సెప్టెంబర్ 08(జనం సాక్షి )** రీ సర్వే పనులను త్వరగా పూర్తిచేయాలని జిల్లా అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ అనిల్ కుమార్, నితీష్, డిప్యూటీ కలెక్టర్ ట్రైనీ అన్నారు. మంగళవారం మండలంలో రీ సర్వే భాగంగా పైలట్ పోచారం గ్రామాన్ని ఎంపిక చేశారు. రీ సర్వే పనులను అకస్మాత్తుగా అడిషనల్ కలెక్టర్ రెవిన్యూ అనిల్ కుమార్,తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రీ సర్వే పనులను త్వరగా పూర్తిచేయాలని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సరిహద్దులు పరిచేయాలని అన్నారు. గ్రామ శివారు హద్దులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సర్వే ఏడి శ్రీనివాస్, తరుణ్ తౌర్రరు డిప్యూటీ ఇంచార్జ సురేందర్, స్థానిక తహసీల్దార్ వినోద్ కుమార్, సర్వే ఉపేందర్,మరియు టీం రెవిన్యూ సిబ్బంది, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## సర్వేయర్లను కాపాడండి భూ హక్కులను రక్షించండి



**పెద్దవంగర సెప్టెంబర్ 08(జనం సాక్షి )**లైసెన్స్ సర్వేయర్స్ రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు లైసెన్స్ సర్వేయర్స్ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ అసెంబ్లీ ముట్టడికి వెళ్లకుండా ముందస్తుగా మండలంలోని లైసెన్స్ సర్వేయర్స్‌లను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా లైసెన్స్ సర్వేయర్స్ మాట్లాడుతూ. ప్రభుత్వం స్పందించి వెంటనే గౌరవ వేతనం నెలకు రూ. 50 వేలు ఇవ్వాలి. ఉద్యోగ భద్రత కల్పించాలి చేతినిండా పనిచూపాలి . కుటుంబ సభ్యులకు హెల్త్ ఇన్సూరెన్స్ ఇవ్వాలి ఈ కార్యక్రమంలో పాల్గొన్న లైసెన్స్ సర్వేయర్లు రాయారాపు రమేష్, చిదిమల్ల సందీప్, గుర్రం సతీష్, గట్ల సాయికృష్ణ, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు. ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న ఆశాలను ముందస్తుగా అరెస్టు చేశారు. ప్రభుత్వం ప్రకటించిన హామీలను నెరవేర్చాలి ఎ ఎన్ సి టార్గెట్ లను, స్పూటాను టార్గెట్‌లను నిలిపివేయాలి. భీమా సౌకర్యం కల్పించాలి ఫిక్స్‌డు వేతనం ఇవ్వాలి . పనిభారం తాగించాలి ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆశాలు బొమ్మెర కవిత, చెన్న శోభ, జాటోత్ మంజుల, పన్నీరు హేమలత, దీకొండ సునీత, మూతినేని రజిత తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలని బిఆర్ఎస్ నాయకులు నిరసన



**పెద్దవంగర, సెప్టెంబర్ 08(జనం సాక్షి )** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వెయ్యి రోజులు గడిచినా మండలంలో అభివృద్ధి పనులు పెండింగ్‌లోనే ఉన్నాయని బిఆర్ ఎస్ నాయకులు ఆరోపించారు. మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు హయాంలో మంజూరైన పనులు ప్రారంభం కాలేదని మండల బిఆర్ఎస్ నాయకులు అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని బి ఆర్ఎస్ కార్యాలయంలో మండల బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పించారు. తరువాత మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య మాట్లాడుతూ.. ఎమ్మెల్యేలపై దాడులు, మహిళా ఎమ్మెల్యేల పట్ల అనుచిత వ్యవహారాన్ని ఖండించారు. ప్రభుత్వ వైఫల్యాలను కప్పిపుచ్చేందుకు డైవర్షన్ రాజకీయాలకు పాల్పడుతున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలో ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో ఇవ్వలేదన్నారు మహిళలకు ఫ్రీ బస్సు పెట్టి పురుషులకు డబల్ చార్జి చేశారు. ఎలాంటి ప్రభుత్వ ఉద్యోగాలు పూర్తి చేయలేదు మహిళలకు 2500 పెన్షన్, రైతులకు రుణమాఫీ, కళ్యాణ లక్ష్మికి తులం బంగారం, మహిళలను కోటీశ్వరులను చేస్తానని మండలంలోని 26 గ్రామపంచాయతీలో యొక్క గ్రామపంచాయతీ నుండి మహిళలను కోటీశ్వరాలను చేయలేదు. అన్ని రంగాలలోని కాంగ్రెస్ పార్టీ విఫలమైందని అన్నారు. ఈ కార్యక్రమంలో రామచంద్రయ్య శర్మ మాజీ పాలకుర్తి దేవస్థాన చైర్మన్, శ్రీరామ్ సంజయ్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి, శ్రీరామ్ సుధీర్, రసాల సమ్మయ్య, కనుకుంట్ల వెంకన్న మండల పార్టీ ఉపాధ్యక్షుడు, దుంపల సమ్మయ్య, సల్దెండి సుధాకర్, కుందూరు వెంకన్న, గుగులోతు కవిత సర్పంచులు, పసువేటి వెంకట్రామయ్య మాజీ ఎంపీటీసీ, నిమ్మల విజయ గ్రామ పార్టీ అధ్యక్షురాలు, కేశబోయిన కుమారస్వామి, చిలుక బిక్షపతి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు, కూకట్ల వీరన్న, వల్లపు యాకయ్య, సునావత్ బాలు నాయక్ మాజీ సర్పంచ్, శ్రీరామ్ రాము, మొర్రిగాడుదుల శ్రీను మాజీ ఉపసర్పంచులు, కూతురు అనుదీప్, శ్రీరామ్ నవీన్, కూకట్ల సతీష్, బొల్లు సతీష్, జి. భరత్, బొమ్మెర నాగేష్, పాకనాటి సోమిరెడ్డి, పోతుగంటి శ్రీశైలం, బోనం యాకయ్య, యాసరపు ప్రవీణ్, కొమ్ము ఐలయ్య, ఎండి హఫీజ్, మహాకాళి యాకయ్య తదితర బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎక్సైజ్ సూపరిండెంట్ బి కిరణ్

**ములుగు ఎక్సైజ్ సీఐ బాధ్యతలు స్వీకరించిన సుస్మిత**



**ములుగు ప్రతినిధి, సెప్టెంబర్ 07(జనంసాక్షి).** కల్లు గీత కార్మిక సంఘం ములుగు జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన భూపాలపల్లి ఎక్సైజ్ సూపరిండెంట్ బి కిరణ్, ములుగు ఎక్సైజ్ సీఐ సుస్మిత ను సోమవారం మర్యాద పూర్వకంగా కలిసి ఆత్మీయ సన్మానం చేశారు. ఈసందర్భంగా కల్లు గీత కార్మిక సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు గుండెబోయిన రవిగౌడ్ జిల్లా కార్యదర్శి బుర్ర శ్రీనివాస్ గౌడ్ లు మాట్లాడుతూ, ములుగు జిల్లాలో కల్లు గీత కార్మికులు ఎదురుకుంటున్నసమస్యల పరిష్కారం కొరకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ములుగు పట్టణ నాయకులు గుండెబోయిన శ్రీనివాస్ గౌడ్, పైడిమల్ల మొగిలి గౌడ్, లక్ష్మీదేవి పేట సోసైటీ అధ్యక్షులు గట్టు శంకర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భూముల రీ సర్వేకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

**వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ ఎల్. కిషోర్ కుమార్**



**చెన్నారావుపేట, సెప్టెంబర్ 8 ( జనం సాక్షి ):** భూముల రీ సర్వేకు గ్రామాల్లోని రైతులు ప్రతి ఒక్కరు సహకరించాలని వరంగల్ జిల్లా అదనపు కలెక్టర్ ఎల్. కిషోర్ కుమార్ అన్నారు. మంగళవారం మండలంలోని తిమ్మరాయిని పహాడ్ గ్రామంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీసర్వే పనులను జిల్లా ఏడీ శ్రీనివాసులుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. భూముల రీ సర్వేను ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా మండలంలోని తిమ్మరాయిని పహాడ్, జల్లి, అక్కల్ చెడ, లింగాపురం, కోనాపురం గ్రామాలను ఎంపిక చేసిందన్నారు. గ్రామాలలో రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలను పరిష్కరించడానికి భూముల రీ సర్వే కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామాలలోని రైతులు ప్రతి ఒక్కరూ భూముల రీ సర్వేకు వచ్చే అధికారులు, సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు. అలాగే భూముల రీ సర్వేకు సంబంధించిన అంశాలపై పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ మహమ్మద్ ఆబిద్ అలీ, గ్రామ సర్పంచ్ ధారావత్ రమేష్, మండల గిర్దావర్లు మహమ్మద్ రషీద్, మమత, పంచాయతీ కార్యదర్శి కాసుల రాంబాబు, వార్డు సభ్యులు, రైతులు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

# తాతా మధును తక్షణమే బర్తరఫ్ చేయాలి

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సమ్మి గౌడ్



**కేసముద్రం, సెప్టెంబర్ 8 (జనం సాక్షి):** తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌పై ఆక్షేపణీయ వ్యాఖ్యలు చేశారనే ఆరోపణల నేపథ్యంలో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధును శాసనమండలి సభ్యత్వం నుంచి తక్షణమే బర్తరఫ్ చేయాలని కేసముద్రం మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు సమ్మి గౌడ్ డిమాండ్ చేశారు. కాంగ్రెస్ పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కేసముద్రం మండల కేంద్రంలోని అంబేద్కర్ సెంటర్‌లో మంగళవారం భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. స్పీకర్ పదవికి, దళిత సమాజానికి వ్యతిరేకంగా అనుచిత వ్యాఖ్యలు చేయడం రాజ్యాంగ విలువలను అవమానించడమేనంటూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. తాతా మధుపై తక్షణమే చర్యలు తీసుకుని, శాసనమండలి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో స్పీకర్ పదవికి ప్రత్యేక గౌరవం ఉంటుందని, అలాంటి రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉన్న వ్యక్తిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం క్షమించరాని విషయమని ఆగ్రహం వ్యక్తం చేశారు.

**మండల అధ్యక్షుడు సమ్మి గౌడ్ మాట్లాడుతూ:**

ఉన్నతమైన రాజ్యాంగ పదవిలో ఉన్న స్పీకర్‌ను ఉద్దేశించి బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు మాట్లాడిన తీరు అత్యంత హేయంగా ఉంది. రాజ్యాంగ వ్యవస్థలను, ప్రజాస్వామ్య పద్ధతులను కించపరిచే హక్కు ఎవరికీ లేదు. తాతా మధుపై తక్షణమే అనర్హత వేటు వేసి, శాసనమండలి నుంచి బర్తరఫ్ చేయాలి. చట్టపరంగా ఆయనపై కఠిన చర్యలు తీసుకోవాలి" అని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ పదవికి తాతా మధు అనర్హుడని, ఆయన వెంటనే బహిరంగంగా క్షమాపణ చెప్పాలని స్థానిక కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. ఈ నిరసన కార్యక్రమంలో అంబటి మహేందర్ రెడ్డి, అల్లం నాగేశ్వరరావు, రావుల మురళి, బండారు వెంకన్న, కదిర సురేందర్, వల్లందాసు రవి, తరాల వీరేష్, రాంబాబు, రడెం వెంకన్న, రడెం శ్రీనివాస్, పోలెపాక నాగరాజు, ఆయూబ్ ఖాన్, శ్రీహరి, దామరకొండ ప్రవీణ్, సామల నరసయ్య, కొలిపాక వెంకన్నతో పాటు వివిధ గ్రామాల సర్పంచులు, గ్రామ పార్టీ అధ్యక్షులు,కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# గట్ల సతీష్ మాతృమూర్తికి

## నివాళులర్పించిన జనసేన నాయకురాలు డాక్టర్ పద్మజాదేవి



**తొర్రూరు సెప్టెంబర్ 8 (జనం సాక్షి):** మహబూబాబాద్ జిల్లా తొర్రూరు పట్టణ కేంద్రానికి చెందిన పాలకుర్తి నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు గట్ల సతీష్ మాతృమూర్తి అనారోగ్యంతో మంగళవారం పరమపదించారు. విషయం తెలిసిన వెంటనే ఉమ్మడి వరంగల్ జిల్లా జనసేన పార్టీ నాయకురాలు డాక్టర్ పద్మజాదేవి గట్ల శ్రీ కళ మృతదేహానికి స్థానిక నాయకులతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించి ప్రగాఢ సంతాపం తెలిపారు. వారి ఆత్మకు స్వర్గ లోక ప్రాప్తి కలగాలని భగవంతుని వేడుకుంటూ, వారి కుటుంబానికి మనోధైర్యం కలగాలని భగవంతుని ప్రార్థించారు. ఈ సందర్భంగా గట్ల సతీష్ కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాలకుర్తి నియోజకవర్గ నాయకులు కుంభం మహేష్ కుమార్ గౌడ్, జక్కుల శంకర్ ప్రసాద్, చింతల మధు, దేవరకొండ భరత్, బుదారపు వెంకటేశ్వర్లు, సిరిపాటి ముఖేష్ తదితరులు పాల్గొన్నారు.

# పలిమెల మండలంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి విస్తృత పర్యటన



(పలిమెల సెప్టెంబర్ 8 జనం సాక్షి ) జయశంకర్ భూపాలపల్లి జిల్లా అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, పలిమెల మండల పరిషత్ అభివృద్ధి అధికారి (ఎంపీడీవో) సాయి పవన్ తో కలిసి పలిమెల మండలంలో మంగళవారం విస్తృతంగా పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా గ్రామీణాభివృద్ధి పనులు, విద్యా, వైద్యం అదేవిధంగా అంగన్‌వాడీ కేంద్రాల పనితీరును ఆమె క్షేత్రస్థాయిలో పరిశీలించారు. దమ్మూర్ గ్రామంలో జరుగుతున్న ఫామ్‌పాండ్ (రైతు కుంట) పనులను పరిశీలించిన అదనపు కలెక్టర్, ఉపాధి హామీ పథకంలో భాగంగా చేపట్టే పనుల్లో కూలీల హాజరు (రోల్ కాల్) పక్కాగా నమోదయ్యేలా ...డాలని అధికారులను ఆదేశించారు. కూలీల రోజువారీ వేతన ...టును పెంచేలా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ...రుగుగూడెం అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి చిన్న పిల్లలతో ...రదాగా మాట్లాడారు. ఈ సందర్భంగా తీవ్ర పోషకాహార లోపంతో ...న్న చిన్నారి బరువును స్వయంగా తనిఖీ చేసి, పిల్లల ఆరోగ్య ...రిస్థితిపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి దిశానిర్దేశం చేశారు. ...నంతరం స్థానిక ఆశ్రమ పాఠశాలను సందర్శించి రికార్డులు, ...ద్యార్థుల భౌతిక హాజరు, వంటగది నిర్వహణను క్షుణ్ణంగా ...రిశీలించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, పౌష్టికాహారం ...ందించాలని, అన్ని విభాగాల్లో పనితీరును మరింత ...రుగుపరచుకోవాలని అధికారులను, ఉపాధ్యాయులను ఆదేశించారు. దమ్మూర్ విలేజ్ ఆర్గనైజేషన్ వివో సభ్యులతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో అదనపు కలెక్టర్ పాల్గొన్నారు. గ్రామీణ మహిళలు, రైతుల జీవనోపాధి పెంపొందించుకోవడానికి వెదురు తోటల పెంపకం, సమీకృత వ్యవసాయ కుంటలు (ఇంటిగ్రేటెడ్ ఫామ్‌పాండ్స్) ఎంతగానో ఉపయోగపడతాయని వివరించారు. వీటిని సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా బలోపేతం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సాయి పవన్‌తో పాటు వివిధ శాఖల మండల స్థాయి అధికారులు, ప్రజాప్రతినిధులు అదేవిధంగా సిబ్బంది పాల్గొన్నారు.

# దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన

## ఎమ్మెల్సీపై చర్యలు తీసుకోవాలి

### నియోజకవర్గ అధ్యక్షుడు మొగ్గం కృష్ణంరాజు



**స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 08 (జనం సాక్షి) :** దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు పై చర్యలు తీసుకుని అతనిని ఎమ్మెల్సీ పదవి నుండి సస్పెండ్ చేయాలని మాల మహానాడు ఆఫ్ ఇండియా స్టేషన్ ఘన్పూర్ నియోజకవర్గం అధ్యక్షుడు మొగ్గం కృష్ణంరాజు,జనగాం జిల్లా కన్వీనర్ చింతపండు చంద్రమౌళి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి శిరస్సువంచి నమస్కా రించేంతటి గొప్ప పదవి స్పీకర్ పదవి అని, అత్యున్నతమైన రాజ్యంగా హోద ప్రోటోకాల్ కలిగినది స్పీకర్ పదవి అని అలాంటి పదవిలో కూర్చున్న స్పీకర్ ప్రసాద్ కుమార్ పై చేసి న వ్యాఖ్యలు సరైనవి కావని ఈ వ్యాఖ్యలు చేసిన వ్యక్తులపై వెంటనే చర్యలు తీసుకోవా లని అన్నారు.నీతి, నియమాలను తుంగలో తొక్కుతూ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై, వారి తల్లి ని,అవమానకరంగా విమర్శిస్తూ,తాతా మధు అనే ఎమ్మెల్సీ అన్ పార్లమెంటరీ లాంగ్వేజ్ వాడడం తీవ్రమైనఅంశంగా పరిగణిస్తున్నా మని అన్నారు.స్వాతంత్రంవచ్చి 80 ఏండ్లైనా, దళితులు ఏస్థాయిలోవున్నా, అత్యున్నత పదవి స్పీకర్ స్థాయిలోవున్నా ఇప్పటికీ అవమానాలేనా అని ప్రశ్నించారు.తాత మధు పై చర్యలు తీసుకొని సస్పెండ్ చేయాలని అన్నారు. ఈ ఈ సమావేశంలో మాలమానా నాయకులు పాల్గొన్నారు.

# పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి

## హనుమకొండలోని పలు పరీక్షా కేంద్రాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్



**హనుమకొండ ప్రతినిధి సెప్టెంబర్ 8 (జనం సాక్షి) :**ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల కోసం నిర్వహిస్తున్న టీజీ టెట్--2026 ఆన్‌లైన్ కంప్యూటర్ ఆధారిత పరీక్ష పకడ్బందీగా నిర్వహించే విధంగా చర్యలు చేపట్టాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి అన్నారు.మంగళవారం వడ్డేపల్లి ఫిల్టర్ బెడ్ సమీపంలోని అయాన్ డిజిటల్ జోన్ పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల కోసం నిర్వహిస్తున్న టీజీ టెట్--2026 ఆన్‌లైన్ కంప్యూటర్ ఆధారిత పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ చాహత్ బాజ్ పాయి మాట్లాడుతూ ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయుల కోసం నిర్వహిస్తున్న పరీక్షలను సజావుగా, నిష్పక్షపాతంగా నిర్వహించాలని ఆదేశించారు. హనుమకొండ జిల్లా వ్యాప్తంగా రెండు షిఫ్టులలో కలిపి మొత్తం 2137 మంది అభ్యర్థులకు పరీక్ష కేటాయించగా, వారిలో 1961 మంది అభ్యర్థులు హాజరై పరీక్ష రాశారు. 176 మంది అభ్యర్థులు గైర్హాజరయ్యారని, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం పర్యవేక్షణలో అన్ని కేంద్రాలలో ఈరోజు పరీక్ష ప్రశాంత వాతావరణంలో, ఎటువంటి అవాంతరాలు లేకుండా సజావుగా కొనసాగినట్లు అలాగే బుధవారం కుడా ఈ పరీక్ష నిర్వహణ ఉంటుందని విద్యా శాఖ అధికారులు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట డీఈవో ఎల్. వి. గిరిరాజ్ గౌడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందం డాక్టర్ బి. మన్మోహన్, బి. మహేష్, తదితరులు ఉన్నారు.

# వెంకటాపురంలో బిఆర్ఎస్

# ఎమ్మెల్సి తాాత మధు దిష్టి బొమ్మ దగ్ధం



**నూగూర్ వెంకటాపురం సెప్టెంబర్ 8(జనం సాక్షి ):-** రాజ్యాంగ స్పీకర్ గడ్డం ప్రసాద్‌పై అనుచిత వాక్యాలచేసినబి ఆర్ ఎస్ ఎమ్మెల్సి తాతమధువ్యాఖ్యలను ఖండిస్తూ వెంకటాపురం మండలంలో కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ చిట్యాల సాగర్ ఆధ్వర్యంలో తాత మధు దిష్టి బొమ్మ దగ్ధం చేసి నిరసన చేపట్టారు. ఈసందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ అధ్యక్షులు చిట్యాల సాగర్ మాట్లాడుతూ స్పీకర్‌పై బిరఎస్ ఎమ్మెల్సి అనుచిత వ్యాఖ్యలు చేయడం దళిత సమాజన్ని అవమానించడమేనని ఆరోపించారు. బి ఆర్ ఎస్ ఎమ్మెల్సి తాత మధుపై ఎస్సి ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అయన ఎమ్మెల్సీ పదవి రద్దు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఆర్ అండ్ బిగెస్ట్ హౌస్ నుండి డప్పులతో నినాదాలు చేస్తూ అంబెద్కర్ సెంటర్‌లో తాత మధు దిష్టి బొమ్మ దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు, కాంగ్రెస్ నాయకులు పేద సంఖ్యలో పాల్గొన్నారు.

# టెస్టింగ్ పేరుతో అధిక శబ్దం డీజే సీజ్

**బోథ్ సెప్టెంబర్ 08(జనంసాక్షి)** టెస్టింగ్ పేరుతో నిబంధనలకు విరుద్ధంగా అధిక శబ్దంతో డీజే ఏర్పాటు చేసిన ఘటన బోథ్‌లో చోటుచేసుకుంది. ప్రజలకు ఇబ్బందులు కలిగించేలా డీజే వినియోగించిన యజమాని పై పోలీసులు కేసు నమోదు చేశారు.డీజేతో పాటు వాహనాన్ని సీజ్ చేసినట్లు ఆదిలాబాద్ డీఎస్పీ ఎల్. జీవన్ రెడ్డి తెలిపారు. అధిక శబ్దంతో డీజే వినియోగిస్తున్నట్లు గుర్తించిన పోలీసులు వెంటనే చర్యలు చేపట్టారు.అధిక శబ్దం వల్ల శబ్ద కాలుష్యంతో పాటు ప్రజా ప్రశాంతతకు భంగం కలుగుతుందని డీఎస్పీ పేర్కొన్నారు.వృద్ధులు, చిన్నారులు, గర్భిణీలు, ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వారికి ఇబ్బందులు కలిగే అవకాశం ఉందన్నారు. సుప్రీంకోర్టు ఉత్తర్వులు, శబ్ద కాలుష్య నియంత్రణ నిబంధనలు ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. టెస్టింగ్ పేరుతోనైనా అధిక శబ్దంతో డీజేలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.డీజే యజమానులు,నిర్వాహకులు నిబంధనలకు లోబడి మాత్రమే సౌండ్ సిస్టమ్స్ వినియోగించాలని సూచించారు. ఇందులో బోథ్ సీఐ డి. గురుస్వామి, ఎస్ఐ వి. పురుషోత్తం, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇంటర్ డిపార్ట్మెంటల్ ఫుట్‌బాల్

# క్రీడాపోటీలలో ఆర్కే 7 గ్రూప్ విజయం



**శ్రీరాంపూర్(జనంసాక్షి):** శ్రీరాంపూర్ ఏరియా సింగరేణి ఇంటర్ డిపార్ట్మెంటల్ ఫుట్‌బాల్ క్రీడా పోటీల ఫైనల్లో ఆర్కే 7 గ్రూప్ విజయం సాధించింది.మంగళవారం నిర్వహించిన ఫుట్ బాల్ పోటీలో మొదటి మ్యాచ్లో అదర్స్ గ్రూప్,ఎస్ఆర్పీ గ్రూప్ లు పోటీ పడ్డాయి.ఇందులో అదర్స్ గ్రూప్ 4-0 గోల్స్ తేడాతో విజయం సాధించింది.రెండవ మ్యాచ్లో ఆర్కే 7 గ్రూప్తో ఐకే గ్రూప్ తలబడగా ఆర్కే 7 గ్రూప్ జట్టు 2-0 గోల్స్ తేడాతో విజయం సాధించింది.మొదటి రెండు మ్యాచ్లలో విజయం సాధించిన అదర్స్ గ్రూప్ వర్సెస్ ఆర్కే 7 గ్రూప్ ల మధ్య ఫైనల్ నిర్వహించారు. ఫైనల్ మ్యాచ్లో ఆర్కే 7 గ్రూప్ 2-0 గోల్స్ తేడాతో విజయం సాధించగా ఐకే గ్రూప్ రన్నరప్గా నిలిచింది.

# గణేష్ ఉత్సవాల సందర్భంగా శాంతిభద్రతలపై దేవాపూర్ పోలీసుల ముందస్తు చర్యలు



**కాసిపేట సెప్టెంబర్ 8 ( జనం సాక్షి )** గణేష్ ఉత్సవాల సందర్భంగా రౌడీ షీటర్ పొట్ట శ్రీనివాసరావు ను దేవాపూర్ పోలీసులు ముందస్తు బైండోవర్ చేశారు. ఉత్సవాల సమయంలో ఎలాంటి గొడవలు జరగకుండా, ప్రజా శాంతి మరియు శాంతిభద్రతలకు ఎటువంటి విఘాతం కలగకుండా ముందస్తు చర్యల్లో భాగంగా శ్రీనివాసరావును బైండోవర్ చేసి, శాంతి భద్రతలను కాపాడుతూ మంచి ప్రవర్తనతో ఉండాలని హెచ్చరించారు. పండుగలు, ప్రజా సమావేశాల సమయంలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే అవకాశం ఉన్న వ్యక్తులపై దేవాపూర్ పోలీసులు కఠినమైన ముందస్తు చర్యలు తీసుకుంటున్నారని తెలిపారు. గణేష్ ఉత్సవాలను ప్రజలందరూ శాంతియుతంగా నిర్వహించుకోవాలని, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు సహకరించాలని దేవాపూర్ ఎస్ ఐ గంగారం గారు కోరారు.

# నత్త నడకన కుప్టీ బ్రిడ్జి పనులు



**నేరడిగొండ సెప్టెంబర్8 (జనంసాక్షి):** మండలంలోని కుప్టీ వద్దగల కడెం వాగుపై ఉన్న పాత బ్రిడ్జికి గత వారం క్రితం బుంగ పడి ప్రయాణం చేయలేని పరిస్థితిలో గంటల తరబడి ట్రాఫిక్ ఇబ్బందులతో వేచి చూడడం జరుగుతుంది . దీనిని దృష్టిలో ఉంచుకొని యుద్ధ ప్రాతిపాదికన పనులు చేయాల్సిన అధికారులు నత్తనడకన పనులు చేస్తూ పాత పనులతొ జనాల ప్రాణాలతో ఆడుకుంటున్నరని జిల్లా లైవ్ అధ్యక్షుడు మహేందర్ జాదవ్ మండిపడ్డారు,ఎన్ హెచ్ ఏ ఐ, కాంట్రాక్ట్ అధికారులు త్వరిత గతిన పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.ఈ రహదారి గుండా రాకపోకలు కొనసాగించాలంటే ప్రాణాలను అరచేతుల పెట్టుకుని రావడం జరుగుతుంది. ఆ భయానికే వాహనదారులకు ఇబ్బంది పడుతూ ప్రమాదాలు పెరిగిపోతున్నాయి, అధికారులు ఇప్పటికైనా పాత బ్రిడ్జికి పూతలు వేయకుండా కొత్త బ్రిడ్జి నిర్మాణానికై ప్రాతిపాదనలు పంపాలని తద్వారా ప్రయాణికుల శ్రేయస్సుకు దోహదపడాలని అన్నారు.

# తాతా మధు వ్యాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ భారీ ర్యాలీ


## ఎమ్మెల్సీ సభ్యత్వం రద్దు చేయాలని కాంగ్రెస్ నాయకుల డిమాండ్




**స్టేషన్ ఘన్‌పూర్,సెప్టెంబర్ 08 (జనం సాక్షి):** తెలంగాణదళిత అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై బి ఆర్ ఎస్ ఎంఎల్ సి తాతా మధు వాఖ్యలకు నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అంబాటి కిషన్ రాజ్ అధ్యక్షతన శివాజీ విగ్రహం నుండి బస్టాండ్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసిన అనంతరం జిల్లా గ్రంథాలయ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు అంబాటి కిషన్ రాజ్,మండల అధ్యక్షుడు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్ మాట్లాడుతూ బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాత మధు అసెంబ్లీ ముందు స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలకు కెసిఆర్ బాధ్యత వహించి క్షమాపణ చెప్పి తాతా మధు తో ఎమ్మెల్సీగా రాజీనామా చేపించాలని డిమాండ్ చేసారు . అధికారాన్ని కోల్పోయామని అక్కసుతో బిఆర్ఎస్ ఎమ్మెల్యేలు హరీష్ రావు, కేటీఆర్ తదితర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు నిరసనల పేరుతో ప్రజాస్వామ్య విలువలను పక్కనపెట్టి దాడులకు పాల్పడుతున్నారని అన్నారు. అంతే కాకుండా ప్రభుత్వమే దాడులు చేయిం చిందంటూ ప్రతిపక్ష నేతలు ఆరోపణలు చేయడం సరైంది కాదన్నారు. గత ప్రభుత్వం చేసిన అప్పులకు వడ్డీలు చెల్లిస్తూనే అధిక ఇబ్బందులను అధిగమిస్తూ అనేక సంక్షేమ పథకాలు అమలు చేయడం జరుగుతుంద న్నారు. అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వాన్ని బదనాం చేయడానికి ప్రతిపక్ష నేతలుచేస్తున్న ఆరోపణలు ప్రజలు గమనిస్తున్నారని అన్నా రు.గతప్రభుత్వంలో దళితున్ని ముఖ్యమంత్రి చేస్తానని,దళితులకు మూడుఎకరాల భూమి ఇస్తామని అనేక హామీలు ఇచ్చి నెరవేర్చని బిఆర్ఎస్ నాయకులు రెండున్నర సంవత్స రాల్లో రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న ప్రభుత్వాన్ని విమర్శించడం సరికాదన్నారు. అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధు పై చర్యలు తీసుకొని అతని సభ్యత్వాన్ని రద్దు చేసే వరకు ఉద్యమం చెస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, పట్టణ అధ్యక్షుడు అంబాటి కిషన్ రాజ్, జిల్లా అధికార ప్రతినిధి బెలిదె వెంకన్న, ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేపూరి వినోద్, మండల అధ్యక్షు లు జూలుకుంట్ల శిరీష్ రెడ్డి, చిర్రా నాగరాజు గౌడ్, నూకల ఐలయ్య, మహేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నీల రాజమ్మ గట్టయ్య, కౌన్సిలర్లు పొన్న రవి, హరినాథ్, సంపత్ రాజు, కోఆప్షన్ సభ్యులు బూర్ల లతా శంకర్, గన్ను నరసింహులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు జగదీశ్ చందర్ రెడ్డి, లింగాజీ, గడ్డమీది సురేష్, కోళ్ల రవి గౌడ్, గట్టు రమేష్, బూర్ల శంకర్, పెసరు సారయ్య, పొన్న రాజయ్య, రమేష్, కొలిపాక సతీష్, పోశాల కృష్ణమూర్తి, తోట సత్యం, మేకల మల్లేశం,జానీ బాబా, గుర్రం పాతి కుమార్, సింగపురం వెంకటయ్య, చేపూరి ప్రభాకర్, రాఘవరెడ్డి, ఇంద్రారెడ్డి, జీడి రమేష్, చింత ఎల్లయ్య,మామిండ్ల శ్రీనివాస్, స్వామినాయ క్, రాజయ్య,పాపయ్య, గట్టు కోటి, వెంకటేష్, వక్కల రాజు, శ్రీనివాస్, రాజు, నరసింహారెడ్డి, గూగులోతు ఉమ్ల నాయక్, రత్నాకర్ రెడ్డి, సుధాకర్, ఏలియ , శ్రీనివాస్,వెంకటేశ్వర్లు, రాజు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలు, నిమజ్జన కార్యక్రమాలకు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలి

## జిల్లా కలెక్టర్ కె. హరిత



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 08(జనంసాక్షి ):** వినాయక చవితి సందర్భంగా జిల్లాలో ఏర్పాటు చేసే వినాయక మండపాలు, నిమజ్జన కార్యక్రమాల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పటిష్టమైన బందోబస్తు, అవసరమైన అన్ని ముందస్తు ఏర్పాట్లు చేపట్టాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. మంగళ వారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయములోని సమావేశ మందిరములో వినాయక మండపాలు, నిమజ్జన కార్యక్రమాల ఏర్పాట్లపై అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశానికి ఎస్పీ నితిక పంత్, అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మార్మట్, అదనపు కలెక్టర్ రెవిన్యూ ఎం. డేవిడ్, కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ హర్ష చౌదరి, జిల్లా రెవెన్యూ అధికారి దాసరి వేణు, ఆసిఫాబాద్ రాజాశ్వ మండలాధికారి లోకేశ్వర రావ్ ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ జోస్తిన్ జోల్, తో కలిసి కలెక్టర్ కే హరిత సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వినాయక మండపాల వద్ద భద్రతా చర్యలను పకడ్బందీగా చేపట్టాలని, నిమజ్జనం జరిగే ప్రాంతాలను ముందుగానే గుర్తించి అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, తాగునీరు, విద్యుత్, పారిశుద్ధ్యం, అగ్నిమాపక, వైద్య సదుపాయాలను అందుబాటులో ఉంచాలని తెలిపారు. విద్యుత్ శాఖ అధికారులు మండపాలు, నిమజ్జన ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాకు సంబంధించి భద్రతా చర్యలు చేపట్టాలని, మున్సిపల్ అధికారులు పారిశుద్ధ్య ఏర్పాట్లు, మిషన్ భగీరథ అధికారులు తాగునీటి సౌకర్యం కల్పించాలని ఆదేశించారు. అగ్నిమాపక శాఖ, నీటిపారుదల శాఖ, పంచాయతీరాజ్ శాఖ అధికారులు తమ పరిధిలో అవసరమైన ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. నిమజ్జన ప్రదేశములో అవసరమైన ఏర్పట్లుచేపట్టాలని కాగజనగర్ ఆసిఫాబాద్ మున్సిపల్ పరిధిలోని వినాయక నిమర్జనం క్రెన్ లు అందుబాటులో ఉండేలా గజా ఇతగాళ్ళను ఉంచేలా చర్యలు తీసుకోవాలన్నారు. సోషల్ మీడియాలో వచ్చే ప్రచారాలపై అప్రమత్తంగా ఉండాలన్నారు. నిమజ్జన కార్యక్రమం ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో జరిగేలా అన్ని సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలు కూడా అధికారులకు సహకరించి నిబంధనలు పాటిస్తూ వినాయక నిమజ్జన కార్యక్రమాలను విజయవంతం చేయాలనీ కోరారు. ఈ సమీక్షా సమావేశంలో ఆసిఫాబాద్ కాగజనగర్ డిఎస్‌పిలు అశోక్ వహిదోద్దీన్ విద్యుత్ శాఖ ఎస్ ఈ ఉత్తమ్ ఝూడే డిపిఓ బిక్షపతి డిఎంహెచ్ ఒ నాగేంద్ర మున్సిపల్ కమిషనర్లు తిరుపతి అంజయ్య తహసీల్దార్లు మధుకర్ రియజ్ అలీ సంబంధిత శాఖలా అధికారులు పాల్గొన్నారు.



## మహిళా ఎమ్మెల్యేలపై దురుసుగా ప్రవర్తిస్తూ
# దుశ్శాసన పాలన సాగిస్తున్న సీఎం రేవంత్ : సుకినె రాజేశ్వరరావు



**దుగ్గొండి, సెప్టెంబర్ 8 (జనం సాక్షి)** :అసెంబ్లీకి వస్తున్న మహిళా శాసనసభ్యులను బిఆర్ఎస్ నాయకులను అడ్డుకొని మహిళా ఎమ్మెల్యేలపై దురుసుగా ప్రవర్తించి,దుర్యోధన, దుశ్శాశాస పాలన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ దుగ్గొండి మండల శాఖ అధ్యక్షులు సుకినే రాజేశ్వరరావు విమర్శించారు. మంగళవారం మండలంలోని గిర్ని బావిలో విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధకుడు తెలంగాణ రూపకర్త మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఇంటిని ఎర్రవల్లిలో కాంగ్రెస్ శ్రేణులు ముట్టడించి, బిఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఎమ్మెల్సీలను అసెంబ్లీకి రానీయకుండా పోలీసులను అడ్డం పెట్టుకొని నోటికొచ్చినట్టు మాట్లాడుతూ మహిళల పట్ల రాక్షస ప్రవర్తన చేస్తూ అరెస్టులు చేయడం చాలా బాధాకరం, అని సుఖినే రాజేశ్వరరావు అన్నారు. ఇది అప్రజాస్వామికం అమానుషం అని విమర్శించారు. తెలంగాణ ప్రజలు అన్ని గమనిస్తున్నారని సరైన సమయంలో సరైన విధంగా స్పందించి కాంగ్రెస్ పార్టీని కాంగ్రెస్ నాయకులను భూస్థాపితం చేసే రోజు దగ్గరలో ఉందని జోస్యం చెప్పారు. ప్రజా కంటకుడు హిట్లర్‌ను ఆదర్శంగా తీసుకొని పరిపాలన చేస్తున్న రేవంత్ రెడ్డికి హిట్లర్‌కు పట్టిన గతే పడుతుందనిఅన్నారు, ప్రజలు చూస్తూ ఊరుకోరు కాంగ్రెస్ నాయకులు పోలీసులను అడ్డుపెట్టుకొని బిఆర్ఎస్ నాయకుల మీద కేసులు పెట్టిన వెనుకకు తగ్గేది ఉండదని తెలిపారు. ప్రజాక్షేత్రంలో నిలబడి ప్రజల కొరకు ప్రతి ఒక్క బి ఆర్ ఎస్ నాయకుడు పోరాటం చేస్తారని పేర్కొన్నారు . మీరు ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు లేదంటే మిమ్మల్ని ఇంటికి పంపే వరకు ఈ పోరాటం ఆగదని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం అంతా కదిలిన ఎంతమంది గూండాలను తెచ్చుకున్న కేసీఆర్ తాకలేరని చెప్పారు., ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు అందరికీ తెలియజేసేది ఒక్కటే మీరు ప్రజలకు ఇచ్చినటువంటి, హామీలను నెరవేర్చండి. ప్రజాస్వామ్యం గురించి తెలుసుకోండి. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రజాప్రతినిధులను గౌరవించడం నేర్చుకోండి. ముఖ్యంగా మహిళల పట్ల ఎలా ప్రవర్తించాలో తెలుసుకోండి ఎలాగూ తెలంగాణలోని సబ్బండ వర్ణాలను అబద్దాలతో మోసం చేశారు ఇప్పుడు వాటి గురించి బి ఆర్ ఎస్ పార్టీ ప్రజల సాక్షిగా అసెంబ్లీలో నిలదీస్తారని భయంతో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు. మీరు ఎన్ని వేషాలు వేసిన ప్రజల దృష్టిని మళ్ళించలేరు మా మా నాయకుడు కేసీఆర్ గారి పట్ల మరియు మా పార్టీ నాయకుల పట్ల పోలీసులు ప్రవర్తించిన తీరు కాంగ్రెస్ పార్టీ గూండాలు ప్రవర్తించిన తీరును తీవ్రంగా ఖండించారు. అధికారం చేతిలో ఉంది కదా అని అప్రజా స్వామిక కార్యక్రమాలు చేస్తూ ఎమర్జెన్సీ ని తలపించేలా పరిపాలన చేస్తే చూస్తూ ఊరుకోం తెలంగాణలోని ప్రతి ఊరి నుండి ప్రతి గడప నుండి బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు ఒక సైన్యంలా బయలుదేరి ప్రజల పక్షాన నిలబడి ఎలాంటి పోరాటానికైనా సిద్ధంగా ఉంటామని దుగ్గొండి బీఆర్ఎస్ మండల కమిటీ అధ్యక్షులు సుకినే రాజేశ్వరరావు హెచ్చరించారు

# గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి
## ఎస్ఐ ప్రమోద్ కుమార్



**పెద్దవంగర సెప్టెంబర్ 08(జనం సాక్షి )** ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని మరియు నిర్వాహకులు చట్టపరమైన నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని ఎస్సై ప్రమోద్ కుమార్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్ ఆవరణలోని మండల యూత్ కు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ. తెలంగాణ పోలీస్ ద్వారా ఏర్పాటు చేసిన ఆన్లైన్ పోర్టల్లో ఇంటిమేషన్ ఫామ్స్ సబ్మిట్ చేయాలి. గణేష్ని ఆగమనానికి మరియు నిమజ్జనానికి పోయే సందర్భంలో ఎటువంటి పరిస్థితుల్లో డీజేలకు అనుమతి లేదని గణేష్ మండపాల వద్ద సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని.గణేష్ మండపం వద్ద ఏ సందర్భంలో అయినా కనీసం ముగ్గురు వ్యక్తులు ఉండాలని.గణేష్ మండపం వద్ద ఎలక్ట్రిసిటీ సంబంధించిన సమస్యలు రాకుండా విద్యుత్ శాఖ వారి అనుమతి తీసుకోవాలన్నారు .నిమజ్జనం ఊరేగింపు సందర్భంలో మద్యపానం సేవించి వాహనాలను నడపడం గాని, ఎలాంటి అల్లర్లకు పాల్పడ్డ కఠిన చర్యలు తప్పవని ఎస్ఐ ప్రమోద్ కుమార్ తెలిపారు.

# ఏటూరునాగారం జడ్పీహెచ్ఎస్ విద్యార్థులు బ్యాంక్ సందర్శన



**ఏటూరునాగారం, సెప్టెంబర్ 08(జనంసాక్షి)** స్థానిక పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జడ్పీహెచ్ఎస్) ఏటూరునాగారం ఎనిమిదవ తరగతి విద్యార్థులు మంగళవారం పాఠశాల సాంఘిక శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో స్థానిక స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) శాఖను సందర్శించారు. 'మనీ అండ్ బ్యాంకింగ్' (ద్రవ్యం – బ్యాంకింగ్) పాఠ్యాంశంలో భాగంగా బ్యాంక్ మేనేజర్ భాస్కర్ కి ముందస్తుగా రాసిన లేఖకు స్పందించి, అనుమతి ఇవ్వడంతో ఈ అధ్యయన సందర్శన రూపుదిద్దుకుంది. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు పి సాంబశివరావు నాయకత్వం వహించగా, ఇన్చార్జ్ ఉపాధ్యాయులు కె రాజన్న, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు వెంకటేశ్వర్లు, రవళిక, సూర్య, శోభ లతో పాటు శశి, రాజ్ కుమార్, చందర్ తదితరులు పాల్గొన్నారు. మొత్తం 22 మంది ఎనిమిదవ తరగతి విద్యార్థులు ఈ క్షేత్రస్థాయి పరిశీలనలో భాగస్వాములయ్యారు.

**బ్యాంకింగ్ వ్యవహారాలపై అవగాహన:**

ఈ సందర్శనలో భాగంగా బ్యాంక్ మేనేజర్ భాస్కర్ మరియు బ్యాంక్ సిబ్బంది విద్యార్థులకు వివిధ రకాల డిపాజిట్లు, విత్‌డ్రాయల్స్, ఖాతాల రకాలు (సేవింగ్స్ a కరెంటు అకౌంట్స్), చెక్కుల వినియోగం, డిజిటల్ బ్యాంకింగ్ మరియు ఎటిఎమ్ సేవల గురించి ప్రత్యక్షంగా వివరించారు.

ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు పి సాంబశివరావు మాట్లాడుతూ.. "పాఠ్యాంశాల్లోని సిద్ధాంత విజ్ఞానాన్ని విద్యార్థులు క్షేత్రస్థాయిలో ప్రత్యక్షంగా పరిశీలించినప్పుడే వారికి సమగ్ర అవగాహన లభిస్తుంది. డిజిటల్ యుగంలో ప్రతి విద్యార్థి ఆర్థిక విజ్ఞానాన్ని (ఫైనాన్సియల్ లీటరసీ) పెంపొందించుకోవడం ఎంతైనా అవసరం" అని తెలిపారు. పాఠశాల అభ్యర్థనను మన్నించి విద్యార్థులకు చక్కటి అవగాహన కల్పించిన ఎస్బీఐ మేనేజర్ భాస్కర్ కి, బ్యాంక్ సిబ్బందికి పాఠశాల యాజమాన్యం మరియు ఉపాధ్యాయ బృందం కృతజ్ఞత తెలిపారు.

# ఆర్థిక సహాయం అందజేసిన పిఎసిఎస్ డైరెక్టర్



**నర్సింహులపేట,సెప్టెంబర్ 08,(జనంసాక్షి)** మండల కేంద్రంలోసూరబోయినచంద్రమ్మ (70 ) సంవత్సరాలు పరమదించడంతో వారి కుటుంబ సభ్యులను మంగళవారం రోజున పి ఎస్ఎస్ డైరెక్టర్ పోలెపల్లి రజనీకాంత్ రెడ్డి,మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు కడుగుల రామకృష్ణ పరామర్శించారు.వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం అందజేశారు. అనంతరం పిఎసిఎస్ డైరెక్టర్ రజినీకాంత్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఆపద సమయంలో సమయంలో అండగా ఉంటుందని తెలిపారు.ఈకార్యక్రమంలో మండల సీనియర్ నాయకులు ఏరనాగి వెంకన్న,పార్టీ ప్రధాన కార్యదర్శి దోమల యాదగిరి,మాజీ ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు ఏరనాగి వెంకన్న,ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు నిమ్మల నరేష్ యాదవ్,బిఎల్ ఓ లెక్కల సంపత్ రెడ్డి,కొండ్రెడ్డి ప్రభాకర్ రెడ్డి,ఇట్టి వెంకట్ రెడ్డి,రావులయాకయ్య,ఈరగాని ఉమేష్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# నాయి బ్రాహ్మణ ములుగు జిల్లా నూతన కమిటీ ఎన్నిక



**ములుగు ప్రతినిధి,సెప్టెంబర్08(జనం సాక్షి):-** ములుగు జిల్లా కేంద్రంలో జిల్లా నాయి బ్రాహ్మణ అందరూ కలిసి ఏకగ్రీవంగా వేల్పుగొండ సతీష్‌ను జిల్లా అధ్యక్షుడిగా ఎన్నుకోవడం జరిగినది.జిల్లా ప్రధాన కార్యదర్శిగా తంగేళ్లపల్లి శ్రీనివాస్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా మురారి శ్రీకాంత్, జిల్లా ఉపాధ్యక్షులుగా మందాల సతీష్, జంపాల రవీందర్,జిల్లా కోశాధికారిగా నడిగోటి వేణు,జిల్లా కార్యదర్శిలుగా ఏం. శ్రీనివాస్ మరియు ఎస్. కర్ణాకర్ లను నియమించడం జరిగినది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నాయి బ్రాహ్మణ జనశక్తి సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పసుపు కుంట్ల వికాస్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఓ.రమేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు అన్నశీ మోహన్ కుమార్,గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు జితేందర్ నాయి రాష్ట్ర ఇంచార్జ్ సూరంపల్లి గణేష్, రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు నరసింహనాయి,గ్రేటర్ హైదరాబాద్ ఉపాధ్యక్షులు శివకుమార్, గ్రేటర్ హైదరాబాద్ జనరల్ సెక్రెటరీ ఆంజనేయులు, మేడ్చల్ జిల్లా అధ్యక్షులు మల్లేష్ నాయి హాజరైనారు.ఈ జిల్లా నూతన కమిటీని ఉద్దేశించి వికాస్ నాయి రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ రాష్ట్ర కమిటీలలో యువతకు ప్రాధాన్యం కల్పించాలని ఈ కమిటీలో ఎక్కువగా యువతకు అవకాశం కల్పించడం వల్ల కమ్యూనిటీ డెవలప్మెంట్ కు ఎంతో సహాయకంగా ఉంటుందని మాట్లాడడం జరిగింది ఐక్యంగా అందరూ కలిసి ముందుకు పోతూ నాయి బ్రాహ్మణుల అభివృద్ధికి తోడ్పడాలని పిలుపునివ్వడం జరిగింది.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనం పరిశీలన



**నర్సింహులపేట,సెప్టెంబర్ 08,(జనంసాక్షి):** నర్సింహులపేట మండల కేంద్రంలో నిర్మాణం జరుగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవనాన్ని అడిషనల్ కలెక్టర్ పురుషోత్తం మంగళవారం రోజున పరిశీలించారు. మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేసి ఇందిరమ్మ ఇల్లు పురోగతి గ్రామపంచాయతీ సమగ్ర అభివృద్ధి ప్రణాళిక నూతన చేయుట పెన్షన్లు కార్యక్రమాల పనుల పురోగతి గురించి సమీక్ష నిర్వహించారు అనంతరం సిబ్బందికి తగు సూచనలు సలహాలు జారీ చేశారు.ఈకార్యక్రమంలో ఎంపీడీవో రాంప్రసాద్,ఇంచార్జ్ ఎంపిఓ అశోక్ మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# మీ-సేవా కేంద్రాల్లో అధిక రుసుములు వసూలు చేస్తే కఠిన చర్యలు

- పౌరులకు పారదర్శకంగా, నిబంధనల ప్రకారం సేవలు అందించాలి
- అదనపు కలెక్టర్ (రెవెన్యూ) సిహెచ్ మహేందర్ జీ





**ములుగు ప్రతినిధి,సెప్టెంబర్ 08(జనంసాక్షి).** జిల్లాలోని మీ-సేవా కేంద్రాలు ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా ప్రజలకు పారదర్శకంగా, నాణ్యమైన సేవలను అందించాలని సిహెచ్ మహేందర్ జీ, అదనపు కలెక్టర్ (రెవెన్యూ), మీ-సేవా నిర్వాహకులతో నిర్వహించిన సమావేశంలో స్పష్టం చేశారు. మీ-సేవ సేవల పేరుతో ప్రభుత్వం నిర్ణయించిన రుసుముల కంటే అధికంగా వసూలు చేయడం, అనధికార మధ్యవర్తిత్వానికి పాల్పడటం, ప్రజల నుంచి అధిక మొత్తాలను వసూలు చేయడం వంటి చర్యలను ఇకపై ఏమాత్రం సహించబోమని ఆయన హెచ్చరించారు.

**ఫిర్యాదు వస్తే విచారణ -- నిరూపితమైతే శాశ్వత రద్దు:**

మీ-సేవా కేంద్రంపై అధిక రుసుముల వసూళ్లు లేదా ఇతర అక్రమ కార్యకలాపాలకు సంబంధించి ఫిర్యాదు అందిన వెంటనే విచారణ చేపడతామని అదనపు కలెక్టర్ (రెవెన్యూ), ములుగు తెలిపారు. విచారణ సమయంలో అవసరమైతే సంబంధిత కేంద్రాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తామని, ఆరోపణలు నిజమని తేలితే మీ-సేవా ఫ్రాంచైజీ/అనుమతిని శాశ్వతంగా రద్దు చేయడంతో పాటు వర్తించే చట్టపరమైన నిబంధనల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. మీ-సేవా కేంద్రాలు ప్రజలకు ప్రభుత్వ సేవలను సులభంగా, పారదర్శకంగా అందించేందుకు ఏర్పాటు చేసినవని, వాటి విశ్వసనీయతను కాపాడే బాధ్యత ప్రతి మీసేవ కేంద్ర నిర్వాహకుడి పై ఉందని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) తెలిపారు. ప్రజల పట్ల బాధ్యతతో, నిజాయితీతో, ప్రభుత్వ నిబంధనల ప్రకారం సేవలు అందించాలని వారు సూచించారు. మీసేవ కేంద్రాలను ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉండి ఎలక్ట్రానిక్స్ సర్వీస్ డెలివరీ (ఈఎస్డీ) గైడ్లైన్స్ ప్రకారం మీ సేవ కేంద్రాన్ని నడపవలనని సూచించారు. ప్రజలతో ప్రతి సందర్భంలోనూ మర్యాదపూర్వకంగా, సహనంతో మరియు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి అని సూచించారు. ప్రజల పట్ల దురుసు ప్రవర్తన లేదా అనుచిత ప్రవర్తనకు సంబంధించి పునరావృత ఫిర్యాదులు వచ్చినట్లయితే వాటిని తీవ్రంగా పరిగణించి, తగిన చర్యలు తీసుకోబడతాయి. మీసేవ కేంద్రాన్ని సాంకేతిక లేదా వ్యతిగతమైన కారణాల వలన తాత్కాలికంగా లేదా శాశ్వతంగా మూసివేయాల్సి వస్తే ముందస్తుగా జిల్లా పరిపాలనకు సమాచారం అందించాలి. ముందస్తు సమాచారం లేకుండా కేంద్రాలను మూసివేయడం తీవ్రంగా పరిగణించబడుతుందని అదనపు కలెక్టర్ ఆదేశించారు . మీసేవ మరియు ఆధార్ సెంటర్లో తప్పకుండా సిటిజెన్ చాప్టర్, భూభారతికి సంబంధించిన ఫ్లెక్సీలు, మీసేవ లోగో, మరియు తహసిల్దార్, ఈడీఎం, పరిష్కారం కాల్ సెంటర్ల యొక్క ఫోన్ నెంబర్లు తప్పనిసరిగా ఉండవలెనని అదనపు కలెక్టర్ ఆదేశించారు. కళ్యాణ లక్ష్మి, యుడిఐడి (సదరం), బర్త్ మరియు డెత్ సర్టిఫికెట్లు ఎలాంటి తప్పులు లేకుండా నమోదు చేయాలని మరియు మీసేవ ఆపరేటర్లు ప్రజల పట్ల సున్నితంగా ఉంటూ వారికి మీసేవ సర్వీసులను మరియు ఇతర అన్ని రకాల ఆన్లైన్ సేవలను అందించాలని ఆదేశించారు.

మీ సేవ విఎల్ఈ లు ఈఎస్డీ/మీ సేవ మార్గదర్శకాల ప్రకారం తమ కేంద్రాలను తప్పనిసరిగా నిర్వహించాలి. కేంద్రాల్లో క్రింది సౌకర్యాలు మరియు అంశాలు తప్పనిసరిగా ఉండేలా చూడాలి:

1.సిటిజన్ చార్టర్ / నూతన రేట్ చార్ట్ తప్పనిసరిగా ప్రదర్శించాలి.

2.మీ సేవ అధికారిక లోగోలు స్పష్టంగా కనిపించే విధంగా ఏర్పాటు చేయాలి.

3.భూభారతి ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలి.

4.కేంద్రంలో పవర్ బ్యాకప్ సౌకర్యం ఉండాలి.

5.ప్రజల సౌకర్యార్థం తగినన్ని కుర్చీలు మరియు త్రాగునీటి సౌకర్యం కల్పించాలి.

6.కేంద్రానికి సంబంధించిన నేమ్ బోర్డు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలి.

7.మీ సేవ కేంద్రాల్లో నిర్దేశించిన మీ సేవ ప్రత్యేక రంగులను మాత్రమే ఉపయోగించాలి.

8.పరిష్కారం కాల్ సెంటర్ 1100, సంబంధిత తహసీల్దార్ మరియు ఈడిఎం సంప్రదింపు నంబర్లను ప్రజలకు కనిపించే విధంగా ప్రదర్శించాలి.

9.కేంద్రంలో తగిన వేగంతో పనిచేసే బ్రాడ్‌బ్యాండ్ నెట్‌వర్క్ సౌకర్యం ఉండాలి.

అలాగే, అన్ని ఆధార్ కేంద్రాలు ప్రభుత్వ కార్యాలయ ప్రాంగణాల్లోనే నిర్వహించాలి అని అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో కలెక్టరేట్ సూపరిండెంట్ శివకుమార్, ఈ-డిస్ట్రిక్ట్ మేనేజర్ దేవేందర్ మరియు మీసేవ జిల్లా మేనేజర్ పోలోజు విజయ్ మరియు మీసేవ మరియు ఆధార్ సెంటర్ నిర్వాహకులు పాల్గొన్నారు.

# ఈనెల 10న చలో హైదరాబాద్



**వరంగల్ ఈస్ట్, సెప్టెంబర్ 08 (జనం సాక్షి)** రాష్ట్ర టి జి ఈ జాక్ పిలుపుమేరకు ఉద్యోగుల పెండింగ్ సమస్యల పరిష్కారం కోసం సెప్టెంబర్ 10న హైదరాబాద్లో నిర్వహించే "ఉద్యోగుల హక్కుల సాధన సభ "ను విజయ వంతం చేయాలని వరంగల్ జిల్లా టి జిఈ జాక్ చైర్మన్ గాజె వేణుగోపాల్ పిలుపునిచ్చారు. ఈరోజు వరంగల్ జిల్లా పరిధిలోని వివిధ శాఖాధిపతుల కార్యాలయంలను సందర్శించి, అధికారులను కలిసి ఉద్యోగుల తరలింపు పై చర్చించడం జరిగినది జిల్లాలోని ముఖ్య కార్యాలయములు కలెక్టర్ ఆఫీస్, డిఎంహెచ్వో,డిఇఓ, ఎంజీఎం, సహకార శాఖ, రిజిస్ట్రేషన్ శాఖ, ఐసిడిసి, ఖజానా కార్యాలయం తదితర కార్యాలయాల్లో తిరిగి ఉద్యోగులతో సమావేశమై చలో హైదరాబాద్ కార్యక్రమం గూర్చి ఉద్యోగులను సమాయత్తం చేయడం జరిగినది.తదంతనరం, టీఎన్జీవో భవన్లో నిర్వహించిన జిల్లా అత్యవసర కార్యవర్గ సమావేశంనకు హాజరై, ఉద్యోగుల అపరి ష్కృత సమస్యల కోసం నిర్వహించు ఉద్యోగుల హక్కుల సాధన సభ ను విజయవంతం చేయాలని అన్ని శాఖల నుంచి ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలి రావాలని ముఖ్యంగా కొన్ని ప్రచార మాధ్యమాల్లో వస్తున్నటువంటి, వదంతులను నమ్మకుండా ఉద్యోగుల హక్కుల సాధన సభయధావిధిగా కొనసాగుతుందని, పిఆర్సి అమలు,పెండింగ్ ఆర్డిఏలు విడుదల, ఉద్యోగుల పెండింగ్ బకాయిల విడుదల, ఈ హెచ్ఎస్ను పకడ్బందీగా అమలుపరచుట, పాత పెన్షన్ పునరుద్ధరించుట కోసం పెద్ద ఎత్తున సభను నిర్వహిస్తున్నామని కావున ఉద్యోగులు తమంతట తాముగా చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఇంకా ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా టీఎన్జీవోస్ యూనియన్ కార్యదర్శి పాలకుర్తి సదానందం, కోశాధికారి కిరణ్ కుమార్,సిటీ అధ్యక్షులు శంకేష్ రాజేష్, జిల్లా బాధ్యులు ఆనంద్, సతీష్, చిరంజీవి,గణేష్ సదానందం, నాగేశ్వరరావు, వంగ రవీందర్, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సాంబయ్య కార్యదర్శి భాను ప్రకాష్ కోశాధికారి ఉదయ్, పంచాయతీ కార్యదర్శులు,తదితర ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం



**స్టేషన్ ఘన్‌పూర్, సెప్టెంబర్ 08(జనం సాక్షి) :**చిల్పూర్ మండలంలోని ఫతేపూర్ గ్రామంలో గుగులోతు జగన్ తండ్రి లాలూ అనారోగ్య కారణం వలన మృతి చెందడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గుగులోతు లక్ష్మి ఊమ్ల నాయక్ మంగళవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి, వాట్సాప్ ద్వారా ఫతేపూర్ గ్రూపులో వసూలు చేసిన మొత్తం 6800 రూపాయల ఆర్థిక సాయం కుటుంబా నికి అందజేశారు. గ్రామ సర్పంచ్, దాతల చేతుల మీదుగా వారి కుటుంబానికి అందజే యడం జరిగింది.సహాయం చేసిన ప్రతి ఒక్కరికి సర్పంచ్ పేరు పేరున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గుగులోతు మోతిలాల్(సీడ్), బాపునాయక్, సంతోష్, వినయ్ కుమార్, పాండు తదితరులు పాల్గొ న్నారు.

# ఎమ్మెల్సీ తాతా మధు సభ్యత్వాన్ని రద్దు చేయాలి



**నర్సింహులపేట, సెప్టెంబర్ 08: (జనంసాక్షి)** అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై బిఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మంగళవారం రోజున అంబేద్కర్ విగ్రహం వద్ద తాతా మధు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం మాజీ మండల అధ్యక్షుడు జినుకల రమేష్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యానికి ప్రత్యేకతగా ఉన్న స్పీకర్‌ను అవమానించేలా అసభ్య పదజాలంతో మాట్లాడడం ఖండించాల్సిన చర్య అని విమర్శించారు. ఈ కార్యక్రమంలో సమన్వయ కమిటీ చైర్మన్ దసరా నాయక్ , సోషల్ మీడియా కన్వీనర్ చెర్ర సతీష్, డోర్నకల్ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి అనిల్ కుమార్ యాదవ్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నిమ్మల శ్రీనివాస్ యాదవ్, కౌసల్యదేవిపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు గడ్డి వెంకట్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు,అనుబంధ సంఘాల యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ కోతలతో ఇబ్బంది పడుతున్న ప్రజలు

## తెలంగాణ రైతు సంఘం ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత



**స్టేషన్ ఘన్ పూర్,సెప్టెంబర్ 08 (జనంసాక్షి ):** చిల్పూర్ మండలంలో విద్యుత్ కోతలతో రైతులు,ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని విద్యుత్ కోతలులేకుండా వెంటనే సమస్యలు పరిష్కరించాలని తెలంగాణ రైతు సంఘం (ఏఐకేఎస్) ఆధ్వర్యంలో విద్యుత్ ఏఈ కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తెలంగాణ రైతు సంఘం(ఏఐకేఎస్) మండల మండల అధ్యక్షుడు ఊరడి లింగయ్య, కార్య దర్శి పురామని శ్రవణ్ మాట్లాడుతూ చిల్పూ ర్ మండల వ్యాప్తంగా గత కొంత కాలంగా విద్యుత్ కోతలు తీవ్రమయ్యాయని, దీనివల్ల రైతులు, సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలో విద్యుత్ అస్తవ్యస్తంగా వస్తూ పోతూ ఉండడం వల్ల రైతుల మోటార్ స్టార్ట ర్లు కాలిపోతున్నాయని అన్నారు. ప్రతి రోజు సాయంత్రం వేళలో గంటల తరబడి కరెంటు తీసేయడం వల్ల విద్యార్థుల చదువులకు, ఇళ్లలో మహిళలు, వృద్ధులకు తీవ్ర ఇబ్బంది కలుగుతోంది ఈ ఏడాది వర్షాలు లేక రైతులు బోర్లపైనే ఆధారపడి పంటలు వేశారు. సరైన కరెంటు లేకపోతే పంటలు ఎండిపోయి రైతు లు మరింత అప్పులపాలవుతారు కాబట్టి విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి చిల్పూర్ మండలంలోని అన్ని గ్రామాలకు నాణ్యమైన 24 గంటల నిరంతర విద్యుత్ సరఫరా చేయాలని కోరారు. లేని పక్షంలో రైతులను కూడగట్టి సబ్-స్టేషన్ ముందు ధర్నా చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తూరి చంద్రమౌళి,పోలుశ్రీనివాస్,కండ్లకోలు ప్రవీణ్, గుండబోయిన సదానందం, అపారదా పు రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వరంగల్ జిల్లా స్థాయి సైన్స్ డ్రామా పోటీలు

## ప్రథమ బహుమతి సాధించిన లక్ష్మీపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల



**ఖిలా వరంగల్, సెప్టెంబర్ 08 (జనం సాక్షి )** సదరన్ ఇండియా సైన్స్ డ్రామా ఫెస్టివల్ – 2026లో భాగంగా వరంగల్ జిల్లా స్థాయి సైన్స్ డ్రామా పోటీలు మంగళవారం శంభునిపేట ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో వైభవంగా నిర్వహించారు.జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ పోటీలకు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల నుండి 17 బృందాలు హాజరై వైవిధ్యం గల వివిధ నాటకాలను ప్రదర్శించి తమ ప్రతిభను చాటాయి.ఈ సందర్భంగా ముగింపు కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా విద్యాశాఖ అధికారి రంగయ్య నాయుడు మాట్లాడుతూ "సమాజంలో ఉన్న మూఢనమ్మకాలు, మాయ మంత్రాలు నమ్మి మోసపోకుండా విద్యార్థులు శాస్త్రీయ దృక్పథాన్ని కలిగి ఉండాలని" అన్నారు. కమ్యూనిటీ మొబిలైజింగ్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్ మాట్లాడుతూ "విద్యార్థులలో శాస్త్రీయ స్పృహ, సృజనాత్మకత పెంపొందించడమే లక్ష్యంగా ఈ పోటీలను ప్రతి సంవత్సరం నిర్వహిస్తారు. విద్యార్థులలో సైన్స్ కు సంబంధించిన జ్ఞానాన్ని, విలువలను పెంపొందింప చేయడానికి సైన్స్ డ్రామా అనేది ఒక అద్భుతమైన అభ్యసన పద్ధతి" అని తెలియజేశారు. ఈ పోటీల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన లక్ష్మీపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థుల బృందం ప్రథమ బహుమతి సాధించింది. ఈ బృందం సెప్టెంబర్ 25, 26 న, హైదరాబాద్‌లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. కాగా జడ్పీ.హెచ్.ఎస్ మామునూర్ క్యాంపు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ద్వితీయ స్థానం, చెన్నారావుపేట కేజీబీవీ తృతీయ స్థానం పొందింది. వీటితోపాటుగా ఉత్తమ నటన కు గాను జడ్పీ.హెచ్.ఎస్ మామునూర్ పాఠశాలకు చెందిన ఎండీ సన, జడ్పీ.హెచ్.ఎస్ కొలంపల్లి కి చెందిన ఎల్ అక్షయ లు గెలుచుకోగా, ఉత్తమ డైరెక్టర్ గా పనమౌంట్ పాఠశాల కు చెందిన ఉపాధ్యాయురాలు ఎస్. సుజాత, ఉత్తమ స్క్రిప్ట్ రైటర్ గా అమీనాబాద్ మోడల్ పాఠశాల కు చెందిన ఉపాధ్యాయుడు ఎస్ మహేందర్ గెలుచుకున్నారు. ఈ కార్యక్రమాన్ని జిల్లా సైన్స్ అధికారి పి. సురేష్ బాబు పర్యవేక్షించగా, న్యాయనిర్ణేతలుగా రిటైర్డ్ ఉపాధ్యాయులు, కళాకారులు రెహమాన్ మరియు భౌతిక శాస్త్ర ఫోరం అధ్యక్షులు కృష్ణమూర్తి వ్యవహరించారు. జిల్లా సైన్స్ రిసోర్స్ గ్రూప్ సభ్యులు కృష్ణారెడ్డి, వాసుదేవరెడ్డి, శ్రవణ్, పరమేశ్వర్ మరియు తదితరులు కార్యక్రమాన్ని ఆసక్తికరంగా అత్యంత అద్భుతంగా నిర్వహించారు. జిల్లాలోని వివిధ మండలాల పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి



**నర్సింహులపేట,సెప్టెంబర్ 08, (జనంసాక్షి)** నర్సింహులపేట జిల్లా పరిషత్ పాఠశాలలో టీజీ ఈజెఏసి ఆధ్వర్యంలో ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలుకై చలో హైదరాబాదును విజయవంతం చేయాలని ఆసంఘం నాయకులు మంగళవారం పిలుపునిచ్చారు.భోజన విరామ సమయంలో జిల్లా పరిషత్ పాఠశాలలో గోడపత్రిక ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా జిల్లా నాయకుడు విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. సెప్టెంబర్ 10న ఎల్బీ స్టేడియంలో నిర్వహించే చలో హైదరాబాద్ ధర్నాకు ఉద్యోగ, ఉపాధ్యాయులు హాజరై విజయవంతం చేయాలని కోరారు.సిపిఎస్ రద్దుచేసి ఓపిఎస్ ను అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంశ్రీశీ టీజీ జెఏసి మండల నాయకులు క్రాంతి కుమార్,వెంకటేశ్వర్లు,సాయిలు, రాజు, మోహన్, యాకయ్య శేఖర్,జయపాల్,ప్రియాంక, రాగిని తదితరులు పాల్గొన్నారు.


# ప్లాస్టిక్ క్లీన్ డ్రైవ్" వన్యప్రాణుల రక్షణకే ప్రాధాన్యమన్నఅధికారులు



**సిర్పూర్ టి, సెప్టెంబర్ 08,(జనంసాక్షి):** సిర్పూర్ రేంజ్ అటవీ ప్రాంతాన్ని ప్లాస్టిక్ రహితంగా మార్చేందుకు అటవీ శాఖ నడుం బిగించింది. మంగళవారం ఇటిక్యాల పహాడ్ అటవీ పరిధిలో ప్లాస్టిక్ వ్యర్థాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. మండల కేంద్రం నుండి ఇటిక్యాల పహాడ్‌కు వెళ్లే రహదారి ఇరువైపులా, ప్రయాణికులు పడేసిన ప్లాస్టిక్ బాటిళ్లు కవర్లను అటవీ సిబ్బంది పూర్తిగా తొలగించారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ. ఈ అటవీ ప్రాంతంలో పులులతో పాటు అనేక రకాల వన్యప్రాణులు నిరంతరం సంచరిస్తుంటాయని తెలిపారు. ప్రయాణికులు పడేసే ప్లాస్టిక్ వ్యర్థాలను వన్యప్రాణులు, ఆహారంగా తినడం వల్ల వాటి ప్రాణాలకే ముప్పు ఏర్పడే ప్రమాదం ఉందని, ఆందోళన వ్యక్తం చేశారు. అంతేకాకుండా, ప్లాస్టిక్ పర్యావరణాన్ని కలుషితం చేసి భావితరాలకు తీవ్ర నష్టం కలిగిస్తుందని హెచ్చరించారు. కావున అటవీ ప్రాంతాల్లో ప్రయాణించే వారు ఎవరూ ప్లాస్టిక్ వ్యర్థాలను రోడ్లపై పడవేయవద్దని, ప్లాస్టిక్ వినియోగాన్ని సాధ్యమైనంత వరకు తగ్గించి, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. అడవులను, వన్యప్రాణులను కాపాడుకోవడం ఒక్క అటవీ శాఖ బాధ్యత మాత్రమే కాదు మనందరి సామాజిక బాధ్యత అని కార్యక్రమములో పాల్గొన్న అదికారులు అటవీ శాఖ సిబ్బంది పిలుపునిచ్చారు.

# దళితులంటేనే బీఆర్ఎస్, కేసీఆర్‌కు పడదు

## కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గట్టు మల్లేష్



**బెల్లంపల్లి, సెప్టెంబర్ 8 (జనంసాక్షి)** దళితులంటేనే బీఆర్ఎస్ పార్టీకి, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్‌కు పడదని నెన్నెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గట్టు మల్లేష్ ఆరోపించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. దళితుడినే తొలి ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పి కేసీఆర్ దళితులను మోసం చేసి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. అలాగే దళితులకు మూడెకరాల భూమి ఇస్తామని హామీ ఇచ్చి అమలు చేయకుండా మోసం చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం దళితులకు ప్రాధాన్యం ఇస్తుండటాన్ని కేసీఆర్ జీర్ణించుకోలేకపోతున్నారని మల్లేష్ అన్నారు. దళిత సామాజిక వర్గానికి చెందిన భట్టి విక్రమార్కను ఉప ముఖ్యమంత్రిగా, గడ్డం ప్రసాద్‌కుమార్‌ను శాసనసభ స్పీకర్‌గా నియమించడాన్ని ప్రస్తావిస్తూ.. వారి ముందు నిలబడలేక కేసీఆర్ అసెంబ్లీకి రావడం లేదని విమర్శించారు. బీఆర్ఎస్ పార్టీకి దళితులను అవమానించడం అలవాటుగా మారిందని మండిపడ్డారు. శాసనసభ స్పీకర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్‌పై చర్యలు తీసుకోవాలని, ఆయనను ఎమ్మెల్సీ పదవి నుంచి తొలగించడంతో పాటు బీఆర్ఎస్ పార్టీ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. బాధ్యతాయుతమైన ప్రజాప్రతినిధి హోదాలో ఉండి బాధ్యతారాహిత్యంగా వ్యవహరించడం సరికాదన్నారు. తాతా మధుసూదన్ చేసిన వ్యాఖ్యలపై కేసీఆర్ బేషరతుగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వ్యవహరించిన తీరు కూడా సరిగా లేదని, ప్రజాప్రతినిధులుగా వారు బాధ్యతగా వ్యవహరించాలని గట్టు మల్లేష్ సూచించారు.

# గ్రామ సభలో గ్రామ అభివృద్ధిపై చర్చ



**కౌటాల సెప్టెంబర్ 08 జనం సాక్షి**
గ్రామ అభివృద్ధి లో భాగంగా ప్రజల సలహా సూచనల మేరకు మంగళవారం శిర్ష గ్రామ పంచాయతిలో గ్రామ సభ నిర్వహించారు. గ్రామంలోని ప్రజా సమస్యలు సర్పంచ్, అధికారుల దృష్టికి తీసుకొచ్చారు.సభలో సమస్యలు నోట్ చేసుకొని వాటికీ పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి ప్రతి ఒక్కరు సహకరించాలని, ప్రభుత్వ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సభకు సర్పంచ్ గాండ్ల మల్లేష్, కార్యదర్శి ఆశీఫ్ అలీ,అగ్రికల్చర్ ఏ ఈ ఓ సాగర్, వెటర్నరీ వైద్యురాలు అంజలి,వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన మేయర్




**శ్రీరాంపూర్(జనంసాక్షి):** మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 31వ డివిజన్ శ్రీరాంపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ప్రభుత్వం,హరే కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు అందిస్తున్న అల్పాహార పంపిణీ కార్యక్రమాన్ని మేయర్ దర్ని మధుకర్,స్థానిక కార్పొరేటర్ తాళ్ళ సంపత్ రెడ్డితో కలిసి మంగళవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ మంచిర్యాల శాసన సభ్యులు ప్రేమ్ సాగర్ రావు ప్రత్యేక కృషి ఫలితంగా నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్రంలోనే నాల్గవ సెంట్రలైజ్డ్ కిచెన్ ఏర్పాటు కావడం ఎంతో సంతోషకరమైన విషయమని పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థులకు పౌష్టికాహారంతో కూడిన అల్పాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యం మెరుగుపడటంతో పాటు,విద్యాభ్యాసంపై కూడా సానుకూల ప్రభావం చూపుతుందని అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతుల కల్పన,విద్యార్థుల సంక్షేమం కోసం తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు. విద్యార్థుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ఇలాంటి కార్యక్రమాన్ని అమలు చేస్తున్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి, హరే కృష్ణ ఫౌండేషన్‌కు, ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావుకి మేయర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం అమలుకు ఏర్పాట్లు చేయాలి

## రాష్ట్ర ప్రణాళికా శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 08(జనంసాక్షి ):** రాష్ట్రంలో రేషన్ కార్డు కలిగిన కుటుంబానికి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసే ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం అమలుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని రాష్ట్ర ప్రణాళికా శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్ అన్నారు. మంగళవారం హైదరాబాద్ నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, అధికారులతో పథకం అమలుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రణాళికా శాఖ కార్యదర్శి మాట్లాడుతూ అర్హత గల ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకాన్ని అమలు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. రాష్ట్రంలోని 1 కోటి 6 లక్షల కుటుంబాల వారికి రాష్ట్ర ప్రభుత్వం త్వరలో ఇందిరమ్మ కుటుంబ జీవిత భీమా పథకం అమలు చేస్తుందని, ఇందుకుగాను జిల్లాలలో విధి విధానాలు రూపొందించుకోవాలని తెలిపారు. జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో గల వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ కె.హరిత హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అమలు చేసే ఇందిరమ్మ కుటుంబ జీవన భీమా పథకం అమలు కొరకు ప్రభుత్వ ఆదేశాల ప్రకారం విధి విధానాలు రూపొందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కమిటీ మారింది.. ఫోర్జరీ సంగతేంటి?

ఫోర్జరీ జరిగిందని తేలితే బాధ్యులపై చర్యలు ఎవరు తీసుకుంటారు? అన్నదే ఇప్పుడు స్థానికుల ప్రశ్న. కమిటీ మార్పుతో ఫోర్జరీ ఆరోపణలు మాయమయ్యేవి కావని, వాటిపై విచారణ జరిపి నిజానిజాలు తేల్చాలని వారు డిమాండ్ చేస్తున్నారు.

**భార్య సర్పంచ్.. భర్త పెత్తనం ఎందుకు?**

మేడిపల్లి పంచాయతీలో మరో అంశం కూడా తీవ్ర చర్చకు దారితీస్తోంది. సర్పంచ్‌గా భార్య ఉండగా.. పంచాయతీ వ్యవహారాల్లో భర్త పెత్తనం ఏమిటి? అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. పనుల నిర్వహణ, అధికారులతో వ్యవహారాలు, బిల్లులు తదితర విషయాల్లో సర్పంచ్ భర్త జోక్యం చేసుకుంటున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. పంచాయతీకి ఎన్నికైన ప్రజాప్రతినిధి ఎవరు? నిర్ణయాలు తీసుకునే అధికారం ఎవరికి ఉంది? అనే విషయాల్లో అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉంది. అయితే ఈ ఆరోపణల్లో వాస్తవమెంత అన్నది అధికారిక విచారణలో తేలాల్సిన అంశం. ఆరోపణలు ఎదుర్కొంటున్న వారి వివరణ కూడా వెలుగులోకి రావాల్సి ఉంది. ఫిర్యాదులు చేసినా.. అధికారులు ఎందుకు స్పందించరు? మేడిపల్లి వ్యవహారంపై స్థానికులు సంబంధిత అధికారులకు, ఐటీడీఏ పీఓకు ఫిర్యాదు చేసినట్లు చెబుతున్నారు. ఫోర్జరీ సంతకాలు, పనుల నిర్వహణ, విడిసి వ్యవహారం తదితర అంశాలపై ఫిర్యాదులు చేసినా ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు లేకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫిర్యాదులపై విచారణ జరిపి ఆరోపణలు నిజమా? నిరాధారమా? అన్నది తేల్చడం అధికారుల బాధ్యత. చర్యలు తీసుకోకపోవడం ద్వారా ఆరోపణలకు బలం చేకూరుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**ఇకనైనా విచారణ జరిపేదెప్పుడు?**

రూ.37 లక్షల పనుల వ్యవహారం, ఫోర్జరీ సంతకాల ఆరోపణలు, వీడీసీ కమిటీ వ్యవహారం, సర్పంచ్ భర్త పెత్తనంపై వస్తున్న ఆరోపణలు.. అన్నింటిపైనా సమగ్ర విచారణ జరపాల్సిన అవసరం ఉంది. పంచాయతీ తీర్మానాలు, గ్రామసభ రికార్డులు, వీడీసీలకి సంబంధించిన పత్రాలు, వర్క్ ఆర్డర్లు, బిల్లులు, చెల్లింపుల వివరాలు, కొలత పుస్తకాలు, సంతకాలున్న పత్రాలను పరిశీలిస్తే వాస్తవాలు బయటపడే అవకాశం ఉంది. పనులు నిలిపేశారు.. కమిటీ మార్చారు.. కానీ ఆరోపణలకు మాత్రం సమాధానం దొరకలేదు. ఫోర్జరీ జరిగిందా? జరిగితే ఎవరు చేశారు? రూ.37 లక్షల పనుల వెనుక అసలు వ్యవహారం ఏమిటి? పంచాయతీలో భర్త పెత్తనం ఎందుకు సాగింది? ఫిర్యాదులు అందినా అధికారులు ఎందుకు స్పందించలేదు? అన్న ప్రశ్నలకు ఇకనైనా సమాధానం రావాలని మేడిపల్లి గ్రామస్తులు కోరుతున్నారు. కమిటీ మార్పు కాదు.. ఆరోపణలపై విచారణే అసలు పరిష్కారం అని స్థానికులు స్పష్టం చేస్తున్నారు.

## విద్యార్థుల భవిష్యత్తుకు హీరో సంజోష్ భరోసా

ఉపాధి కోసం శిక్షణా కేంద్రాల ఏర్పాటుకు తన వంతు సహకారం అందిస్తామన్నారు.

**53 మందికి కంటి అద్దాలు.. ఉపాధికి ప్రోత్సాహం**

సాయిబాబా ఆలయ ఆవరణలో ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు చేయించుకున్న 53 మంది లబ్ధిదారులకు ఆలయ చైర్మన్ పెంద్యాల ప్రభాకర్‌తో కలిసి హీరో సంజోష్ ఉచిత కంటి అద్దాలను అందజేశారు. అనంతరం ఆలయంలో కొనసాగుతున్న మగ్గం శిక్షణా కేంద్రాన్ని సందర్శించి మహిళలను అభినందించారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు అవసరమైన మగ్గం స్టాండ్లను అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఐ కోచింగ్ ట్రైనర్ దివ్య, కళాశాలల అధ్యాపకులు, స్థానిక నాయకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో వినాయక చవితి ఉత్సవాలు నిర్వహించాలి

**శ్రీరాంపూర్(జనంసాక్షి):** నిబంధనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో ఉత్సాహంగా గణేష్ ఉత్సవాలను వేడుకలను జరుపుకోవాలని శ్రీరాంపూర్ సిఐ అశోక్ గణేష్ మండళ్ల నిర్వాహకులను కోరారు.గణేష్ నవరాత్రి ఉత్సవాల సందర్భంగా మంగళవారం శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో గణేశ్ మండళ్ల నిర్వాహకులతో సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపతి మంటపాల ఏర్పాటుకు నిర్వాహకులు అనుమతులు తీసుకోవాలని కోరారు.మండపాల వద్ద సీసీటీవీ కెమెరాలు ఫైర్,ఎలక్ట్రిసిటీ తగిన జాగ్రత్తలతో మండపాలను ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.రాత్రి 10 గంటల తరువాత ఎలాంటి సౌండ్ పొల్యూషన్ ఉండదొద్దన్నారు.పెద్ద మండపల వద్ద భక్తులు ఎక్కువగా వచ్చే అవకాశం ఉన్నప్పుడు క్యూ లైన్లు పెట్టి బారికేడింగ్ చేయాలన్నారు.తొమ్మిది రోజుల పాటు నిర్వాహకులు టైమింగ్స్ ని తప్పకుండ పాటించాలన్నారు. పోలీసుసిబ్బంది ఉత్సవాల విజయవంతంగా నిర్వహణకు పూర్తి సహకారం అందిస్తారని, అదే సందేశాన్ని ఉత్సవ కమిటీలు ప్రజలకు చేరవేసి అందరూ కలిసి సంతోషకరమైన వాతావరణంలో వినాయక చవితి వేడుకలను నిర్వహించాలని సిఐ కోరారు.

## మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మరో వైద్యుడిని వెంటనే యమించాలి

వస్తుండటంతో వృద్ధులు, చిన్నపిల్లలు, గర్భిణులు, అనారోగ్యంతో బాధపడుతున్న వారు తీవ్ర అవస్థలు పడుతున్నారని అన్నారు.

**వైద్యురాలుపై పెరుగుతున్న పని భారం**

రోజుకు 150 మంది వరకు రోగులను ఒక్క వైద్యురాలు పరీక్షించాల్సి రావడంతో ప్రతి రోగికి అవసరమైనంత సమయం కేటాయించడం సాధ్యం కావడం లేదు,రోగుల సంఖ్య ఎక్కువగా ఉండటంతో వైద్య పరీక్షలు, రోగ నిర్ధారణ, మందుల సూచనలు, ఫాలోఅప్ వంటి సేవలపై తీవ్ర ఒత్తిడి ఏర్పడుతోంది,అత్యవసర పరిస్థితుల్లో వచ్చే రోగులకు కూడా వెంటనే వైద్య సేవలు అందించడంలో ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉంటుందని తెలిపారు.

పీహెచ్‌సీకి వచ్చిన తర్వాత రిజిస్ట్రేషన్, వైద్యుడి పరీక్ష, మందుల కోసం రోగులు ఎక్కువ సమయం వేచి చూడాల్సి వస్తోంది,దూర గ్రామాల నుంచి ఉదయాన్నే బయలుదేరి ఆసుపత్రికి చేరుకున్న రోగులు కూడా వైద్యుడి కోసం ఎక్కువసేపు నిరీక్షించాల్సి వస్తోంది,దీంతో రోజువారీ కూలీ పనులకు వెళ్లే పేద కుటుంబాలపై కూడా ఆర్థిక భారం పడుతోంది. వృద్ధులు, మహిళలు, చిన్నారులకు మరింత ఇబ్బంది, వృద్ధులు, గర్భిణులు, చిన్నారులు, దీర్ఘకాలిక అనారోగ్యంతో బాధపడుతున్న రోగులు ఎక్కువసేపు వేచి ఉండాల్సి రావడం ఆందోళన కలిగిస్తోంది,అనారోగ్యంతో ఉన్న సమయంలో గంటల తరబడి ఆసుపత్రిలో కూర్చోవాల్సి రావడం వల్ల వారి ఆరోగ్య పరిస్థితి మరింత ఇబ్బందికరంగా మారే అవకాశం ఉందని అన్నారు.

**గ్రామీణ ప్రజలకు పీహెచ్‌సీనే ప్రధాన ఆధారం**

మహాముత్తారం మండలంలోని మారుమూల గ్రామాల ప్రజలకు ప్రాథమిక వైద్యం కోసం ఈ పీహెచ్‌సీ కీలకమైన కేంద్రంగా ఉంది,పేద, మధ్యతరగతి కుటుంబాలకు ప్రతి చిన్న అనారోగ్యానికి ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లడం ఆర్థికంగా భారంగా మారుతోంది,అందుకే పీహెచ్‌సీలోనే మెరుగైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలని ప్రజలు కోరుతున్నారని అన్నారు. ప్రజల ఆరోగ్య అవసరాలను దృష్టిలో ఉంచుకుని మహాముత్తారం పీహెచ్‌సీకి వెంటనే మరో వైద్యుడిని నియమించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నట్లు తెలిపారు.రోగుల సంఖ్యకు అనుగుణంగా వైద్య సిబ్బంది, నర్సింగ్ సిబ్బంది, ఇతర అవసరమైన సిబ్బందిని కూడా పెంచాలని కోరారు. ప్రతిరోజూ 150 మంది వరకు రోగులు వచ్చే ఆసుపత్రిలో ఒక్క వైద్యురాలు తోనే సేవలు కొనసాగించడం వల్ల రోగులకు నాణ్యమైన వైద్యం అందడమే కాకుండా, ఉన్న వైద్యురాలుపై కూడా తీవ్ర పని ఒత్తిడి ఏర్పడుతోంది,కాబట్టి జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు ఈ సమస్యను అత్యవసరంగా పరిగణించి అదనపు వైద్యుడిని కేటాయించాలని తెలిపారు.ప్రజల ఆరోగ్యం విషయం లో నిర్లక్ష్యం వద్దు,రోగుల సంఖ్యకు అనుగుణంగా వైద్య సిబ్బందిని పెంచి, మహాముత్తారం పీహెచ్‌సీకి మరో వైద్యుడిని వెంటనే నియమించాలి,అని మండల ప్రజలు కోరుతున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో జేఏసీ జిల్లా కో-కన్వీనర్ రామగిరి రాజు,మండల కన్వీనర్ లింగమళ్ళ సదవలిరావ్, పాల్గొన్నారు.

## షెడ్యూల్డ్ కులముల అభ్యర్థుల కొరకు స్వయం ఉపాధి అవకాశాల కల్పనకు చర్యలు

**జిల్లా కలెక్టర్ కె.హరిత**



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 08(జనంసాక్షి ):** జిల్లాలోని షెడ్యూల్డ్ కులములకు చెందిన అభ్యర్థులలో అర్హులైన వారికి స్వయం ఉపాధి అవకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని సమీకృత జిల్లా కలెక్టరేట్ భవన సముదాయంలో 2025- 26 సంవత్సర షెడ్యూల్డ్ కులాల అభ్యర్థులకు స్వయం ఉపాధి పథకం క్రింద ఆర్థిక పురోగతిపై నిర్వహించిన జిల్లా స్థాయి కమిటీ సమావేశానికి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) యువరాజ్ మర్మాట్ తో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2025- 26 ఆర్థిక సంవత్సరంలో షెడ్యూల్డ్ కులాల అభ్యర్థులకు స్వయం ఉపాధి పథకం క్రింద మంజూరైన యూనిట్లను అర్హులైన అభ్యర్థులకు అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. వారి ఆర్థిక పురోగతిని పెంపొందించే లక్ష్యంతో పథకాలను అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో షెడ్యూల్డ్ కులాల సహకార సంస్థ కార్యనిర్వాహక సంచాలకులు సురేష్ కుమార్, షెడ్యూల్డ్ కులముల అభివృద్ధి అధికారి ఎం. అశోక్, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ జనార్ధన్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మసూద్ అలీ, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట ఆడుతున్న ఏడుగురు అరెస్టు

**రెబ్బెన, సెప్టెంబర్08 (జనం సాక్షి):** రెబ్బెన మండలంలోని ఎన్టీఆర్ నగర్ కాలనీ పరిసరాల్లో పేకాట ఆడుతున్న ఏడుగురిని మంగళవారం తెల్లవారుజామున పోలీసులు పట్టుకున్నారు. విశ్వసనీయ సమాచారం మేరకు ఎస్సై వెంకటకృష్ణ ఆధ్వర్యంలో పోలీసులు సుమారు 3 గంటల సమయంలో అక్కడ తనిఖీలు చేపట్టారు. పేకాట ఆడుతున్న బొంగని నాగభూషణం, అజ్మీరా లాల్‌సింగ్, అజ్మీరా విజయ్, అవదాపు గోపి, పరువెల్లి నర్సింగారావు, జైస్వాల్ మనీష్, ఈస్లావత్ ప్రకాష్‌లను అదుపులోకి తీసుకుని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. వారి వద్ద నుంచి రూ.1,330 నగదును స్వాధీనం చేసుకున్నట్లు ఎస్సై తెలిపారు. పేకాట, బెట్టింగ్ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## అభివృద్ధి చేయలేక ప్రతిపక్షాలపై విమర్శలా?

**పెంచికల్ పేట్ సెప్టెంబర్ 8,(జనంసాక్షి) :** మా నాయకుడు కోనేరు కోనప్పను విమర్శిస్తే సహించేది లేదని పెంచికల్‌పేట్ మండల బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ నాయకులను హెచ్చరించారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు ఈ సందర్భంగా బీఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. బీఆర్ఎస్ పార్టీ అధినేత కేసీఆర్ ఆశీర్వాదంతో, కోనప్ప సహకారంతో ఎమ్మెల్సీ పదవి పొందిన దండే విఠల్ కోనప్పను, బీఆర్ఎస్ నాయకులను విమర్శించడం సరికాదన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయడంలో విఫలమైందని, గత ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలకు కోతలు విధిస్తూ ముఖ్యంగా రైతులను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. తన అక్రమ వ్యాపారాలకోసం అధికారం కోల్పోయిన వెంటనే పార్టీ మారిన నాయకుడు సముద్రాల రాజన్న అని వారు విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో బీఆర్ఎస్ నుంచి తన భార్యను జడ్పీటీసీగా గెలిపిస్తే.... మండలానికి, మండలంలోని గ్రామాలకు చేసిన అభివృద్ధి ఏమిటో ప్రజలకు వివరించాలని డిమాండ్ చేశారు. స్వార్థ ప్రయోజనాల కోసం వచ్చిన పనుల్లో భాగంగా తన భవనం ముందు డ్రైనేజీ నిర్మించుకోవడం తప్ప ప్రజలకు చేసిందేమీ లేదని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై మాట్లాడుతున్న రాజన్న.. గత ప్రభుత్వంలో ప్రజాప్రతినిధిగా ఉన్నప్పుడు ఎందుకు ప్రశ్నించలేదని నిలదీశారు. “అప్పుడు సోయి లేదా.. ఇప్పుడే వచ్చిందా?” అంటూ ప్రశ్నించారు. కాంగ్రెస్ హయాంలోనే అభివృద్ధి జరిగిందని చెబుతున్న నాయకులు.. గత కొన్నేళ్లుగా అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం పెంచికల్‌పేట్ మండలానికి కొత్తగా ఏం అభివృద్ధి చేసిందో చెప్పాలని డిమాండ్ చేశారు.

## నిబంధనలు పాటిస్తూ గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి.

**మంచిర్యాల రూరల్ సీఐ భూపతి రవీందర్....**



**నస్పూర్ (జనంసాక్షి):** గణేష్ నవరాత్రి ఉత్సవాలను నిబంధనలు పాటిస్తూ ప్రశాంత వాతావరణంలో నిర్వహించాలని మంచిర్యాల రూరల్ సీఐ గోపతి రవీందర్ గణేష్ మండళ్ల నిర్వాహకులను కోరారు.మంగళవారం రోజున సిసిసి నస్పూర్ పోలీస్ స్టేషన్ ఆవరణలో గణేష్ నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వినాయక చవితి ఉత్సవాలు నిర్వహణకు సంబంధించిన నిబంధనలపై అవగాహన కల్పించారు. మండపాల నిర్వహణకు సంబంధించి తప్పనిసరిగా ముందస్తు అనుమతులు పొందాలని కోరారు. విగ్రహాలను ప్రతిష్టాపించాలనుకునేవారు పోలీస్ శాఖకు ఆన్లైన్లో ముందస్తు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.దరఖాస్తు పరిశీలించిన అనంతరం పోలీస్ శాఖ జారీ చేసే అధికారిక అనుమతి పత్రం పొందిన తర్వాతే మండపాలు, మైక్ సెట్ ఇతర ఏర్పాట్లు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిసిసి నస్పూర్ ఎస్సై మేకల ప్రశాంత్,పోలీస్ సిబ్బంది, గణేష్ మండపాల నిర్వాహకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ 420 హామీలు నెరవేర్చాలి

- అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ వినతిపత్రం
- మాట తప్పిన ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని రాజ్యాంగ నిర్మాతకు మెమోరండం
- ప్రజలను మోసం చేసిన కాంగ్రెస్‌పై పోరాటం తప్పదు: బీఆర్ఎస్ నేతల హెచ్చరిక



**జైనూర్, సెప్టెంబర్8(జనం సాక్షి) :** ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు, 420 హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ జైనూర్ లోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకులు వినతిపత్రం అందజేశారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించిన అనంతరం, ప్రభుత్వ వైఖరికి నిరసనగా ఈ వినూత్న నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మాట్లాడుతూ, అధికారంలోకి వచ్చేందుకు కాంగ్రెస్ పార్టీ అలవికాని 420 హామీలు ఇచ్చి ప్రజలను, రైతులను, యువతను తీవ్రంగా వంచించిందని మండిపడ్డారు. రాజ్యాంగ నిర్మాత రచించిన ప్రజాస్వామ్య సూత్రాలను కాంగ్రెస్ ప్రభుత్వం తుంగలో తొక్కి పాలన సాగిస్తోందని విమర్శించారు. ప్రజల పక్షాన నిలబడి అడిగితే తప్పించుకుంటున్న ప్రభుత్వానికి కనువిప్పు కలిగించాలని స్వయంగా బాబాసాహెబ్ విగ్రహానికే వినతిపత్రం సమర్పించినట్లు తెలిపారు. రైతు భరోసా, రుణమాఫీ, మహిళలకు నెలకు రూ. 2,500, నిరుద్యోగ భృతి, కల్యాణలక్ష్మితో పాటు తులం బంగారం లాంటి కీలక హామీలన్నీ అటకెక్కాయని ఆరోపించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఎన్నికల మేనిఫెస్టోలోని ప్రతి హామీని నెరవేర్చాలని, లేనిపక్షంలో ప్రజలతో కలిసి ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు, లాల, పూసమ్, మారు, సీడం. మాన్ కు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## ఎల్కతుర్తి సిఐ ఆదర్శవంతుడు...

**హ్యూమన్ రైట్స్ మండల అధ్యక్షురాలు మేరీ**



ఎల్కతుర్తి (జనం సాక్షి) : మండల కేంద్రానికి నూతన పదవి బాధ్యతలు చేపట్టిన కొండ్రు శ్రీను ను మంగళ వారం రోజున మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచం ఇచ్చి ప్రత్యేయక అభినందనాలు తెలిపిన హ్యూమన్ రైట్స్ మండల అధ్యక్షురాలు మేరీ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొండ్రు శ్రీను ఎల్క్ తుర్తి కి సి ఐగా రావడం మండల ప్రజలు సంతోషం వ్యక్తం చేశారు వారు ఇంకా మరిన్ని బాధ్యతలు తీసు కొని ఆయురారోగ్యాలతో ఉండాలని అన్నారు..

## ఇందిరమ్మ ఇండ్లను వేగంగా పూర్తి చేయాలి

**అడిషనల్ కలెక్టర్ విజయలక్ష్మి**



**మహదేవపూర్, సెప్టెంబర్ 8 (జనంసాక్షి):** ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ఇందిరమ్మఇండ్ల నిర్మాణం త్వరితగతిలో పూర్తి చేయాలని అంబటిపల్లి గ్రామంలో అడిషనల్ కరెక్టే విజయలక్ష్మి ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సూచించి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం రోజున మండలోని అంబటిపల్లి గ్రామంలో అడిషనల్ కలెక్టర్ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామంలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణా పరిశీలించారు. పూర్తిగాని ఇందిరమ్మ ఇండ్లు అతి వేగముగా పూర్తిచేసి గృహప్రవేశాలు చేసుకోవాలని పెండింగ్ పెట్టకూడదని అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల బిల్లులు పెండింగ్ లేకుండా ఇవ్వడం జరుగుతుందని లబ్ధిదారులకు సూచించారు. సంబంధిత అధికారులు ఇందిరమ్మ ఇండ్లు పెండింగ్ లేకుండా అతివేగముగా నిర్మాణం చేపట్టడానికి కృషి చేయాలని అన్నారు.

## తాత మధు వ్యాఖ్యలను ఖండిస్తూ మండల కాంగ్రెస్ నిరసన



**ఏటూరునాగారం, సెప్టెంబర్ 08 (జనంసాక్షి) :** మంత్రి ధనసరి అనసూయ సీతక్క ఆదేశాల మేరకు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పైడాకుల అశోక్ సూచనల మేరకు, ఏటూరునాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దేవులపల్లి విజయ్ కుమార్, ఆధ్వర్యంలో ఏటూరునాగారం బస్టాండ్ సమీపంలో మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నిరసన ర్యాలీ నిర్వహించి, బీఆర్ఎస్ నాయకుడు తాత మధు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు దేవులపల్లి విజయకుమార్ మరియు కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ.. శాసనసభ స్పీకర్‌పై తాత మధు చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని, వెంటనే స్పీకర్‌కు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. శాసనసభ సంప్రదాయాలు, నైతిక విలువలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని అన్నారు. గతంలో శాసనసభలో స్పీకర్ పట్ల అనుచితంగా వ్యవహరించిన సభ్యులపై చర్యలు తీసుకున్న విధంగానే, ప్రస్తుతం స్పీకర్‌ను అవమానించిన బీఆర్ఎస్ సభ్యులపైనా నిబంధనల ప్రకారం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మహిళా ఎమ్మెల్యేలు, మహిళాపోలీసుల పట్లదురుసుగా వ్యవహరించిన ఘటనలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో చైర్మన్లు మరియు డైరెక్టర్లు, రాష్ట్ర, జిల్లా, బ్లాక్, మండల, గ్రామ నాయకులు, సీనియర్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు, యువజన నాయకులు, మహిళా నాయకులు, ప్రజా ప్రతినిధులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## స్పీకర్ పై దుర్భాషలాడిన ఎమ్మెల్సీ ని అనర్హుడిగా ప్రకటించాలి

**ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేపూరి వినోద్**



**స్టేషన్ ఘన్‌పూర్,సెప్టెంబర్ 08 (జనం సాక్షి) :** తెలంగాణ దళిత శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ పై అత్యంత హేయంగా, అవమానకరంగా, కించపరుస్తూ శాసనమండ లి సభ్యుడు మాట్లాడిన తీరును తీవ్రంగా ఖండిస్తున్నామని,అనిచిత వ్యాఖ్యలు చేసిన ఎం ఎల్ సి తాత మధును అనర్హుడిగా ప్రకటించి సభ్యత్వం రద్దు చేయాలని ఎస్సీ డిపార్ట్మెంట్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చేపూరి వినోద్ అన్నారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ దళిత స్పీకర్ ను అవమానపర చడం శాసనసభ చరిత్రలో ఇదొక చీకటి రోజు గా అభివర్ణించారు. ఈ విషయంలో ప్రతిపక్ష నాయకుడు చంద్రశేఖర్ రావు సభకు క్షమాప ణలు చెప్పాలని ఆయనఅన్నారు. శాసనసభ ప్రాంగణ పరిధిలో స్పీకర్ పై దుర్భాషలాడిన ఎమ్మెల్సీ సభ్యుడిని అనర్హుడిగా ప్రకటించా ల్సిన అవసరం ఉందని, ఇది కేవలం దళితు లకు జరిగిన అవమానం కాదని ఇది అందరి కీ జరిగిన అవమానం అని అన్నారు. అడ్డగో లుగా ఏం మాట్లాడినా చెల్లుతుందని అనుకు నే వారికి బుద్ధి,గుణపాఠం చెప్పాల్సిన అవస రం ఉందని అన్నారు. దళిత స్పీకర్ ను అవ మానపరిచిన ఎమ్మెల్సీ తాతా మధు పై చర్య లు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## అంభేద్కర్ విగ్రహానికి బీఆర్ఎస్ నాయకుల వినతి పత్రం



పాలకుర్తి, సెప్టెంబర్ 08(జనంసాక్షి) కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల పాలనలో ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని నిరసనగా మంగళవారం బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసనగా అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా అపార్టీ మండల మాజీ అధ్యక్షుడు పసునూరి నవీన్ మాట్లాడుతూ వెయ్యి రోజుల కాంగ్రెస్ పాలనలో అనేక మాయమాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏ ఒక్క హామీని కూడా పరిష్కరించలేదని విమర్శించారు. రాష్ట్ర వ్యాప్తంగా ఏడు రోజుల పాటు వివిధ రకాలుగా ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.

## గణేశ్ ఉత్సవాలు శాంతియుతంగా జరుపుకోవాలి

సిరికొండ సెప్టెంబర్ 08 (జనంసాక్షి) : వినాయక చవితి ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగాకుండా శాంతియుత వాతావరణంలో జరుపుకొని ఆదర్శంగా ఉండాలని ఇచ్చోడ సిఐ రమేష్, ఎస్సై విక్రమ్ అన్నారు. సిరికొండ మండల కేంద్రంలోని పోలిస్ స్టేషన్ ఆవరణలో గణేశ్ మండలి నిర్వాహకులతో పోలీసులు శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి గణేష్ మండపాల నిర్వాహకులు పోలీసుల నిబంధనలను ఖచ్చితంగా పాటించాలని తెలిపారు. నిమజ్జనం రోజు పోలీసులకు సహకరించాలన్నారు. పరిమితికి మించి డీజే సౌండ్లను పెట్టుకోవద్దని, ఎలాంటి గొడవలకు తావులేకుండా శోభయాత్ర ప్రశాంతంగా జరుపుకోవాలని సూచించారు. మండపాల వద్ద విద్యుత్ షార్ట్ సర్క్యూట్ జరగకుండా తగిన జాగ్రత్త తీసుకోవాలని కోరారు.

## ప్రతి ఒక్కరినీ అక్షరాస్యుడిగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ లక్ష్యం

**డిఈవో భోజన్న**



**నిర్మల్ టౌన్, సెప్టెంబరు 8, (జనంసాక్షి) :** అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని పురస్కరించుకొని నిర్మల్ జిల్లాలో నవభారత సాక్షరతా కార్యక్రమం-ఉల్లాస్ ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ, అవగాహన సదస్సు నిర్వహించారు. చదువుకుందాం రండి.. చదువు నేర్పుదాం రండి నినాదంతో ప్రభుత్వ ఉన్నత పాఠశాల జుమ్మేరాత్‌పేట్ నుంచి మహాత్మాగాంధీ విగ్రహం వరకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, విద్యాశాఖ అధికారులు ర్యాలీ నిర్వహించారు. గాంధీ కూడలిలో విద్యార్థులు మానవహారం ఏర్పాటు చేసి అక్షరాస్యతపై నినాదాలు, ప్లకార్డులతో ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి భోజన్న మాట్లాడుతూ.. అక్షరాస్యత ప్రతి పౌరుడి హక్కు అన్నారు. 15 ఏళ్లు దాటిన ప్రతి నిరక్షరాస్యుడిని అక్షరాస్యుడిగా తీర్చిదిద్దడమే ఉల్లాస్ లక్ష్యమని తెలిపారు. జిల్లాలో వందశాతం అక్షరాస్యత సాధనకు ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా విలీన విద్య సమన్వయకర్త ప్రవీణ్‌కుమార్, జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ డీపీఎం శోభారాణి, మండల విద్యాశాఖ అధికారులు, ప్రధానోపాధ్యాయులు రవిబాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు.

## టి జి అధికారుల ఉమ్మడి కార్యాచరణ కమిటీ పిలుపు - చలో హైదరాబాద్



**గంగారం, సెప్టెంబర్ 08 (జనం సాక్షి) :** తెలంగాణ గెజిటెడ్ అధికారుల ఉమ్మడి కార్యాచరణ కమిటీ పిలుపు మేరకు మహబూబాబాద్ జిల్లా గంగారం మండలంలో చలో హైదరాబాద్ కార్యక్రమ గోడపత్రిక ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఉపాధ్యాయులు చాట్ల నాగేశ్వరరావు, పెనక వీరస్వామి, రమేష్, సైదులు, నాయక్, బత్తుల శ్రీనివాస్, బానోత్ శ్రీనివాస్, విజేందర్, ఈరులాల్, అచ్చనాయక్, అరుణ, సిందూజ తదితరులు హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సంఘాలకు అతీతంగా ఉద్యోగులందరూ ఐక్యంగా ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 10వ తేదీన హైదరాబాద్ లో జరగనున్న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఆంక్షలకు బెదిరింపులకు భయపడకుండా ఉద్యమిద్దామని వారు పిలుపునిచ్చారు. ఉద్యోగుల హక్కుల కోసం, భవిష్యత్తు కోసం అందరూ హైదరాబాద్ వైపు కదలాలని కోరారు.